

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 145 పేజీలు : 10+4 వెల : 8.00



విజయవాడ నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య 2లో

మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం 5లో


# వైద్య పోస్టుల భర్తీకి చర్యలు


## ● ప్రజలకు విస్తృత సేవలు అందుబాటులోకి ● ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ.జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని ఆస్ప త్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయడానికి ప్రత్యేక కార్యచరణను చేపట్టింది. సిఎం వైఎస్ జగన్ వైద్యరంగంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారు. వైద్యం విషయంలో ప్రజలకు ఎప్పటికప్పుడు విస్తృత సేవలు అందుబాటులో ఉండాలని సిఎం జగన్ అధికారులకు మౌలికాదేశాలు జారీ చేసారు. ఈ సేవలకు ఎక్కడా అంతరాయం ఉండకూడదని సిఎం జగన్ అధికారులకు స్పష్టం చేసారు. గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించాలని సిఎం జగన్ నిర్ణయం అందులో భాగంగానే విలేజీ క్లినిక్కులు ఏర్పాటు చేసారు. ఈ క్రమంలోనే వైద్యసేవలు నేరుగా ప్రజలకు అందాలంటే ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత ఉండకూడదన్నదే సిఎం జగన్ ఆలోచనా విధానం. అందులో భాగంగానే ఆయన ఎప్పటిక ప్పుడు ఆస్పత్రుల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేయాలని అధికారులను ఆదేశిస్తున్నారు. ఆ క్రమంలోనే వైద్యశాఖలో పోస్టుల భర్తీ కోసం ప్రత్యేకంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎంఎస్‌ఆర్‌బి)ని ఏర్పాటు చేసారు.

ఈబోర్డుకు ప్రధానకార్యదర్శి ఛైర్మన్‌గా ఉంటారు, మెంబరు సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మరో మెంబర్ జాయింట్ డైరెక్టర్‌గా వ్యవహ రిస్తారు. సమాచార, పౌరసంబంధాల శాఖ నుంచి లభించిన వివరాలను అనుసరించి ఈ బోర్డు కార్యకలపాలు త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సిఎం జగన్ అధికారులకు వెల్లడించారు. డీహెచ్, ఏపీవీవీపీ, డిఎంఇ పరిధుల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్(సిఎఎస్), సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు (సిఎఎస్ఎస్), అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను రాష్ట్ర స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భర్తీ చేస్తారు. పదోన్నతుల ద్వారా డిప్యూటీ సివిల్ సర్జన్, సివిల్ సర్జన్, అసోషియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తుంటారు ఇప్పటి వరకు ఈ ప్రక్రియను సంబంధిత విభాగాధిపతుల కార్యాల యాలద్వారానే చేపడుతున్నారు. ఇకపై ఈ నియా మకాలను బోర్డు చేపడుతుంది. ఇందుకోసం ప్రత్యే కంగా వైబ్‌సైట్‌ను రూపొందించారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 1నుంచి ఈకళాశాలల్లో తరగ

≫2



# రష్యాలో తిరుగుబాటు!

### అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగిన ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ప్రిగోజిన్

### పలు మిలటరీ స్థావరాలు స్వాధీనం

**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించి తనదారికి తెచ్చుకు నేందుకు వినియోగించిన ప్రైవేటు సైన్యమే ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగింది. దీనితో పుతిన్ ఇపుడు తనవేలితో తానే కంటినిపొడుచుకున్నట్లుగా మారింది. రష్యాఅధ్యక్షుడు పెంచి పోషించిన వాగ్నార్‌ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ఏకంగా రష్యా మిలిటరీ ప్రభుత్వంపై తిరుగు బాటును ప్రకటించారు. ఉక్రెయిన్ ప్రధాన నగరాలను స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా పనిచేసిన వాగ్నార్‌సైన్యం తమకు సరైన ఆయుధ సామగ్రి,

≫7

### పలు జిల్లాల్లో కొత్తగా

# సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

### భూముల రీసర్వే, పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్లు ప్రక్రియ కోసమే

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని పలు జిల్లాల్లో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కొత్త సబ్ డిస్ట్రిక్‌లను రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలోకి వస్తాయి. భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్లు ప్రక్రియ వేగంగా చేపట్టేలా కొన్ని జిల్లాల్లో ఈ సబ్ డిస్ట్రిక్ట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. రిజిస్ట్రేషన్లు చట్టం 1908లోని సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్‌డిస్ట్రిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. తూర్పు గోదావరి, కర్నూలు, ఏలూరు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, విజయనగరం, కడప, తిరుపతి, శ్రీకాకుళం, నెల్లూరు, పార్వతీపురం

≫2

# జనసేన జెండా ఎగరడం ఖాయం



### పి. గన్నవరంపై ప్రత్యేక దృష్టి: పార్టీ అధినేత పవన్

**అమలాపురం,జూన్ 24, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేనపార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని, జన సైనికులు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత నివ్వకుండా జనసేన లక్ష్యాన్ని సాధిం

≫2

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా

# తేలేకపోయిన జగన్

### విభజన హామీలు విస్మరించిన బిజెపి: పిసిసి చీఫ్ గిడుగు



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:** విభజన హామీలను విస్మరించిన బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో జగన్ సర్కార్ విఫలమైందని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమా వేశాలకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు హాజరైఅన్నారు. శనివారం స్థానికజిల్లా కాంగ్రెస్

≫2





సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్

ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి

వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.

*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.

**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.



శనివారం శ్రీనగర్‌లో 'బలిదాన్ స్తంభం' శంకుస్థాపన చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# తేలేకపోయిన జగన్

≫ పార్టీ కార్యాలయంలో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎపికి ప్రత్యేక హోదా 10 సంవత్సరాల పాటు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ రథసారధి రాహుల్ గాంధీ నాయకత్వంలో భారతదేశ జూడో యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని ఆయన తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని అదే రీతిలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని దీని ప్రభావం ఎపిలో కూడా కచ్చితంగా పడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు, న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. జగన్ ప్రభుత్వం విఫలం చెందిందని కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్ల జగన్ మెతక వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. ఏపీకి న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు ముయ్యప్పన్, మీడియా ప్రతినిధి తులసిరెడ్డి, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాంధీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, ఏఐసీసీ సభ్యులు బండి జకరయ్య, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎస్సీ సత్తార్, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, సుశీల్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు మామిళ్ల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటు

≫ మన్యం, అనకాపల్లి, చిత్తూరు, కృష్ణా జిల్లాల్లో సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్టాంపులు- రిజిస్ట్రేషన్ల శాఖ తరుపున నోటిఫికేషన్ విడుదల చేసారు. ఈ సబ్‌డిస్ట్రిక్‌లు తక్షణం అమలులోకి వస్తాయి, కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ డిస్ట్రిక్టలలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటవుతాయని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో వివరించింది, కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని కుడా ఉత్తర్వుల్లో పేర్కొంది. నోటిఫికేషన్‌ల్లో పేర్కొన్న గ్రామాలు నుంచి కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌ల పరిధిలోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ సేవల కోసం గ్రామ సచివాలయాల పరిధిని కుడా నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రే షన్ల ప్రక్రియ ఇకపై సతర్వం జరుగుతుంది. ఆ దిశలో ఉత్తర్వులో స్పష్టం చేసారు.

# పోస్టుల భర్తీకి చర్యలు

≫ తులు ప్రారంభమగుతాయన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్టణం, రాజమండ్రి మెడికల్ కాలేజీల్లో ఆగస్టులో సీట్ల భర్తీ ప్రక్రియను చేస్తామన్నారు. కొత్తగా ప్రారంభమయ్యే ఈ అయిదు కాలేజీల నుంచి 750 సీట్లు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రతి జిల్లాకు ఒక్కటి చొప్పున వైద్యకళాశాల ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో త్వరలో మరో 12కళాశాలలు అందుబాటులోకి రానునా న్నయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లలో వైద్యవిద్యలో పిజి సీట్లును 462కి పెంచినట్లు తెలిపారు. ఒక్కొక్క వైద్య కళాశాల ఏర్పాటుకు రూ.500కోట్లు ఖర్చు పెడుతున్నా మన్నారు.

ఆరోగ్యశ్రీ, 104,108 వాహనాలు తదితరంశాలపై ప్రభుత్వం నిరంతరం దృష్టి పెట్టి పనిచేస్తోం దన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.3,336 కోట్లు కేటాయించిందదన్నారు. గత ప్రభుత వ్ం కేవలం 1,059 ప్రోసీజర్లుకు మాత్రమే ఈ పథకం వర్తింపచేసిందన్నారు. అయినప్పటికి సేవలు అందించే విషయంలో పూర్తిగా విఫలమైంద న్నారు. తమ ప్రభుత్వం కొత్తగా మరో 2,446 ప్రోసీజర్‌లను చేర్చిందన్నారు. దీంతో ఏకంగా 3,225 ప్రోసిజర్లుకు వైద్యం ఉచితంగా ప్రజలకు అందుతోందన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం ఏడాదికి రూ.1000 కోట్లు వరకు మాత్రమే ఖర్చు చేసేదన్నారు. తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం రూ.3వేలకోట్లుకుపైగా ఖర్చు చేస్తోందన్నారు. అదే విధంగా ఆరోగ్య ఆసరా కోసం రూ.445 కోట్లు, 108 వాహనాల నిర్వహణకు రూ.187 కోట్లు, 104 వాహనాల నిర్వహణకు రూ.164 కోట్లు, ఈహెచ్‌ఎస్ కోసం రూ.140 కోట్లు చొప్పున ఖరు చ్ చేస్తోందన్నారు. ఏపీలో 2,061 ఆస్పత్రుల్లో, తెలంగాణాలో 132, కర్ణాటకలో 49, తమిళనాడులో 22 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్య ఆసరా పథకం దేశంలోఎక్కడా లేదన్నారు. గతంలో ఎన్నడు జరుగునంతగా వైద్యశాఖలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే 49వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసామని తెలిపారు. వైద్యానికి కావాల్సి న బడ్జెట్ పెంచామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం వచి చ్నా అక్కడ ఆ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. విలేజీ క్లినిక్ వ్యవస్థ ఎంతగానో ప్రయోజనకర వైద్యసేవలను ప్రజలకు అత్యంత అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తోం దన్నారు. రాష్ట్రంలో వంద ఏళ్లకు పూర్వం విశాఖలో తొలి వైద్యకళాశాల ప్రారంభమైందన్నారు. అనంతర కాలంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగేళ్లల్లో 17 వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ప్రజలందరికి మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు వైద్యసేవలు ఇంకా మెరుగ్గా చేయడానికి ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసామన్నారు. కోవిడ్ కాలంలో అద్భుతమైన వైద్యసేవలు అందించారన్నారు. రోగికి సంతృప్తి చెందితే మన జగనన్న ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాస్పత్రులలో సేవలు పెరిగాయన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ విధానం ప్రజలకు చాలా ఉపయోగకరంగా చేస్తున్నామని వెల్లడించారు. వైద్యశాలల్లో మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలు కల్పించేందుకు నిత్యం తపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు గొప్పసేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అపర సంజీవనిలా మారిందన్నారు. దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.

24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు. సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. 1,149 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు నియా మకంగా పూర్తయిందని అధికారవర్గాల సమాచార మన్నారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. విశాఖ, తిరుపతి, గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలన్నారు.




మణిపూర్‌లో హింస ఆగకపోవడంతో నిరసనల ప్రదర్శన జరిపిన పలు సంఘాలు

# జనసేన జెండా ఎగరడం ఖాయం

≫ చేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని జనసేనాని పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు, జనసైనికులు, వీర మహిళలతో సమావేశమై దిశానిర్థేశం చేసారు. మలికిపురం మండలం దిండి రిసార్ట్స్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన సమావేశంలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యతనివ్వకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. వర్గాలపోరులో పడి జనసేనపార్టీని క్రిందకు లాగవద్దని హితవు పలికారు. పార్టీ అభివృద్ధికి కష్టించి పనిచేసే ప్రతీ జనసైనికుడిని తాను గుర్తిస్తానని పవన్‌కల్యాణ్ తెలిపారు. పార్టీ కోసం చిత్తశుద్దితో పనిచేసే ప్రతీ కార్యకర్తకు నన్ను ప్రశ్నించే హక్కు ఉందన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్న పి.గన్నవరం నియోజకవర్గంలో వీర మహిళలు కూడా ఎక్కువగా ఉన్నారని, ఈ నియోజకవర్గం తన వ్యక్తిగత పర్యవేక్షణలో ఉంటుందని పవన్‌కల్యాణ్ జనసైనికులకు హామీనిచ్చారు.

2024లో జరగబోయే ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేనపార్టీ జెండా ఎగుర వేస్తుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేసారు. వారాహి విజయయాత్రలో బాగంగా శుక్రవారం చేపట్టిన ర్యాలీలో అంబాజీపేట నుండి పి.గన్నవరం వరకు అడుగడుగునా హారతులు పట్టిన వీర మహిళలు, రోడ్డుకిరువైపులా ఉండి ఘనస్వాగతం పలికిన జనసైనికులకు, ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

# వామపక్ష సీట్ల విషయం త్వరగా తేల్చాలి

## సిఎం కెసిఆర్ అప్పాయింట్‌మెంట్ కోరిన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్24:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో వామపక్షాల నేతలు చర్చలు జరపాలని నిర్ణయించారు.

ఈనెల 21 మఖ్దూం భవన్‌లో సిపిఐ, సిపిఎం కార్యదర్శులు, ముఖ్యనేతలు సమావేశమై బిఆర్ఎస్‌తో చర్చలు జరపాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. ఇందుకుగాను ఆ పార్టీ నేతలు సిఎం అప్పాయింట్‌మెంట్ కోరారు. ఒకటి, రెండు రోజుల్లో అప్పాయింట్‌మెంట్ ఖరారు చేస్తామని సిఎంవో సమాచారం ఇచ్చింది. అప్పాయింట్‌మెంట్ ఖరారు కాగానే ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం ఇతర నేతలు భేటీ కానున్నారు. ఎన్నికల్లో ఈ పార్టీలకు కేటాయించే సీట్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని బిఆర్ఎస్‌పై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో సీట్ల విషయం త్వరగా తేల్చాలని, ఆలస్యం చేస్తే మొదటికే మోసం వస్తుందనే భావనలో వామపక్ష నేతలు ఉన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:24/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 847265
2nd Prize Rs.7000/- 79649
3rd Prize Rs.3500/-
04669 05493 11904 18983 19038
20425 28301 32886 41139 47802
4th Prize Rs.200/-
2842 3599 4228 5396 5729 6696 7073
7182 8167 8396
5th Prize Rs.100/-
2666 3586 4045 5209 6330 6540 8380
8641 9454 9823
6th Prize Rs.50/-
0116 1379 2698 4199 5691 7886 8687
0128 1479 2722 4336 5774 7890 8822
0363 1480 2745 4405 5780 7905 8916
0423 1492 3124 4452 5929 7914 8929
0501 1829 3130 4458 6339 7926 9129
0502 1851 3157 4541 6472 7994 9478
0860 1997 3159 4553 7044 8048 9514
0936 2090 3270 4683 7100 8069 9525
0952 2253 3300 4692 7312 8115 9880
1075 2437 3313 4806 7313 8165 9908
1089 2451 3469 4837 7372 8182
1169 2553 3843 5373 7472 8235
1228 2580 3949 5554 7622 8277
1301 2585 4134 5562 7649 8370
1355 2611 4176 5679 7773 8609

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 252937
2nd Prize Rs.7000/- 57876
3rd Prize Rs.3500/-
06730 07473 11859 31508 45516
60008 61170 66886 78183 80222
4th Prize Rs.200/-
1377 2181 3983 5017 6437 8245 8472
8763 9037 9483
5th Prize Rs.100/-
2690 3349 4224 4324 4985 6337 6853
7425 7600 7627
6th Prize Rs.50/-
0051 1124 2891 4069 5460 6732 8381
0099 1183 2947 4113 5464 6857 8454
0216 1313 3071 4151 5674 6955 8980
0415 1408 3100 4164 5773 7000 8991
0426 1693 3253 4218 5818 7275 9045
0521 1750 3258 4285 5836 7368 9578
0836 1760 3374 4346 5947 7489 9677
0902 1884 3470 4457 6112 7492 9794
0947 2017 3616 4514 6126 7504 9817
0960 2047 3675 4601 6148 7623 9966
0973 2254 3754 4896 6149 8080
0996 2355 3801 4984 6178 8182
1087 2389 3994 5049 6218 8201
1118 2411 4034 5159 6369 8352
1123 2639 4063 5217 6597 8354

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:24/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 189754
2nd Prize Rs.7000/- 98309
3rd Prize Rs.3500/-
15498 19731 53717 57499 67225
75031 87546 88341 96628 97739
4th Prize Rs.200/-
0100 3970 4356 5038 5330 7759 7791
7867 7919 7991
5th Prize Rs.100/-
0102 2265 3675 3921 5354 6006 6296
8283 8729 9104
6th Prize Rs.50/-
0185 2056 3697 4584 6665 8147 8940
0474 2136 3749 4819 6751 8149 9143
0547 2225 3752 4823 6778 8154 9174
0567 2246 3810 4994 6855 8264 9293
0624 2366 3901 4996 7093 8286 9463
0637 2399 3955 5025 7129 8316 9587
1054 2706 4017 5232 7230 8493 9645
1254 2901 4070 5243 7293 8564 9686
1261 3330 4091 5387 7378 8590 9807
1345 3335 4228 5435 7454 8621 9984
1355 3337 4235 5564 7703 8657
1546 3352 4242 5661 7849 8781
1634 3471 4467 5887 7879 8858
1774 3546 4481 5968 8049 8860
1870 3676 4543 6233 8060 8883

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 687771
2nd Prize Rs.7000/- 35790
3rd Prize Rs.3500/-
04959 15256 40446 41611 52693
62931 70610 72901 76996 91064
4th Prize Rs.200/-
0721 1026 1935 3444 4361 4533 4878
7599 9370 9518
5th Prize Rs.100/-
0412 0770 1381 2214 2613 5482 5528
6282 8902 9569
6th Prize Rs.50/-
0418 2326 3728 4737 6084 7957 9215
0682 2425 3785 4849 6225 7978 9251
0910 2578 3834 4924 6285 8078 9470
1181 2899 3860 5014 6354 8103 9471
1197 3173 3916 5060 6408 8128 9513
1307 3276 3920 5118 6522 8272 9555
1430 3331 3966 5139 6542 8291 9842
1510 3343 4107 5199 6567 8419 9852
1622 3476 4183 5369 6570 8714 9860
1824 3536 4262 5377 6586 8834 9970
1893 3560 4341 5410 6639 8840
1972 3633 4365 5416 6725 8883
2012 3672 4513 5718 7107 8922
2070 3700 4537 5974 7310 9054
2109 3712 4591 6049 7898 9094

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 454942
2nd Prize Rs.7000/- 34040
3rd Prize Rs.3500/-
08624 11369 30085 54696 54936
62467 66370 76889 83172 92294
4th Prize Rs.200/-
0239 0316 0903 1954 2932 4874 5118
5414 8233 8968
5th Prize Rs.100/-
0862 1081 1101 1780 2812 2899 4998
8131 9384 9739
6th Prize Rs.50/-
0318 1826 3441 5681 7138 7949 9323
0373 1993 3442 6050 7170 7957 9387
0392 2016 3734 6205 7214 8018 9426
0501 2237 3984 6330 7226 8118 9465
0741 2359 4127 6354 7246 8124 9544
0815 2407 4179 6502 7306 8288 9561
0894 2451 4301 6514 7329 8333 9605
0911 2512 4495 6589 7388 8547 9672
0927 2590 4501 6662 7406 8580 9758
1083 2658 4570 6679 7479 8871 9786
1088 2720 4657 6751 7513 8911
1357 2857 4805 6757 7627 9054
1475 3038 5110 6758 7662 9055
1550 3164 5283 7064 7748 9073
1728 3381 5603 7086 7786 9151

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 331793
2nd Prize Rs.7000/- 48298
3rd Prize Rs.3500/-
01681 09408 14719 26018 29310
61951 74072 79599 84859 89759
4th Prize Rs.200/-
1569 1729 2981 4393 5872 6942 7529
8614 9181 9745
5th Prize Rs.100/-
0328 1327 1786 3159 3835 5850 6070
6594 8051 9903
6th Prize Rs.50/-
0045 1528 3003 4685 6055 7782 9041
0053 1580 3009 4846 6062 8034 9098
0115 1744 3049 5002 6209 8079 9180
0121 1797 3173 5071 6262 8151 9380
0124 1883 3213 5184 6264 8220 9464
0131 2106 3275 5337 6286 8272 9544
0169 2112 3284 5422 6358 8307 9639
0334 2172 3335 5498 6390 8321 9730
0502 2343 3615 5639 6732 8348 9772
0525 2344 3649 5648 7002 8440 9860
0741 2379 3693 5688 7130 8470
0883 2394 3870 5765 7166 8554
1002 2632 4113 5772 7363 8557
1137 2677 4190 5828 7399 8709
1139 2968 4350 5974 7701 8964

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 549719
2nd Prize Rs.7000/- 69395
3rd Prize Rs.3500/-
03189 25221 35849 37203 37429
53992 55029 72689 81376 93469
4th Prize Rs.200/-
0082 0266 1719 3559 3935 6160 6523
7394 7926 8394
5th Prize Rs.100/-
0015 0843 0939 1140 1316 2492 3222
6579 6895 7379
6th Prize Rs.50/-
0022 1664 3174 4858 6134 7547 8593
0533 1996 3305 4922 6222 7859 8623
0575 2150 3422 4939 6234 7892 8841
0740 2231 3460 4942 6264 7959 8958
0803 2235 3492 4946 6311 7991 9115
0818 2418 3498 5055 6358 8123 9317
0856 2503 3879 5121 6505 8161 9581
1133 2614 3984 5318 6516 8162 9645
1288 2709 4439 5509 6617 8164 9722
1347 2727 4475 5532 6757 8186 9783
1359 2748 4524 5623 7082 8220
1395 2758 4686 5799 7164 8374
1419 2919 4687 6025 7211 8422
1421 2991 4689 6038 7375 8444
1490 3136 4726 6049 7421 8524

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 548629
2nd Prize Rs.7000/- 97061
3rd Prize Rs.3500/-
00742 17464 42541 48638 49198
66798 68129 78002 78158 83460
4th Prize Rs.200/-
1629 2030 3937 5060 6640 7603 9030
9267 9449 9645
5th Prize Rs.100/-
0974 4387 6105 6720 6983 7193 7435
7807 7935 9927
6th Prize Rs.50/-
0107 1113 2791 5079 7589 8987 9681
0204 1117 2813 5116 7605 9141 9718
0206 1155 2911 5294 7630 9166 9743
0252 1247 2965 5319 7744 9184 9785
0253 1288 3160 5330 7929 9306 9792
0292 1312 3281 5351 7951 9384 9829
0303 1466 3303 5619 7976 9388 9872
0502 1585 3702 5873 8065 9470 9945
0698 1750 3710 5925 8082 9546 9955
0725 1864 4002 6338 8130 9551 9970
0738 2034 4364 6541 8209 9603
0762 2292 4542 6930 8422 9640
0792 2473 4668 6991 8527 9660
0835 2659 4795 7389 8787 9671
0865 2701 4954 7546 8937 9676

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:24/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 829564
2nd Prize Rs.7000/- 64924
3rd Prize Rs.3500/-
25043 29302 41146 42824 50096
64873 70753 76567 78816 87549
4th Prize Rs.200/-
0042 0689 0857 2023 2063 3579 3961
6622 7524 7745
5th Prize Rs.100/-
0589 0722 2586 3493 3742 5488 6537
7486 8778 9422
6th Prize Rs.50/-
0006 1250 2281 4295 6023 7110 9102
0060 1318 2339 4476 6311 7260 9163
0068 1443 2433 4488 6350 7377 9190
0107 1531 2898 4544 6380 7657 9248
0330 1738 2999 4545 6423 7718 9510
0401 1810 3143 4615 6464 7991 9513
0406 1969 3194 4718 6488 8097 9542
0499 1977 3262 4840 6590 8127 9619
0506 2048 3430 4947 6598 8268 9625
0611 2058 3725 4967 6795 8278 9711
0828 2089 3862 5431 6810 8353
0889 2091 4155 5675 6874 8671
0970 2208 4222 5818 6898 8789
1100 2253 4266 5981 6936 8905
1189 2274 4276 6021 7098 9038

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 256299
2nd Prize Rs.7000/- 36826
3rd Prize Rs.3500/-
02775 04892 20084 20551 24815
55423 68162 86559 88166 98871
4th Prize Rs.200/-
0062 0204 0524 1023 2240 2527 2593
3620 3757 6482
5th Prize Rs.100/-
0357 1490 2127 2177 2928 4241 4512
7728 8094 8280
6th Prize Rs.50/-
0052 1188 3007 4254 5692 7490 8849
0153 1191 3073 4259 5772 7624 9027
0157 1205 3074 4400 5815 7662 9214
0232 1328 3211 4425 5977 7750 9259
0328 1465 3257 4426 6019 7848 9486
0399 1647 3420 4518 6450 7856 9499
0574 1707 3427 4567 6572 7986 9599
0686 1770 3544 4569 6630 8090 9663
0759 1895 3571 4676 6715 8164 9731
0827 1980 3711 5058 6872 8298 9947
0928 2207 3748 5205 6887 8340
0937 2308 3854 5589 6892 8412
0940 2618 3941 5607 7077 8462
1067 2852 4230 5674 7156 8677
1083 2945 4240 5682 7201 8824

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:24/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 583627
2nd Prize Rs.7000/- 37436
3rd Prize Rs.3500/-
15434 26713 37858 48433 59748
61205 72922 83720 94414 94711
4th Prize Rs.200/-
0018 3597 3912 4333 5027 6144 7888
8161 8822 9116
5th Prize Rs.100/-
0419 0715 1670 1697 3531 5306 5910
5983 7691 9085
6th Prize Rs.50/-
0141 1223 2954 4250 5490 7412 8694
0208 1228 3030 4280 5752 7421 8737
0232 1264 3086 4293 5858 7441 8811
0256 1459 3128 4427 5873 7516 8928
0291 1605 3172 4452 5896 7702 8967
0361 1608 3177 4511 5985 7949 8968
0603 1819 3211 4588 6193 8001 9595
0651 2179 3319 4698 6505 8075 9694
0845 2251 3393 4852 6790 8145 9718
0850 2253 3427 4877 6917 8318 9819
0940 2619 3618 5029 6973 8339
1124 2631 3867 5082 7100 8460
1147 2816 3880 5087 7131 8489
1156 2876 4156 5353 7270 8533
1212 2898 4228 5487 7298 8629

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 836808
2nd Prize Rs.7000/- 58789
3rd Prize Rs.3500/-
14497 25742 36477 47555 58499
69248 71440 82134 82986 93550
4th Prize Rs.200/-
4447 5351 5699 5818 5907 6399 7805
8276 8556 9811
5th Prize Rs.100/-
1463 4384 4613 4647 5092 5657 7329
8081 9300 9555
6th Prize Rs.50/-
0071 1735 3266 5200 6699 7778 9134
0151 1855 3409 5274 6778 7786 9178
0293 2039 3554 5289 6863 7969 9330
0409 2413 3752 5635 6899 8009 9368
0544 2554 3963 5656 6999 8304 9400
0570 2601 4059 5725 7011 8417 9430
0579 2647 4197 5820 7040 8571 9525
0627 2685 4217 6009 7151 8676 9898
0737 2797 4451 6060 7212 8694 9913
0814 2806 4474 6202 7283 8766 9955
1027 2900 4484 6251 7394 8833
1172 2921 4541 6305 7478 8836
1438 2993 4588 6379 7581 8923
1660 3021 4744 6435 7682 8982
1703 3158 4910 6503 7686 9002

## విజయవాడలో నడిరోడ్డుపై
# మహిళ దారుణ హత్య

**విజయవాడ, జూన్24, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారులోని చనుమోలు వెంకట్రావు ఫ్లైవోవరు వద్ద నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా శనివారం రాత్రి సమయంలో హత్య చేసారు. జక్కంపూడి జెఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీకి చెందిన గోగులు నాగమణి రెండవ కుమార్తెతో అల్లుడికి నడుమ విబేధాలు తలెత్తాయి. ఈ వ్యవహారంలో కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఈ క్రమంలో అత్తమామలపై కక్ష పెంచుకున్న అల్లుడు రాజేష్ పథకం వారితో మాట్లాడాలని ఫ్లైవోవర్ ప్రాంతానికి రావాలని పిలిచాడు. వారు వచ్చిన వెంటనే ద్విచక్ర వాహనంపై ఉన్న మామను నరికేందుకు ఉన్నట్లుండి ఆయనపై దాడికి ప్రయత్నించాడు. దాంతో బండి దిగి పక్కకు పరుగులు తీయగా, మామ అల్లునికి దొర్కకుండా తప్పించుకుని పారిపోయాడు. ఆ తరువాత రాజేష్ భయంతో పరుగులు తీస్తున్న అత్తపై వెంటాడి వేటాడి కత్తితో విచక్షణా రహితంగా దాడిచేసి పోడిచి చంపాడు. ఆమె మరణించిందని తెలుసుకున్న తరువాత ఆమె శవాన్ని కాలితో తన్నుతూ కొద్ది సేపు భయానక వాతావరణం సృష్టించాడు. అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటన స్థలికి చేరుకున్న టూటౌన్ కొత్త పేట పోలీసులు మృతదేహన్ని స్వాధీనం చేసుకున్నారు. శవాన్ని విజయవాడ జీజీహెచ్‌కు శవపంచనామా నిమిత్తం పంపించారు. రద్దీగా జనం రాకపోకలు సాగిస్తున్న కూడలిలో ఈ హత్య జరుగుతున్న ఎవ్వరు ప్రతిఘటించడంగాని పోలీసులకు సమాచారం ఇవ్వడంగాని చేయలేదు. హత్య చేస్తున్న వ్యక్తి చూస్తూ పక్క నుంచి సాదాసీదా నడిచివెళ్లినట్లు సమాచారం.

## ట్రిపుల్ ఐటిని సందర్శించిన
# కేంద్ర మంత్రి చౌహాన్



ఇన్‌స్టిట్యూట్ అవరణలో మొక్కలు నాటి నీరుపోస్తున్న కేంద్రమంత్రి, మాజీ ఎంపీ టీజీ

**కర్నూలు విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** నగర శివారులోని ట్రిపుల్ ఐటీని కేంద్ర మంత్రి దేవుసిన్‌హ్ చౌహాన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌లు సందర్శించారు. ఈసందర్భంగా వారికి ట్రిపుల్ ఐటీ ఇన్స్టిట్యూట్ డైరెక్టరు డివిఎల్ఎన్ సోమయాజులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర భ్ంగా కేంద్రమంత్రి ట్రిపుల్ ఐటీ ఇన్‌స్టిట్యూట్‌పై జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం ఇన్స్టిట్యూట్ అవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. కేంద్రమంత్రి చౌహన్‌కు, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజి వెంకటేష్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇన్స్టిట్యూట్ డైరెక్టరు సోమయాజులు వివరించారు. ఇన్‌స్టిట్యూట్‌లోని అన్ని విభాగాలను పరిశీలించిన కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కర్నూలు ట్రిపుల్ ఐటిలో ఉన్న కోర్సులను గురించి, విద్యార్థుల సంఖ్య గురించి, ఇన్‌స్టిట్యూట్‌లో ఎంతమంది చదివింది ఎంత మంది ఉద్యోగాలు సంపాదించారు అన్ని వివరాలు కూడ ఆయనకు సోమయాజులు వివరించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటీ రాష్ట్రానికి గర్వకారణం అని వివరించారు. ట్రిపుల్ ఐటి ప్రగతి నివేదిక తాను పరిశీలించానని ఈసంస్థ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ట్రిపుల్ ఐటీకి రాష్ట్ర ప్రభుత్వంకూడ సహాయ సహకారాలు అందించాల్సి న అవసరం ఉందన్నారు. తాము గమనించి 30 ట్రిపుల్ ఐటీ అన్ని ఇన్‌స్టిట్యూట్‌లలో వన్ అఫ్‌ది బెస్టు ఇని స్టుట్యూట్‌గా కర్నూలు ట్రిపుల్ ఐటీని కేంద్ర మంత్రి అభివర్ణించారు. దేశంతో పాటు రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సంపూర్ణ సహకారం అందజేస్తున్నారని తెలియజేశారు. కర్నూలులోని ఈప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గౌరవాన్ని పెంచిందని వివరించారు. ప్రస్తుతం ఈ ఇన్స్టిట్యూట్‌లో 750 మంది విద్యార్థులు ఉన్నారని త్వరలో 1000 మందికి చేరుతారని కేంద్రమంత్రి చౌహాన్ అభిప్రాయపడ్డారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి చౌహాన్, రాజ య్సభ మాజీ సభ్యులు, టీజీ వెంకటేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు రామస్వామిలను ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు సోమయాజులు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**25-6-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
సప్తమి రా.08-13; పుబ్బ ఉ.07-16
వర్జ్యం మ.03-07 ల 04-51
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రశాంతత కరువవుతుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు యథాతథం.

**సింహం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతారు. గృహ సౌఖ్యం.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. రుణాలు తీరుస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కుంభం:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అనుకోని ధన లాభ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జీవితం ఇచ్చిన యూనివర్సిటీ ఉన్నతికి తోడ్పాటు

## - ఆచార్య నాగార్జున వర్సిటీ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్24, ప్రభాతవార్త:** వర్సిటీ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థులు తమ అమూల్యమైన దాతృత్వాన్ని ప్రకటించారు. యూనివర్సిటీ తమకు జీవితాన్ని ఇచ్చిందని వర్సిటీకి ఎంతో కొంత సహకారం అందించి యూనివర్సిటీ ఉన్నతికి తోడ్పాటునందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు. వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కొందరు




మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి

పూర్వ విద్యార్థులు ఐఏఎస్, నావీ, మిలటరీ, టీచింగ్, ఎన్‌జిఓ, పోలీస్, ప్రభుత్వ రంగంతో పాటు ప్రయివేట్ రంగంలో స్థిరపడిన వారు మాట్లాడారు. తమకు వర్సిటీ అనే కుటుంబం జీవితాన్ని ఇచ్చిందని ఇక్కడ విద్యనభ్యసించడం వద్ద తాము ఉన్నతశిఖరాలు అధిరోహించామన్నారు. మాకున్న దానిలో ఎంతోకొంత వర్సిటీకి ఇచ్చి వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తామన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు అంబాసిడర్‌లుగా నిలిచి ప్రపంచానికి తెలియచేయాలన్నారు. గతంలో ఒకే కళాశాలగా ఉన్న యూనివర్సిటీలో నేడు 6కళాశాలలతో దినదినాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే పూర్వ విద్యార్థుల సహకారం అందించాలని కోరారు. విలువలతో కూడిన ఉద్యోగ, ఉపాధికల్పన దిశగా విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ వర్సిటీలో నాటి రోజులతో పోల్చుకుంటే ఎన్నో ఉపాధి అందించే కోర్సులు వచ్చాయని, ప్రతీ ఏడాది వాటి సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. సమాజానికి వర్సిటీ ప్రగతిని తెలియజేసి అభివృద్ధికి సహకారం అందించాలని పేర్కొన్నారు. ఆర్ట్స కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి మాట్లాడుతూ విభిన్న కోర్సుల నిలయంగా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించడం గొప్పవిషయమన్నారు. తాను కూడా వర్సిటీకి పూర్వ విద్యార్థినే అన్నారు.

ప్రతీ ఒక్క పూర్వ విద్యార్థి తమవంతు సహకారం వర్సిటీకి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ ఆచార్య జివి.ఎస్ఆర్ ఆంజనేయులు, కార్యదర్శి డాక్టర్ బట్టు నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య కె.మధుబాబు,

కామర్స్ విభాగాధిపతి ఆచార్య శివరాంప్రసాద్, పూర్వ విద్యార్థులుగా గుంటూరు మహాత్మాగాంధీ కళాశాల నిర్వాహకులు ఆచార్య డిఎఆర్ సుబ్రహ్మణ్యం, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మద్దు అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికీ జగనన్న సురక్ష

## డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,జూన్24,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు, అవసరమైన ధృవ పత్రాలను ఉచితంగా ఇచ్చేందుకు ఇంటింటికీ జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. పట్టణం లోని 1,2,3 వార్డులు, రూరల్ మండలం లోని చినతాడేపల్లి గ్రామం, పెంటపాడు మండలంలోని అలంపురం గ్రామాలలో ఆయన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు వెళ్లినపుడు ఎదురైన అనుభవాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో కొంతమంది అర్హత కలిగి ఉండి పథకాలు అందుకోలేకపోతున్నారని గ్రహించి అలాంటి వాటి పరిష్కారానికి ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడిందన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలోను వాలంటీరు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమవుతారన్నారు. జగనన్న ప్రభుత్వం రైతులు, మహిళలు, పిల్లలు...ఇలా పలువురు కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఆ ఇంటి నుంచి ఏమైనా లోటుపాట్లు ఉంటే సేకరిస్తారన్నారు. అలాగే వారికి ఎలాంటి ధృవపత్రాలు కావాలన్నా నమోదు చేసుకుని వారం రోజులు అనంతరం సచివాలయంలో జరిగే శిబిరానికి ఆహ్వానించి అక్కడ వారి సమస్యలకు పరిష్కారం చూపించి భోజనాలు పెట్టి మరీ ఎంతో గౌరవంగా పంపిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అన్నింటికి అతీతంగా పేదరికమే ప్రామాణికంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాలు అందిస్తుండడంతో 2019 కంటే 2024 ఎన్నికల్లో వైకాపాకు ఓట్లు, మెజారిటీ కూడా పెరుగుతాయని మంత్రి కొట్టు సత్యనారాయణ స్పష్టం చేసారు. పథకాలు అందుకుంటున్న ఇతర పార్టీల వారు కూడా ఈసారి వైకాపాకే మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు బహిరంగం గానే చెబుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో 39 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో 64 లక్షల మందికి ప్రతీ నెలా 1600 కోట్ల రూపాయలకు పైగా పెన్షన్లుగా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఒక కోటి 60 లక్షల కుటుంబాలకు రెండు లక్షల పదహారు వేల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. 32 లక్షల కుటుంబాలకు 1 లక్ష 20 వేల కోట్ల రూపాయలు విలువైన ఇంటి స్థలాలను ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చారన్నారు. ఇంత చేసినా ఇంకా ఎక్కడైనా పథకాలు అందవలసిన వారు ఒకరిద్దరు ఉన్నా వారికి కూడా సంపూర్ణ న్యాయం చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 1వ వార్డు వీకర్స్ కాలనీలో జి.సురేష్ రెడ్డి ఇంటిని సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంత్రి కొట్టు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ ఇంటి యజమాని సురేష్ రెడ్డి మాట్లాడుతూ పథకాలతో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో ఏదైనా పని కావాలంటే ఆఫీసులు చుట్టూ తిరిగేవాళ్లమని, కాని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన వాలంటీరు, సచివాలయం వ్యవస్థతో ఇంటి నుంచి బయటకు వెళ్లకుండానే అన్ని పనులు అయిపోతున్నాయని ప్రభుత్వం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. చినతాడేపల్లి గ్రామంలో కంకిపాటి రాజు,రాణిల ఇంటిని సందర్శించారు. అలంపురంలో పలు గృహాలను సందర్శించి వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు కుల,ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, హార్టికల్చర్ జిల్లా అధికారి అడపా దుర్గేష్, పెంటపాడు మండలం స్పెషల్ ఆఫీసర్, జిల్లా పంచాయితీ అధికారి జి.వి.కె.మల్లిఖార్జునరావు, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు, వన్ టౌన్ సచివాలయాల కన్వీనర్, ఒకటవ వార్డు ఇన్‌ఛార్జి కొలుకులూరి ధర్మరాజు, టిఎల్ఎఫ్ ఛైర్మన్ బోళెం రామలక్ష్మి, రెండో వార్డ్ ఇన్‌ఛార్జి పత్సమట్ల సావిత్రి, ఉప సర్పంచ్ చిట్టూరి కాశీ, వైకాపా మండల అధ్యక్షుడు, కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ వెలిశెటి నరేంద్ర కుమార్, అలంపురం సొసైటీ ఛైర్మన్ కొలనువాడ సత్యనారాయణ రాజు (దత్తుడు), సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో అంతర్జాతీయ అవగాహన అవసరం

## - పరస్పర సహకారానికి నాసాతో ఒప్పందం

**శ్రీహరికోట (తడ), జూన్ 24 ప్రభాతవార్త** అంతర్జాతీయంగా అంతరిక్ష రంగంలో అన్ని దేశాలు కలిసి ఒప్పందం కుదుర్చుకొని ముందుకు సాగాలని అమెరికాకు చెందిన నాసా, భారత్‌కు చెందిన ఇస్రో పరస్పర ఒప్పందానికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రతిష్టాత్మకమైన నాసా ఉన్నతాధికారులతో ఇస్రో ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. నాసాతో సహకారం అంతరిక్షంలో అనేక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని ప్రపంచ వ్యాప్తంగా వివిధ అంతరిక్ష పరిశోధనా సంస్థలు ముందుకు వస్తున్నాయని ఈ సందర్భంగా చెప్పారు. ఇండియాకు చెందిన ఇండస్ట్రియల్ అంబాసిడర్ కరన్‌జిత్ సంగ్, నాసా అడ్మినిస్ట్రేటర్ డి.నెల్సన్, మన దేశ శాస్త్రవేత్తలు ఆర్గనైజింగ్ కౌన్సిలర్ క్రునాల్ జోష్, నాన్సిజోన్ సెక్రటరి ఫర్ ఇండియన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు ఎరువుల కొరత లేదు : వ్యవసాయశాఖ

## రైతుబజారుల్లో సిద్ధంగా ఉన్న 10 లక్షల టన్నులు

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమై ఎరువులను సిద్ధం చేసారు. ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వ్యవసాయశాఖప్రకటించింది. వ్యవసాయ అవసరాలకు ఈ ఏడాది ఆయా తరుణాల్లో 15లక్షల టన్నుల ఎరువులను అవసరమవుతాయని వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్. హరికిరణ్ తెలిపారు. వ్యవసాయంలో ఈ ఖరీఫ్ తరుణంలో మంచి వ్యవసాయ ఉత్పత్తులను దిగుబడి చేసేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఎరువులు,విత్తనాలు,ఇతర అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయశాఖ పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమాచార శాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటనను అనుసరించి ఇప్పటికే 10లక్షల టన్నులను రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకె)ల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ కోసం అయిదు లక్షల క్వింటాళ్ళ విత్తనాలు అవసరమవుతాయన్నారు. ప్రస్తుతానికి నాలుగు లక్షల క్వింటాళ్ళను సిద్ధం చేసామని చెప్పారు, వీటిలో కోస్తాంధ్రకు వరి, రాయలసీమకు వేరు శనగ విత్తనాలు ఎక్కువగా అవసరమవుతాయని తెలిపారు. ఈ ఏడాది ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉందన్న సమాచారం నేపథ్యంలో అందుకు తగినట్లుగా ఇప్పటి నుంచే తీసుకుంటున్నామన్నారు. అయితే ఎల్నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై అంతగా ఉండక పోవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు. ముందు జాగ్రత్తగా ఆగస్టు 15 వరకు రాష్ట్రంలో వర్షాలు కురవకపోతే ప్రత్యామ్నాయ పంటలపై అన్ని జిల్లాలనుంచి సమాచారాన్ని తెప్పించామన్నారు. అందుకు సమగ్ర కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు, ఆర్బీకెల ద్వారా నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.

# 'అమ్మఒడి' పండుగ వాతావరణంలో నిర్వహించాలి

## విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫోన్

**నంద్యాల విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యాశాఖను రాష్ట్రస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యా సంస్కరణలను కిందస్థాయిలో అమలుపరిచేందుకు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఈనెల 28వ తేదిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న అమ్మఒడి కార్యక్రమాన్ని తల్లుల ఖాతాలో నిధులు జమచేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఆరోజున రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు కొత్త యూనిఫాంలో స్కూల్స్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రతి తల్లికి రూ.13 వేలు సొమ్ము వారి ఖాతాలో జమచేస్తామన్నారు. తల్లులను చైతన్యపరిచి విద్యార్థులను పాఠశాలలకు సక్రమంగా పంపేవిధంగా హెచ్‌ఎంలు, ఎంఇఓలు,



విద్యాశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

డిప్యూటి డిఇఓలు, డిఇఓలు ఆర్జేడిలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. పాఠశాలలు ప్రారంభమయిన దృష్ట్యా సోమవారం నుంచి రెండు పూటల పాఠశాలలు నిర్వహించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు దగ్గర టైంటేబుల్ ఉండాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విధులు నిర్వహించాలి. గ్రామంలో తిరిగి విద్యార్థులను పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంటు చేయాలని అయా పాఠశాలల అభివృద్ధి నివేదికలు కరపత్రాల రూపంలో తల్లిదండ్రులకు పంచాలి. తరగతుల వారిగా ఏ రోజు అడ్మిషన్లు ఆరోజు ఉన్నతాధికారులకు చేరవేయాలి. జగనన్న విద్యాకానుక ప్రతి పిల్లవానికి చేయాలి. విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సోమవారం నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు కు 50 మంది ప్రకారం జెవికే కిట్లు అందాయా లేదా అనే అంశాలను తల్లిదండ్రులతో చర్చించనున్నారు. విద్యార్థుల నోట్ బుక్కులు, టెస్టు బుక్కులు కరెక్షన్ చేయాలని లేనిపక్షంలో టీచర్లపై చర్యలు తప్పవన్నారు. లెసన్ ప్లాన్‌లు, సిలబస్ అప్‌డేట్‌గా ఉండాలి.

ఫేసియల్ అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలి. బైజ్యూస్ ట్యాబ్‌లు విద్యార్థులు అందరు ఉపయోగించేలా చూడాలి. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని సమావేశాలు నిర్వహించుకోవాలి. విద్యార్థులకు ఇచ్చే గుడ్డు 45 నుంచి 52 గ్రాములు ఉండాలి. పిల్లల వద్ద ఎటువంటి పైసలు వసూలు చేయరాదు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలి. చదువులో వెనకబడిన 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఉదయం సాయంత్రం తరగతులు నిర్వహించాలి. 1, 2 తరగతులపై ఎంఇఓలు దృష్టిపెట్టి చదవడం, రాయడం చక్కగా నేర్పించాలి. నిబంధనలు పాటించి హెచ్‌ఎంలు, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లాలో దారుణం

# భార్యకు విషం ఇచ్చి చంపిన భర్త

**కంచికచర్ల,(విజయవాడ)జూన్24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గొట్టెముక్కల గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. భార్యకు తన కుటుంబ సభ్యుల సహకారంతో ఆహారంలో విషం కలిపి,తిన్పించి హత్య చేసాడో భర్త. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనుగంచిప్రోలు మండలానికి చెందిన జ్యోతిని కంచికచర్ల మండలం గొట్టెముక్కల గ్రామానికి చెందిన కన్నెటి హనుమంతరావు 12 ఏళ్ళకితం వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు ఆడపిల్లలు. ఇటీవల కొంత కాలం నుంచి కుటుంబంలో చిన్న.చిన్న గొడవలు ప్రారంభమయ్యాయి. భర్త హనుమంతురావు తరచు జ్యోతిని అనుమానిస్తూ వేధిస్తున్నాడు, అతనికి తల్లి చిట్టెమ్మ, తమ్ముడు కోటేశ్వరరావు సహకరిస్తున్నారు. ఈ విషయాన్ని జ్యోతి పుట్టింటి వారికి తెలిపి వాపోయేది. ఈ క్రమంలో ఇంట్లో రూ.అయిదువేలు కన్పించడం లేదంటూ, అందుకు బాధ్యురాలు జ్యోతేనంటూ హనుమంతరావు ఆమెపై గొడవ పడ్డాడు. తనకు ఆ డబ్బు విషయం తెలియదని చెప్పినా విన్పించుకోలేదు. కొద్ది రోజుల కితం జ్యోతి భర్త హనుమంతురావుతో కలిసి భోజనం చేసేందుకు కూర్చోంది. పక్కన గిన్నెలో వున్న కూరను బాగుంది తిను అంటూ భార్యతో తిన్పించాడు హనుమంతరావు. ఆ తరువాత కొద్ది సేపటికే ఆమె తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు చేసుకోసాగింది. తరువాత కోమా స్థితికి చేరుకుంది. అయితే ఏమీ తెలియనట్లు భర్త ఆమెను కంచికచర్లలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. ఈ విషయం తెలిసి ఆస్పత్రికి వచ్చిన పుట్టింటి వారికి స్పృహలోకి వచ్చిన జ్యోతి తనపై విషప్రయోగం జరిగిందని తెలిపింది. దాంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు జ్యోతి చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వచ్చారు. వారికి తనపై భర్త,అత్త.,మరిది విష ప్రయోగం చేసారని జ్యోతి వాం గ్మూలం ఇచ్చింది. పోలీసులు వెంటనే కేసు నమోదుచేసి, వైద్యుల ద్వారా జ్యోతికి కొన్ని పరీక్షలు చేయించి. ల్యా బ్‌కు పంపారు. ఈ నివేదికల్లో జ్యోతిపై విష ప్రయోగం జరిగినట్లు దృవీకరించారు. ఈ క్రమంలో పది రోజులకు పైగా మృత్యువుతో పోరాడిన జ్యోతి ఆస్పత్రిలోనే మరణించింది. అయితే విషయం పోలీసుల దృష్టికి వెళ్ళకుండా చేయాలని హనుమంతరావు జ్యోతి పుట్టింటి వారితో రాజీ ప్రయత్నాలు చేసాడు. ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టి జ్యోతి పుట్టింటి వారు పోలీసులకు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి పోలీసులు ఈ ఘటనపై జ్యోతి భర్త, అత్త,మరిదిపై హత్యా కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు.



# విజయవాడలో ఘనంగా ప్రారంభమైన జగన్నాధుని రథయాత్ర

**విజయవాడ,జూన్24,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో ఇస్కాన్ జగన్నాధుని రథయాత్ర శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఇస్కాన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన ఈ రథయాత్రను ఏపీ ప్రభుత్వ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. కొబ్బరి కాయకొట్టి హారతిని ఇచ్చి రథోత్సవాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. దేశం నలుమూల నుంచి ఉన్న ఇస్కాన్ భక్తులు, కళాకారులు రథయాత్రలో పాల్గొని వివిధ సాంస్కృతికంశాలను ప్రదరి ్శంచారు. విభిన్నరీతుల్లో నృత్యాలను రథయాత్రలో ప్రదర్శిస్తున్నారు. మహాత్మాగాంధీ రోడ్డులోని డీ అడ్రస్ మాల్ నుంఇ ఈ రథయాత్ర నగర పరిధిలో 8 కిలో మీటర్లు మేరకు సాగుతుంది. రథయాత్రలో కాలేజీ విద్యార్దులు పాల్గొన్నారు. మొత్తంగా మూడు రోజుల పాటు రథయాత్ర మేళా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రతి రోజు 50వేల మంది భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని ఇస్కాన్ టెంపుల్ యాజమాన్యం ఏర్పాటు చేస్తోంది. రష్యా, అమెరికా, ఉక్రెయిన్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ రథయాత్రకు తరలివచ్చారు.

# ప్రతిష్టాత్మక ప్రయోగానికి షార్‌లో కీలక పరీక్షలు

**శ్రీహరికోట (తడ), జూన్ 24 ప్రభాతవార్త** భారత ప్రతిష్టాత్మక ప్రయోగం చంద్రయాన్-3కి ఇస్రో శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీహరికోటలోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి వచ్చే నెలలో జరగనున్న చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగానికి ఇస్రో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. షార్ అధికారులు క్షణం విరామం లేకుండా పనిచేస్తుంటే ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లోనే మకాం పెట్టారు. ఇప్పటికే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పలుమార్లు ఈ ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతరిక్ష పరిశోధన సంస్థలు ఇస్రో చేస్తున్న ఈ భారీ గగనయానాన్ని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. శ్రీహరికోట నుంచి ఇప్పటిదాకా అతిపెద్ద రాకెట్ జిఎస్ఎల్వి మార్క్3, ఎల్‌విఎం3లు అతి తక్కువ పరాజయాలను మాత్రమే ఎదుర్కొన్నాయి. దీనితో ప్రస్తుత ప్రయోగం కూడా సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నారు.

# అభయ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక అలంకారాలు

**శ్రీకాళహస్తి, జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహాకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావతం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ



ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఈ నేపథ్యంలో తమిళణాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జూన్ 24 ప్రభాతవార్త** గత కొద్ది రోజులుగా ఆంధ్రా ఒడిశా సరిహద్దు పురుషోత్తపురం సమీపంలో గంజాయి అక్రమ రవాణా పెద్దఎత్తున సాగుతున్న సంగతి తెల్సిందే. గంజాయి అక్రమ రవాణా కేసులో తమిళనాడుకు చెందిన ఆరుగురు వ్యక్తులతో పాటు పురుషోత్తపురంనకు చెందిన ముగ్గురిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ పోలీసులు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఒడిశా నుంచి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న 23 ప్యాకెట్లలో 46 కిలోల గంజాయిని స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు. వీరిలో ఆరుగురు తమిళనాడుకు చెందిన వారు కాగా ముగ్గురు పురుషోత్తపురం గ్రామానికి చెందిన వారు. తమిళనాడుకు చెందిన వారిలో మైనర్ బాలిక కూడా ఉండడంతో జువైనాల్ కోర్టుకు తరలించినట్లు చెప్పారు. తమిళనాడుకు చెందిన తంజావూరు జిల్లా నందకుమార్ పొదుకొట్టై జిల్లాకుచెందిన అరుల్ విన్నరథన్, మాణిక్యం, విశ్వ రూబన్ విశ్వనాధన్, తిరువల్లూరు జిల్లాకు చెందిన అయ్యప్ప మురుగన్, రామన్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. పురుషోత్తపురంనకుచెందిన బర్రి పాపమ్మ, దంత పూర్ణ, దనపాన మోహనరావులను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరిలో దనపాన మోహనరావు రౌడీ షీటర్‌గా, తంజావూరుకు శ్రవణన్, మీనస్‌లు పరారీలో ఉండడంతో వీరిని అరెస్ట్ చేయాల్సి ఉందని అన్నారు. వీరి వద్ద నుంచి గంజాయితో పాటు తొమ్మిది మొబైల్ ఫోన్లు, స్కూటీని సీజ్ చేసినట్లు చెప్పారు. వీరంతా ఒడిశా గజపతి జిల్లా మోహన బ్లాక్, గంజాం జిల్లా దిగపూండి గ్రామాల నుంచి గంజాయిని తీసుకువచ్చి రవాణా చేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం పురుషోత్తపురం వద్ద 113 కిలోల గంజాయి, కిలో నల్లమందు సీజ్‌చేసిన విషయం చెప్పారు. ఈ నేపథ్యంలో పురుషోత్తపురంతో పాటు పర్లాఃమిడి, పాతపట్నం వద్ద నిఘా పెంచుతున్నట్లు చెప్పారు. ఎపిఎస్‌పి ప్లాటూన్ బలగాలను కూడా మోహరించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే గంజాయి, ఇతర మత్తు పదార్థాల విషయమై ప్రజలను చైతన్యం పరిచేందుకు విద్యాసంస్థలు, కళాశాలలు, యూనివర్శిటీల వద్ద కోచింగ్‌లను ఏర్పాటు చేశామని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్నా గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడిన 14500 నెంబరుకు సంప్రదించాలని కోరారు. ప్రైవేటుబస్సులు, కొరియర్లలో తరలించే అవకాశం ఉన్నందున 66 మందికి నోటీసులు అందజేసినట్లు చెప్పారు. లాడ్జీలకు కూడా నోటీసులిచ్చామని, అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని చెప్పారు. పాత గంజాయి నేరస్తులు, రౌడీ షీటర్లపై కూడా నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. పదేపదే ఇటువంటి కేసుల్లో పట్టుబడితే పీడీ చట్టం ప్రయోగిస్తామని అవసమైతే జిల్లా బహిష్కరణ చేస్తామని చెప్పారు. ఇప్పటికే గంజాం జిల్లా అధికారులతో జూమ్ సమావేశం ఏర్పాటు చేసి పరస్పర సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 35 సరిహద్దు గ్రామాల్లో సారా రవాణాపై దృష్టి



సారిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఇబి సహకారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జాగృతి బృందాలు, సచివాలయం మహిళా పోలీసులతో కూడా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గతంలో నాటుసారా తయారు చేసే 150 గ్రామాలు రెడ్‌జోన్‌లో ఉండేవని, నవోదయం ద్వారా ఆ గ్రామాలన్నీ గ్రీన్‌జోన్‌కి మార్చినట్లు చెప్పారు. దాడుల్లో పాల్గొన్న సిఐ ఆర్.ఈశ్వర్ ప్రసాద్, టౌన్ ఎస్సైగోవిందరావులను, ఇతర పోలీస్ సిబ్బందిని అభినందించారు. సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# తిరుమలలో కాల్వలోకి దూసుకెళ్లిన కారు

## - తమిళనాడు భక్తులకు గాయాలు

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పెరుమాళ్ దర్శనం కోసం తిరుమలకు వచ్చిన తమిళనాడు తిరువళంగాడ్‌కు చెందినకుటుంబం దర్శనానంతరం శనివారం సాయంత్రం తిరుపతికి దిగు తుండగా మొదటిఘాట్‌లో చివరిమలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన కాల్వలోకి ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో కారునడుపుతున్న వ్యక్తికి కుడిచేతికి బలమైన గాయాలయ్యాయి. కారులో ఉన్న కుటుంబసభ్యులు భయపడిపోయారు. దిగే సమయంలో మలుపువద్ద కారును అదుపుచేయలేక పక్కనేఉన్న కొండగోడను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోయింది. ఎడమవైపు దూసుకెళ్ళివున్నా పెద్దప్రమాదం జరిగి లోయలోకి దూసుకెళ్ళేది. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు అక్కడకు చేరుకుని కారును తొలగించారు. గత వారుసగా వాహనాలు మళ్ళీ మొదటిఘాట్‌లో ప్రమాదాలకు గురవుతున్నాయి.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
'e' Procurement Tender Notice No. 18/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:22.06.2023
Tender Notice No: 18/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:22.06.2023
**Number of Works - 10, Value of works Rs. 1145.68Lakhs**
**Tender Opening Dt. 23.06.2023, Closing Date 10.07.2023**
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 9912349454.
**Note:** For any other details required in respect of above Tender Notice, Please Contact E.E-VIII:@ www.apeprocurement.gov.in website.

నైరుతి రుతుపవనాలు ఆగమనం అనేది వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందే లక్షలాది మంది ప్రజలు ఎంతో ఎదురు చూసిన సంఘటన. తెలుగు రాష్ట్రాలతో పాటు, భారతదేశ వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా ప్రపంచ జనాభాలో ఐదవ వంతుమంది జీవనోపాధిని ప్రభావితంచేస్తాయి. రుతుపవనాల కాలం సాధారణంగా జూన్‌నుండి సెప్టెంబరు నెల వరకూ కొనసాగుతుంది. ఇది భారత దేశ వ్యావసాయ రంగానికి కీలకమైంది. ఎందుకంటే ఇది దేశంలోని వార్షిక వర్షపాతంలో 70శాతం కంటేఎక్కువ.గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంతగా నైరుతి రుతుపవనాల రాకలో తీవ్ర జాప్యం జరిగింది.దీంతో ఆలస్యంగాప్రవేశించిన నైరుతి రుతుపవనాల ప్రభావం ప్రస్తుత ఖరీఫ్ సాగుపైఎంతవరకూ ఉంటుందనేది పెద్దప్రశ్నార్థకమవుతోంది.గత నాలుగేళ్లుగా మేచివరి, జూన్ మొదటి వారంలో రుతుపనాలు ప్రవేశించి వరుణుడు పలకరించడం తెలిసిందే.అయితే ఈ ఏడాదినైరుతి రుతుపవనాలుజూన్ ఆఖరువారంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రవేశించాయి.రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వర్షాలుపడక వ్యవసాయంపై ప్రభావం పడుతోంది.ఈనేపథ్యంలో ఖరీఫ్‌సాగు లక్ష్యంపై నీలినీడలుకమ్ముకునే అవకాశాలపై రైతాంగంలోఆందోళనవ్యక్తమవుతోంది. ప్రస్తుత సీజనకు సంబంధించి ఈనెల2,3 తేదీల్లో కేరళను తాకాల్సిన నైరుతి రుతుపవనాలు 8వతేదీకి ప్రవేశించాయి.తర్వాత క్రమంగా తమిళనాడుతోపాటు,కర్నాటక,ఆంధ్రరాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు విస్తరించాయి.ఈ నెల 15వ తేదీ నాటికి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందని తదుపరిదేశంలోని వివిధరాష్ట్రాలకు విస్తరిస్తాయని తొలుతఅంచనా వేశారు.కానీ బిపోర్‌జాయ్ తుపాను ప్రభావంతో రుతుపవనాల కదలిక మందకొడిగా ఉందని, తెలంగాణలోకి రావడానికి మరోవారం పడుతుందని లెక్కకట్టారు. కాని మూడవవారంలో వేగంపుంజుకుని తెలంగాణలోకి ప్రవేశించాయి. ఇవి రాష్ట్రమంతటా వ్యాపించేందుకు మరికొద్ది రోజులు పడుతుంది.

# ఖరీఫ్‌పై రుతుపవనాల ప్రభావం!

**చేదులూరి వీర వెంకట రఘుబాబు**

నైరుతి రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వానలు పడక వ్యవసాయంపై ప్రభావం పడుతోంది. రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావడం, వేడి ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి, ఆహార భద్రతకు ముప్పువాటిల్లే పరిస్థితి ఎదురుకానుంది. దేశంలో దాదాపు సగ భాగం 60 శాతం లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం లోటును ఎదుర్కొంటుండగా, మరోపక్క పశ్చిమ, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాలు మాత్రం వరదల్లో ఉన్నాయి.వార్షిక నైరుతి రుతుపవనాలు జూన్ నుండి సెప్టెంబరు వరకూ కొనసాగుతాయి. ఈ ఏడాది రుతుపవనాల రాక జూన్ 1 నుండి 22వ తేదీ వరకూ ఆలస్యం అయింది. ఇది 50 ఏళ్ల సగటుతో పోలిస్తే దేశ వ్యాప్తంగా 31 శాతం లోటును నమోదు చేసింది. రుతుపవనాల జాప్యం ఫలితంగా తక్కువ సాగు, దిగుబడి తగ్గి సాధారణం కంటే తక్కువ వ్యవసాయ ఉత్పత్తికి దారి తీస్తుంది. సాధారణంగా రుతుపవనాలు కేరళతో మొదలై జూలై 15వ తేదీనాటికి దేశం అంతటా పూర్తిగా విస్తరిస్తాయి. రుతుపవనాల రాకను పరిశీలిస్తే 2014, 2016, 2019 సంవత్సరాల్లో వారంనుండి పది రోజుల ఆలస్యంగా వచ్చాయి. చివరిసారిగా 2019లో లేటుగా ప్రవేశించినా, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో వేగంగా పది రోజుల్లోనే దేశంలోని మెజారిటీ రాష్ట్రాలకు విస్తరించాయి. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఇది గత పదేళ్లతో పోల్చితే ఏకంగా మూడు వారాల పాటు ఆలస్యం కావడం గమనార్హం. దేశంలో దీర్ఘకాల సగటు కంటే 58 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అయినా ఈ సంవత్సరం రుతుపవనాలు సాధారణంగా ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాల సగటులో 96 శాతం వర్షాలు కురిసే అవకాశం ఉంది. రుతుపవనాల జాప్యం కారణంగా జూన్ నెలలో దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగు 30 నుండి 35 శాతం తగ్గింది. ఇందువల్ల దిగుబడి, నాణ్యతపై ప్రభావం పడనుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ జూన్ నెలలో ఖరీప్ పంటల మొత్తం విస్తీర్ణంలో 25 శాతానికి పైగా తగ్గుదల నమోదైంది. జూన్ 9వ తేదీ నాటికి దేశ వ్యాప్తంగా 1,95,00,000 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఖరీఫ్ సాగైంది. ముఖ్యంగా తూర్పు, మధ్య, ఉత్తర భారత దేశంలో నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం అనేక పంటల విత్తనాల వేయడాన్ని ప్రభావితం చేసింది. ప్రధానంగా వరి, గోధుమలు, పత్తి, చెరకు, సోయాబీన్స్, వేరుశెనగ వంటి నూనెగింజలు, పప్పుధాన్యాలు, ముతక తృణ ధాన్యాల సాగు తగ్గే ప్రమాదం ఏర్పడింది. రుతుపవనాల రాకలో జాప్యం వల్ల తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో (ఖరీఫ్) సాగైంది. వివిధ పంటలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 11,30,115 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఇందులో వరి, మొక్కజొన్న,జొన్న,కంది, పెసర తదితరఆహారధాన్యాలు 88,238ఎకరాల్లో వేశారు. ప్రధాన పత్తి పంట అయితే 8,82,594 ఎకరాల్లో వేశారు. అంతకు ముందు ఏడాది అంటే 2021 వానాకాలంలో జూన్ 22వ తేదీ నాటికి 18,88,499 ఎకరాల్లో వివిధ పంటలు సాగ య్యాయి. ఆ ఏడాది 2,59,782 ఎకరాల్లో ఆహారధాన్యాలు, 14,81,533



ఎకరాల్లో పత్తి సాగైంది. కానీ ప్రస్తుత వానాకాలం సీజనులో రుతుపవనాల రాక జాప్యం కారణంగా వర్షాలు లేకపోవడంతో అన్ని పంటలూ కలిపి ఇంత వరకూ 5వేల ఎకరాలు కూడా సాగుకాలేదు. తెలంగాణలో ఈసీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ,ఉద్యాన పంటలను సాగుచేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షలఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అను గుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం అయితే ఒక నెల ముందుకు వానాకాలం, యాసంగి (రబీ)పంటలను వేసేలా రైతుల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేసింది. అయితే రుతుపవనాల రాక ఖరీఫ్ పంట సాగుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రుతపవనాల ప్రభావం ఖరీఫ్ సాగుపై పెద్దగా చూపలేదు. ఇదే సమయానికి గత ఏడాది ఏమేరకు సాగైందో ఇప్పుడు కూడా అదేవిధంగా ఖరీఫ్ పంటలు సాగు జరిగింది. సాధారణంగా ఏటా జూన్ రెండో వారంలో తొలకరి వర్షాలు మొదలవుతాయి. అప్పటికే పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసిన రైతులు మెట్టభూముల్లో అపరాలు,చిరుధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల పంటలను వేస్తుంటారు. కానీ జూన్ నాల్గవవారం వరకూ వర్షాలు లేకపోవడంతో ఖరీఫ్ సాగు తీవ్ర జాప్యం అవుతుంది. తెలంగాణలో గత ఏడాది 22వ తేదీ నాటికి 9.16 శాతం మేర వానాకాలం

జాప్యం వల్ల నెల రోజులు ముందు సాగుచేయాలని ప్రతిపాదించినా, అందుకు అనుకూలం కాగపోగా, మరో నెల రోజులు లేటుఅయింది. జూన్ మొదటి వారంలోనే తొలకరి వర్షాలు ప్రారంభమై ఈసమయానికి రైతులు పంటలు వేసే పనుల్లో నిమగ్నమై ఉంటారు.కానీ ఈఏడాది వాతావరణం పూర్తి భిన్నంగాఉంది.వర్షాకాలంలో కూడా రుతుపవనాలు రాక వేసవితీవ్రత అధికంగా ఉండడం, రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుకావడం, వర్షాల జాడ లేకపోవడంతో వానాకాలం సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడలేదు. దీంతో సాధారణ సమయంతో పోలిస్తే మెట్ట పంటల సాగు దాదాపు నెల రోజులు ఆలస్యం అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వానాకాలంలో దీర్ఘకాలిక రకాలసాగు శ్రేయస్కరం కాదని, మధ్య, స్వల్పకాలిక వరి వంగడాలు మాత్రమే సాగు చేయాలనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీర్ఘకాలిక రకాలసాగుకు కటాఫ్‌తేదీజూన్15 కాగా మధ్యకాలికరకాల సాగుకు జూన్ 3,4 వ వారం వరకూఅవకాశం ఉంటుంది.జూలై 1వరకూ అయితే స్వల్పకాలిక రకాలు సాగు చేయాల్సిందే.వీటిని సాగుచేస్తే 115 రోజుల నుండి 125రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఇందులో తెలంగాణ సోనా,జగిత్యాల రైస్, కూనారం సన్నాలు, ఎంటీయూ-1001 రకాలను సాగు చేస్తే మంచిదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. దీర్ఘకాలిక వంగడాల పంట కాలపరిమితి కనీసం 150 నుండి 165 రోజులు ఉంటుంది. విత్తనాలు చల్లి, నారు చేతికి రావాలంటే నెల పడుతుంది. ఈ క్రమంలో దీర్ఘకాలిక రకాల జోలికిపోవద్దని, ఒకవేళ ప్రతికూల పరిస్థితుల్లో సాగుచేస్తే దిగుబడితగ్గనుంది. కాగాఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాల రాక జాప్యంవల్ల ఖరీఫ్‌సాగుపై ఎటువంటి ప్రభావం చూపలేదు. రాష్ట్రంలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92లక్షల ఎకరాలు కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. ఇందులో ఈ నెల 21వ తేదీ నాటికి 3 శాతం చొప్పున 2,50,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఇదే సమయానికి 2,80.000 ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఒక్క వరినాట్లు 88వేలఎకరాల్లో వేశారు.గతఏడాది అయితే ఇదే సమయానికి 68వేల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. ఈ లెక్కన రుతు పవనాలు జాప్యం అయినా గత ఏడాది ఖరీఫ్ సీజను కంటే ఈ సీజనులో ఎక్కువ విస్తీర్ణంలో సాగు కావడం విశేషం. ●

# జితుడా? అజితుడా!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

అదిచేస్తా.. ఇది చేస్తానని ప్రగల్బాలు పలికి, చివరికి ఏమీ చేయకుండా నిరుత్తరుడైనవాడు రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టమే. మహారాష్ట్రలో అజిత్ పవార్‌ను చూస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. పార్టీలో చీలికతెచ్చేంత పని చేయడంతో ఎన్సీపి అధ్యక్ష పదవి నుంచి తప్పుకొంటున్నట్లుగా శరద్‌పవార్ ఆ మధ్య చేసిన ఒక ప్రకటన చాలా సంచలనంకలిగించింది. పార్టీపగ్గాలు తనకు అందించనట్లయితే తన అనుచరులతో కలిసి కొత్త పార్టీ పెట్టడమో, బిజెపిలోకిజంప్ చేయడమో తప్పదంటూ అజిత్‌పవార్ ఒక 'హెచ్చరిక' చేయడంతో పవర్ అంతటి రాజకీయ యోధుడుకూడా అందుకు తలఒగ్గి రాజీనామా ప్రకటన చేయవలసి వచ్చింది. అయితే వెంటనే ఆయన ముఖ్య అనుచరులు గట్టిగా ఒత్తిడి తేవడంతో రాజీనామా నిర్ణయాన్ని శరద్‌పవార్ వెనక్కితీసుకున్నారు. కానీ అజిత్‌హెచ్చరిక ప్రభావం బాగానే కనిపించింది. ఆయన ఏ ఉద్దేశంతో ఆ హెచ్చరిక చేశాడో కానీ, చాలా మంది ఎమ్మెల్యేలు ఆయన వెంట నడవడానికి కూడా ముందుకువచ్చారు. నిజంగానే పార్టీలోచీలిక వస్తుందేమోనని చాలా మంది ఆందోళన వ్యక్తం చేశారుకూడా.ఎన్సీపిలో కీలకస్థానంలో ఉన్న అజిత్‌ను బయటకు లాగితే, మరి కొందరు ఎమ్మెల్యేలు కూడా వస్తారు గనుక తమకు లాభం చేకూరవచ్చని బిజెపికూడా భావించింది.సిఎం ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన గ్రూపుమద్దతు లేకపోతే, మరో గ్రూపుమద్దతు అవసరం గనుక అజిత్ గ్రూపును ఆకర్షించడానికి బిజెపి ప్రయత్నించడంలో ఆశ్చర్యమేమీ లేదు. నెలన్నర క్రితం ఎన్సీపిలో సంభించినసంక్షోభం ఎటుదారితీస్తుందోనని కూడా అంతా భావించారు.అన్న కొడుకు కావడంతో అజిత్‌కు శరద్‌పవార్ కీలకస్థానమే ఇచ్చి,పార్టీలో నంబర్-2 అనుకునేట్లు చేశారు.అయితే పవార్‌కుమార్తె సుప్రియా సూలె రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండడంతో ఆమెకూడా పార్టీ నాయకత్వం కోసం పోటీపడవచ్చని అనుకున్నారు. పవార్ నిజంగా అధ్యక్షస్థానం వదులుకుంటే, సుప్రియ, అజిత్‌లో ఎవరు నాయకత్వం స్వీకరిస్తారనే అంశంపై భారీ చర్చకూడా మొదల యింది. అజిత్, సుప్రియలతోపాటు పార్టీరాష్ట్రశాఖకు అధ్యక్షుడుగాఉన్న జయంత్‌పాటిల్ పేరుకూడా అప్పట్లో ప్రముఖంగానే వినిపించింది.మహారాష్ట్రలో అధికారాన్ని కొనసాగించుకొనడానికి అవసరమైతే ఎన్సీపిని చీల్చడం, ముఖ్యమంత్రి పదవి అప్పగించేం దుకు కూడా బిజెపి సిద్ధం కావడం రాజకీయ వాతావరణాన్ని బాగా వేడెక్కించాయి. ఏ జరుగుతుందో అనే ఉత్కంఠ కూడా బాగా పెరిగిపోయింది. ఈ దశలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనే కొత్త పదవిని సృష్టించి సుప్రియకు,మరో ముఖ్య నేత ప్రఫుల్ పటేల్‌కు పవార్ ఆ పదవిని కట్టబెట్టడంతో ఎన్సీపిలో రాజకీయం మరో కొత్త మలుపు తిరిగింది. అజిత్ సమక్షంలోనే శరద్‌పవార్ ఆ ప్రకటనచేశారు. అజిత్‌ను సంప్రదించి, ఆయన అంగీకారంతోనే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి సుప్రియకు ఇచ్చానంటూ పవార్‌చెప్పడంతో అజిత్ కూడాఏమీ మాట్లాడకలేక పోయారు. పార్టీ అధ్యక్షుడు తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ నంబర్-2అవుతారు గనుకపవార్ తర్వాత ఇక కీలక స్థానం సుప్రియదే అవుతుంది.


అజిత్‌పవార్

ప్రఫుల్ పటేల్ నామమాత్రమే. అంటే పవార్ తర్వాత పార్టీలో చక్రంతిప్పేది సుప్రియ ఒక్కరే అవుతారు. అజిత్ నమ్మెదిగా పక్కకువెళ్లినట్లే. ఆయన ప్రతిపక్షనేత హోదాలోమాత్రమే ఇక కొనసాగుతారన్న మాట. దానివల్ల రాజకీయంగా తనకు ఒరిగేదేమీలేదని భావించిన అజిత్ తనను ఆ బాధ్యతనుంచి కూడా తప్పించాలంటూ పవార్‌కు విన్నవించారు.దానితో మూడు రోజుల క్రితం అజిత్ చేసిన తాజాప్రకటన మరోసారి పార్టీలో సంచలనం కలిగించింది. పార్టీ రాష్ట్రఅధ్యక్ష బాధ్యతలు తనకు అప్పగించాలని ఆయన మనసులో భావించి ఉండవచ్చు.'పార్టీ పదవి ఏదైనా ఇస్తే సంతోషమే' అని ఆయన ప్రకటించడంలో ఆంతర్యం అదే కావొచ్చు. కానీ జయంత్ పాటిల్ ఆ సీట్లో ఇప్పటికే ఉన్నారు.ఆయనతో అజిత్‌కు పొసగడం లేదు. వారిద్దరు మాట్లాడుకుని కూడా చాలా కాలమైందని పార్టీలో అనుకుంటున్నారు. అజిత్‌కోసం జయంత్‌ను తొలగిస్తే అదికూడా కొత్త సమస్యలకు దారితీస్తుంది.సుప్రియను తిరుగులేని నేతగా తీర్చిదిద్దాలనే శరద్‌పవార్ సంకల్పానికి అజిత్ వల్ల ఇబ్బందిరాకుండా ఉండాలంటే ఆయనకు పార్టీపదవులేవీ ఇవ్వకూడదనే అభిప్రాయంకూడా ఉంది. అందుకే ఇప్పుడు అజిత్ ఎటునడుస్తారనే అంశాన్ని అందరు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. పాతిక సంవత్సరాల క్రితం ఎన్సీపి ఆవిర్భవించడంతో, కొత్త తరం కూడా పార్టీలో మొదలయింది. ఆ తరానికి ఇప్పుడు అజిత్ ప్రతినిధిగా ఉన్నారు. సుప్రియ కూడా యువతరానికే ప్రతినిధి కావడంవల్ల ఇద్దరి మధ్యపోటీ ఎక్కువయింది. బెంగాల్‌లో మమత, ఢిల్లీలో కేజ్రివాల్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసినప్పుడు మనమెందుకు చేయలేకపోతున్నాం? అనికూడా అజిత్ ప్రశ్నించడం పార్టీ వర్గాలలో కలకలం రేపుతోంది. శరద్‌పవార్ వార్థక్యంలో ఉన్నా ఇంకా ఆయనే అధ్యక్షుడేమిటని కూడా ఒకసారి పరోక్షంగా అజిత్ ప్రశ్నించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఎన్సీపిలో త్వరలోనే మరో 'భూకంపం' రావొచ్చనే అనిపిస్తుంది. అధికార హోదా కోసం అర్రులు చాస్తున్న అజిత్ తన పార్టీలో అది దక్కదనుకొంటే పార్టీ మారడానికైనా వెనుకాడబోరని గతంలో ఒకసారి రుజువైంది గనుక ఆయన తాజా వ్యూహమెలా ఉంటుందనే అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది. ప్రస్తుతం ఆయన దృష్టి పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిపైనే ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లభించలేదు గనుక,ఇదైనా తనకు ఇవ్వాలనే ఒత్తిడి ఆయనగట్టిగానే చేస్తున్నట్లు కనబడుతోంది. రానున్న రోజుల్లో ఎన్సీపిలో ఇంకా ఎన్ని పరిణామాలు సంభవిస్తాయోమరి! పార్టీలో చీలిక రాకుండా చేయడానికి సుప్రియ అను సరించే వ్యూహం ఎలా ఉంటుందో చూడాలి. అజిత్ జితుడో,కాదో తేలవలసి ఉంది. ●

# పుతిన్‌కు 'వాగ్నార్' తలనొప్పి!

రష్యా

**గన్ని మోహన్**

ఏడాదిన్నరకాలానికిపైగా ఉక్రెయిన్‌పై నలువైపుల నుంచి దండయాత్ర కొనసాగిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇపుడు తాను నియమించిన తిరుగుబాటుదారులనుంచే ముప్పు ఏర్పడింది. ఉక్రెయిన్‌లోని బఖుమత్‌నగరం రష్యా సేనల పరం అయ్యేందుకు కీలకంగా పనిచేసిన వాగ్నార్ ప్రైవేట్ ఆర్మీ ఇపుడు నేరుగా సోవియట్ నగరాలపైనే విరుచుకుపడుతోంది. సుమారు 50వేల మందికిపైగా రష్యా సైనిక మాజీలు ఉన్న ఈదళం అత్యంత పటిష్టంగా మారింది. కేవలం ఐదువేలమంది తో ప్రారంభమైన ఈ వాగ్నార్ ఆర్మీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత విధేయంగా పనిచేసింది. ఉక్రెయిన్ యుద్ధంలో కూడా పాలుపంచుకుంది. కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రముఖ పాత్రపోషించింది. క్రిమియాలోని రష్యా అనుకూల వేర్పాటువాదులకు అండగా పనిచేసింది. అలాంటి గ్రూప్ ఇపుడు రష్యాపైనే యుద్ధం ప్రకటించింది. పుతిన్‌కు చీఫ్‌గా పిలిచే 61 యేళ్ల యెవెగ్ని ప్రిగోజిన్ ఈ వాగ్నార్‌కు సారథిగా ఉన్నాడు. 2014లో ఈ వాగ్నార్‌సైన్యాన్ని గుర్తించారు. రష్యాకు చెందిన కీలక సైనిక విభాగాల్లో ఉన్నతస్థాయిలో పనిచేసిన మాజీలు కూడా ఈ వాగ్నార్‌లో ఇపుడు భాగస్వాములుగా ఉన్నారు. 2022లోనే భారీ సంఖ్యలో నియామకాలు చేపట్టింది. రానురాను రష్యా ఆర్మీనుంచి సమస్యలు ఎప్పటికైనా ఎదురుకావచ్చని భావించిన పుతిన్ వాగ్నార్‌ను ప్రోత్సహించాడు. 80శాతం వాగ్నార్ సభ్యులంతా కూడా జైళ్లనుంచి వచ్చినవారే. తిరుగుబాటుదళాలు రష్యాను అక్రమం అని చట్టాలున్నా వాగ్నార్‌గ్రూపు 2022లో రిజిస్టరు అయింది. సెయింట్ పీటర్స్‌బర్గ్ కార్యాలయంగా పనిచేస్తూ ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాదళాలకు యుద్ధతంత్రం నేర్పిందనే చెప్పాలి. మొట్టమొదటి కమాండర్‌గా డిమిత్రీ ఉట్కిన్ నియమితుడయ్యాడు. ఇపుడు ప్రిగోజిన్ సారధిగా ఉన్న ఈదళానికి అత్యంత క్రూరత్వం ఉన్న దళంగా పేరుంది. ఆఫ్రికా, మధ్య ఆఫ్రికా రిపబ్లిక్, లిబియా, మాలీ దేశాల్లో అత్యంత క్రూరంగా హింసించి అణిచివేత చర్యల్లో పాల్గొన్నట్లు చరిత్ర ఉంది. అటువంటిది ఇపుడు రష్యా నగరాల్లోకి ప్రవేశించి ఒక్కసారిగా ఆక్రమించుకుంటున్నట్లు ప్రకటించిందంటే పుతిన్‌కు ఇపుడు సొంతదేశంలో తలనొప్పి పెరిగిందనే తెలుస్తోంది. వాగ్నార్ చీఫ్‌పై ఎఫ్ఎస్‌బి కేసు నమోదుచేసింది. రష్యాలోని రోస్తోవ్‌ను స్వాధీనం చేసుకుంది. ఇపుడు మాస్కోవైపునకు వస్తామని అవసరమైతే మాస్కోను స్వాధీనం చేసుకుంటామని మరీ ప్రకటించిన వాగ్నార్‌ను దారికి తెచ్చుకునేందుకు ఇపుడు రష్యాసేనలు సొంతదేశంలోనే కట్టడి వ్యూహం అనుసరించాల్సివస్తోంది.


ప్రిగోజిన్

సోస్తోవ్ ఆన్‌డాన్ నగరం మిలిటరీ కేంద్ర స్థావరాలున్న నగరం స్వాధీనంలోకి వచ్చిందని ప్రకటించగానే పుతిన్ ఉలిక్కిపడ్డారు. అంతర్గత రాజద్రోహంగా పరిగణిస్తున్నట్లు పుతిన్ ప్రకటించి కఠినాతికఠినమైన శిక్ష ఉంటుందని హెచ్చరించారు. రష్యాకు ఇదొక విషమ పరిస్థితి అని మాతృభూమిని పరిరక్షించుకునేందుకు ఎలాంటి ద్రోహులనైనా ఉపేక్షించబోమని పుతిన్ చెప్పారు. వాస్తవానికి గడచిన కొంత కాలంగా వాగ్నార్ చీఫ్ రష్యా రక్షణ మంత్రిత్వశాఖతో విభేదిస్తున్నారు. మాస్కోదళాలు తమ దళాలపై ప్రమాదకర క్షిపణులతో దాడిచేయడం కుట్రపూరితమేనని చెపుతూ ఇందుకుప్రతీకారం ఉంటుందని హెచ్చరిస్తూ వచ్చారు. 25వేలమంది తిరుగుబాటుదారులతో ఇపుడు వాగ్నార్‌గ్రూప్ రోస్తోవ్ హెడ్‌క్వార్టర్స్‌ను స్వాధీనం చేసుకుని మాస్కోవైపునకు దూసుకువస్తోంది. అంతటితో ఆగకుండా రష్యా సైనికులు, పౌరులు తమదళంలో చేరాలని, మాస్కో మిలిటరీ నాయకత్వాన్ని శిక్షించేందుకు ఇదే మంచి తరుణమని రెచ్చగొడుతోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన తర్వాత వాగ్నార్ తిరుగుబాటుతో ఇపుడు పుతిన్‌కు ఊపిరాడని ముప్పు నెలకొంది. రష్యాకు దక్షిణం వైపున ఉన్న ఉక్రెయిన్ సరిహద్దు మీదుగా మాస్కోలోకి ప్రవేశిస్తున్నట్లు వాగ్నార్ చీఫ్ ప్రకటించాడు. అంతే కాకుండా తానిప్పుడు రోస్తోవ్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ లోనే ఉన్నానని ప్రకటించి పుతిన్‌కు చెమటలు పట్టించాడు. లొంగుబాటు ప్రశ్నేలేదని రష్యా అధ్యక్షుడు తనపట్ల తప్పు చేసారని వాగ్నార్ యోధులను ద్రోహులుగా చూపిస్తున్నారని ఆరోపించారు. మా మాతృభూమికి మేం దేశభక్తులమని ఎఫ్ఎస్‌బి, లేదా మరెవ్వరు హెచ్చరించినా లొంగేదిలేదన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యాలో జరుగుతున్న తిరుగుబాటుపై స్పందించారు. వాగ్నార్ తిరుగుబాటు ఇపుడు రష్యాలో కౌంటర్ టెర్రిస్టు ఆపరేషన్‌గా వర్ణిస్తూ ఇపుడు కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో పుతిన్‌కు మరింత ముప్పు తప్పదని అంచనా వేసారు. మొత్తంగా చూస్తే ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకునేందుకు నిరంతర పోరాటంతో ఏడాదిన్నర కాలంలో ఆ చిన్న దేశాన్ని స్మశానంగా మారుస్తున్న పుతిన్‌కు ఇపుడు సొంతదేశంలో, తాను ప్రోత్సహించిన ప్రైవేటు సైన్యమే తిరుగుబాటు చేస్తోందంటే పుతిన్‌కు ఇక కష్టకాలం తప్పదని తెలుస్తోంది. ఉక్రెయిన్‌లోని కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో రష్యాకు అండదండలందించిన ఈ వాగ్నార్ చీఫ్ ఒకదశలో తమకు ఆయుధాలు సరఫరా చేయడం లేదని, ఆయుధసామగ్రి, నిధులు కూడా సక్రమంగా అందించడంలేదని రష్యా మిలిటరీ చీఫ్, రక్షణమంత్రిపైనా ఆరోపణలు చేసారు. ఇలాగే కొనసాగితే తాము ఉక్రెయిన్ నుంచి దళాలను ఉపసంహరించుకుంటామని కూడా హెచ్చరించారు. ఇపుడు ఏకంగా తమపైనే క్షిపణి దాడులకు పూనుకున్న రష్యాకు గుణపాఠం తప్పదని చెపుతూ ఏకంగా రష్యా కేంద్ర మిలిటరీ స్థావరంపైనే దాడి చేసి స్వాధీనం చేసుకుని అక్కడే మకాం వేసిన వాగ్నార్ చీఫ్‌తో రష్యా అధ్యక్షుడికి ఎప్పటికైనా తలనొప్పి తప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

# ప్లాస్టిక్ వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు


కె. యాదగిరిరెడ్డి

ప్లాస్టిక్ వ్యర్థాలుచాలా సంవత్సరాలుగా వెంటాడుతున్నాయి. నీటికి, గాలికి అవి చెదిరిపోయినా, సముద్రంలో చేరి కొన్ని దశాబ్దాల పాటు పేరుకుపోతుంటాయి.అక్కడ క్రమంగా మెల్లగా మైక్రోప్లాస్టిక్స్‌గా తునాతునకలవుతాయి. ఈ సూక్ష్మ ప్లాస్టిక్ తునకలు సముద్ర ప్రాణుల పాలిట ప్రాణాంతకమవుతున్నాయి. వీటిని అవి ఆరగించి ఆకలి క్షీణించి, చివరికి అనారోగ్యంతో అంతరించిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి దక్షిణాఫ్రికా తీరంలో అనేక మంది పరిశోధనలు నిర్వహించారు. అనేక సంస్థలు నడుంకట్టుకుని సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసే భారీ కార్యక్రమాలను చేపట్టారు. ఇది ఒక రోజుతో పూర్తయ్యే పనికాదు. కాబట్టి నిరంతరం కొన్ని సంస్థలు ఈ పనిలో నిమగ్నమవుతున్నాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల బెడద దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్ నగరాన్ని స్వచ్ఛమైన నీరు లేని కరవు ప్రాంతంగా మార్చుతోంది. మిగతా ప్రపంచానికి ప్రమాద సంకేతాలు పంపుతోంది. నాలుగు మిలియన్ ప్రజలతో కోస్తా స్వర్గంగా పేరొందిన ఈ అత్యంత ఆధునిక ప్రధాన నగరం నీటి వనరులుకరవై అల్లాడుతుండడం ప్రపంచంలోనే అరుదైన సంఘటన. గత కొన్నేళ్లుగా సముద్రాలు మానవ ప్రమేయ కాలుష్యంతో సమతమవుతున్నాయి. జలచర జీవ ప్రాణుల వినాశనం, విపరీతంగా చేపలను వేటాడడం, సముద్ర ఆమ్లీకరణ, తదితర కారణాలు సముద్ర వాతావరణ పర్యావరణ వ్యవస్థలను నాశనం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలిసి అనర్థాలను తెస్తున్నాయి.ప్లాస్టిక్ కాలుష్యానికి, వాతావరణ మార్పులకు సంబంధం వల్ల కర్బన ఉద్గారాలు విపరీతంగా వెలువడుతున్నాయి. ప్లాస్టిక్‌వ్యర్థాలు నేరుగా సముద్రంలోకి కలియడంతో సముద్ర పర్యావరణ వ్యవస్థ దెబ్బ తింటోంది. సున్నితమైన జీవుల నివాసాలకుముప్పు తెస్తున్నాయి. జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొని జీర్ణించుకోలేక అనారోగ్యం పాలవుతున్నాయి. ఫలితంగా వాటి మనుగడ దెబ్బతింటోంది. ఎండకు, సముద్రజలాలకు ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రభావితమై ఫొటో డిగ్రేడేషన్ ప్రక్రియకు గురవుతున్నాయి. ఫలితంగా హానికరమైన రసాయనాలు వెలువడుతున్నాయి. దానివల్ల సముద్ర జలాలు ఆమ్లీకరణమవుతున్నాయి. సముద్ర పర్యావరణ వ్యవస్థలోని ఆమ్ల, క్షార సమతుల్యత తారుమారవుతోంది. దీనివల్ల పగడాల రెమ్మల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. నత్తగుల్లలకు, ఇతరసముద్ర ప్రాణులకు ప్రమాదం కలుగుతోంది. ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగం, వ్యర్థాల పారవేత, గ్రీన్ హౌస్ వాయువులు వెలువడడానికి దారి తీస్తున్నాయి. వాతావరణ మార్పులకు దోహదపడుతున్నాయి. ప్లాస్టిక్ వస్తువులు సాధారణంగా శిలాజ ఇంధనాల నుంచితయారవుతుంటాయి. ప్రధానంగా పెట్రోలియం ఉత్పత్తుల నుంచి వీటిని తయారు చేస్తుంటారు. ఈ సందర్భంగా తయారీ ప్రక్రియ నుంచి విప రీతంగా కార్బన్ డై యాక్సైడ్, మీథేన్ వెలువడి, వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు ఒకంతట విచ్ఛిన్నం కావు. పర్యావరణంలో వందల ఏళ్లు ఉంటాయి. వాతావరణ సమస్యలను సమర్థంగా పరిష్కరించాలంటే శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, సమాజాలు వ్యక్తుల మధ్య సమన్వయం, శాస్త్రసమాచార పరిజ్ఞానం ఇచ్చిపుచ్చుకోవడం ఎంతో అవసరం. ఈ మేరకు ప్రభుత్వాలు, పరిశోధన కేంద్రాలు, ప్రభుత్వేతర సంస్థలు సమష్టిగా ముందుకు సాగి ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలి. ఆధునిక నూతన విధానాలు అవలంబించాలి. ఈ దిశగా రువాండా ప్రభుత్వం వేసిన అడుగు అందరికీ మార్గ దర్శకం. 1999లో భూటాన్ ప్లాస్టిక్‌ను నిషేధించగా 2008లో రువాండా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించింది. ఈ దూరదృష్టి ఎత్తు గడ ప్లాస్టిక్ వ్యర్థాలను బాగా తగ్గించగలిగింది. సుస్థిరమైన ప్రత్యామ్నాయాల వైపు మళ్లించగలిగింది. ముఖ్యంగా రువాండా ప్రభుత్వ బలమైన



విధానాలు, వ్యక్తుల వ్యక్తిగత కార్యాచరణ, మంచి మార్పును తీసుకురాగలిగింది. ఓషన్ క్లీనప్ అనే సంస్థ గ్రేట్ పసిఫిక్ గ్యార్బేజ్ పాచ్ క్లీనప్ అనే ప్రణాళికతో ప్లాస్టిక్ వ్యర్థాలను పసిఫిక్ సముద్రంనుంచి తొలగించే పనులనుచేపట్టడం సత్ఫలితాలను ఇచ్చింది. దీనికోసం అత్యంత ఆధునిక టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రం నుంచి వేరు చేస్తున్నారు. సముద్ర జీవరాశులకు ముప్పులేకుండా చూస్తున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం,గ్రీన్‌పీస్, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు చొరవ చూపిస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంపై పోరాటం సాగిస్తున్నాయి. పరిశ్రమలు తమ వ్యర్థాలను తగ్గించుకునేలా ప్రయత్నిస్తున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ దిశగా భారత్ కూడా చెప్పుకోదగిన అత్యంత ఆధునిక విధానాలను అనుసరిస్తోంది. స్వచ్ఛభారత్ అభియాన్ ద్వారా వ్యర్థాలను నిర్మూలించడం, వాటిని రీసైకిల్ చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్‌కు బదులు ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం చేస్తోంది. ప్లాస్టిక్‌వ్యర్థాల నుంచి నగరాలకు విముక్తి అనే ప్రచారంతో వాలంటీర్లను, ప్రజలను ఉత్తేజ పరుస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేలా చూస్తున్నారు. ఈ మేరకు పురోగతి సాధించడానికి ముందుకు కదులుతున్నా మరోవైపు ప్రధాన సమస్యలు సవాళ్లుగా ఎదురవుతున్నాయి.వ్యర్థాల నిర్వహణ యాజమాన్య వ్యవస్థకు కనీస సౌకర్యాలు లోపించడం కీలకమవుతోంది. ఇందులో అభివృద్ధి చెందుతున్న దేశాలు తగినంత సామర్థ్యం సాధించడానికి అంతర్జాతీయ సహకారం చాలా అవసరం. ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయగలిగేలా, తిరిగి వినియోగించగలిగేలా ప్లాస్టిక్ డిజైన్, దానికి తగ్గట్టు ఉత్పత్తి ఉండేలా ప్రభుత్వాలు, వాణిజ్య సంస్థలు కొత్త విధానాలకు మద్దతు ఇవ్వాలి. తిరిగి ఉపయోగపడే విధానాలను అనుసరించడమే కాదు. మరోవైపు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, రీసైక్లింగ్ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రభుత్వంతో కలిసి ప్రజలు ఈ విధానాల్లో పాలుపంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ సమస్యలు పరిష్కారమవుతాయి. 2019 సంవత్సర కాలంలో ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు చేర్చేవరకు అన్ని దశల్లో మొత్తం కోటి 25 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను విని యోగించినట్టు ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా పంటలు, ఉద్యానవనతోటల సాగులో, పశువుల పెంపకాల్లో యేడాదికి కోటి టన్నుల ప్లాస్టిక్ వాడుతుండగా అందులో మల్చింగ్ ఫిల్మ్‌వాటా 34 లక్షల టన్నులు. చేపలవేట, ఆక్వాసాగులో 21 లక్షల టన్నులు, అటవీ ఉత్పత్తులకు సంబంధించి మరో 2 లక్షల టన్నులు ప్లాస్టిక్ సామాగ్రి వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాడుతున్న ప్లాస్టిక్‌లో సింహభాగం అంటే 60 లక్షల టన్నులు ( ప్రపంచ వినియోగంలో సగం) ఆసియా రైతులే వాడుతున్నారని ఎఫ్ఎఒ చెబుతోంది. నగరాల్లో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అంటే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి)2022 గణాంకాలు పరిశీలిస్తే నగరంలో రోజూ 6400 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో 73 శాతం తడి చెత్త లేదా ఆహార పదార్థాల వ్యర్థాలు కాగా, మిగతా 27 శాతం అన్ని రకాల పొడి చెత్త ఉంటుంది. ఈ పొడి చెత్త యేటా 6.3 లక్షల టన్నుల వరకు ఉంటుంది. ఇందులో 3.2 శాతం ప్లాస్టిక్. అయితే వీటిని తక్కువస్థాయిలో రీసైక్లింగ్ చేయడమే పెద్ద సమస్య. గత యేడాది కేవలం 47,000 టన్నుల పొడి వ్యర్థాలను మాత్రమే రీసైక్లింగ్ చేయగలిగారు.ఇందులో 12,402 టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయి. దీని అర్థం ముంబైలోని ప్లాస్టిక్ వ్యర్థాల్లో సగానికి సగం గుంతల్లో లేదా నేలలో పూడ్చివేతతో మిగిలిపోతోంది. చివరకు ఇవి నీటి వనరుల్లో కలిసిపోతున్నాయి. ఢిల్లీ నగరంలో రోజూ 1100 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతానికి 78 శాతమే రీసైకిల్ చేయగలుగుతున్నామని ఢిల్లీ చెబుతోంది. వచ్చే యేడాది జూన్ నాటికి 100 శాతం రీసైక్లింగ్ చేయగలుగుతామని వెల్లడించింది. ఈ సమస్య దేశంలోని ప్రతి నగరం, పట్టణంలోనూ కనిపిస్తోంది. ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగం నిషేధించడానికి వీలైనన్ని విధానాలు రూపొందించాలి. దానికి ప్రజలు కూడా స్వచ్ఛందంగా శాస్త్రీయ దృష్టితో భవిష్యత్ ప్రగతి కోసం సహకరించాలి. అప్పుడే కొంతైనా సమస్య పరిష్కారమవుతుంది. ●

## బాలికను హింసిస్తున్న కేసులో మాజీ మంత్రి, భార్య అరెస్టు



**అసోం, జూన్ 24:** అసోం గణపరిషత్‌కు చెందిన మాజీ మంత్రి హాజీ రౌఫ్ చౌదరి, భార్య ఫర్హానా ఒక మైనర్ బాలికను కాలితో తన్నుతూ కొడుతున్న వీడియో ఒకటి వైరల్‌గా మారింది. వెంటనే బాల హక్కుల సంరక్షణ సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ ఫిర్యాదు మేరకు అసోం పోలీసులు రంగంలోకి దిగి మాజీ మంత్రిని, అతని భార్యను అరెస్టు చేశారు. బాలల సహాయక సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ తెలిపిన వివరాల ప్రకారం మాజీ మంత్రి చౌదరి ఫర్హానా దంపతులు ఈ 12ఏళ్ల బాలికను తీసుకొచ్చి పెంచుకుంటున్నామని చెబుతున్నారు. దానికి సంబంధించిన ఆధారాలేవైనా ఉన్నాయా అంటే లేవంటున్నారు. విడివిడిగా ఆ బాలికను ఎందుకలా చావగొడుతున్నారని అడిగితే స్కూల్ చదువుల్లో బాగా వెనకబడిపోయి నందునే కోపంతో కొట్టానని చెబుతోంది మాజీ మంత్రి భార్య. అంతేకాకుండా ఈ వీడియో నిస్సయంగా నేనే తీశానని నా భర్తకు ఆ వీడియో గురించి ఏమీ తెలియదని చెబుతోంది. ఏది ఏమైనా ఆ బాలిక పట్ల ఆమె ప్రవర్తన అమానుషమన్నారు చంద్రధర్. కేసు నమోదు చేసిన హోజాయ్ పోలీసులు బాలిక తల్లితో పాటు మిగతా వారిని కూడా సంప్రదించి ఇందులో వీరిద్దరే కాకుండా మూడో వ్యక్తి ఏవరైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హాజీ రౌఫ్ చౌదరిపైనా అతని భార్య ఫర్హానా పైనా ఐపిసి 324, 25 సెక్షన్లతో పాటు బాల కార్మికుల చట్టం కింద కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# పుతిన్‌కు గుదిబండగా మారిన ప్రిగోజిన్

**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై సైనిక చర్యల్లో రష్యాకు కొండంత అండగా నిలిచిన వాగ్నార్ సైన్యం ఇపుడు రష్యాపైనే తిరుగుబాటును ప్రకటించింది. మాస్కో సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని దళ్ళను తీసుకుంటామని వాగ్నార్ కిరాయిసైన్యం ప్రకటించింది. ఆసన్న చీఫ్ యెవెజెనీ ప్రిగోజిన్ ఇప్పటికే తాము దక్షిణ రష్యాలోని మిలిటరీ స్థావరాలున్న నగరం రోస్తోవ్‌ను చేరామని, మాస్కోనగరానికి సైతం వెళతున్నట్లు ప్రకటించారు. రష్యా రక్షణ శాఖపై గత కొంతకాలంగా భారీ అసంతృప్తిని వ్యక్తంచేస్తున్న ప్రిగోజిన్ ఇపుడు ఏకంగా రష్యా అధ్యక్షుడిపైనే తిరుగుబాటును తెరలేపారు. మాస్కో ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసిన ఈ ప్రిగోజిన్, అతడు స్థాపించిన వాగ్నార్ సైన్యానికి ఎంతో చరిత్ర ఉంది. రష్యాపాలనలో ఒలిగార్క్‌ల శక్తి వేరుగా ఉంటుంది. వారే రష్యాకు ఖనిజాలు, ఇంధనం వంటి వాటిని నియంత్రిస్తారు. దేశాన్ని శాసిస్తారు. వీరితోపాటే ప్రైవేటు మిలిటరీ కంపెనీ కూడా ఒకటి ఉంది. అదికూడా ఒక ఒలిగార్క్ చేతిలోనే ఉంది. ఆతడే యెవెజెనీ ప్రిగోజిన్. ఆసైన్యంపేరు వాగ్నార్ మొత్తం కిరాయిసైనికులే ఉంటారు. రష్యాకు, పుతిన్‌కు అవసరమైన లక్ష్యాలుసాధించేందుకు రహస్యంగా పనిచేస్తారు. ఉక్రెయిన్ సైనికచర్యల్లో భఖుమత్ నగరం స్వాధీనంలో వీరిదే కీలకపాత్ర. ఇక రష్యా అధ్య



క్షుడు పుతిన్ పొలిటిక్ సర్కిల్లో ప్రిగోజిన్ ముఖ్యుడు. పుతిన్ చెఫ్‌గా కూడా పేర్కొంటారు. అంతరంగికుల్లో ఒకడిగా పేరున్న ప్రిగోజిన్ 1980ల్లో దొంగతనంచోరీ కేసుల్లో సుమారు 9 ఏళ్ల జైలుశిక్ష అనుభవించాడు. 1990ల్లో పుతిన్‌కు, ప్రిగోజిన్‌కు పరచియం అయ్యింది. 2000లో పుతిన్ రష్యా అధ్యక్షుడు అయ్యాడు. ప్రిగోజిన్ రెస్టారెంట్లు ఇతర వ్యాపారాలు విస్తరించాడు. 2001నుంచి పుతిన్‌కు అత్యంత సన్నిహితంగా ప్రిగోజిన్ మసలుతున్నాడు. ఆతడి ఆధ్వర్యంలోనే వాగ్నార్ పిఎంసిని ఏర్పాటు చేశారు. గతంలో క్రిమియాను స్వాధీనం చేసుకోవడంలో లిటిల్‌గ్రీన్ మెన్ రూపంలో వాగ్నార్ జోక్యంచేసుకుంది. బ్యాటిల్ ఆఫ్ డెబాల్ట్సెవ్‌లో కూడా వీరి పాత్ర ఉంది. అమెరికా ఎఫ్‌బిఐ ఆతడిపై 2.50 లక్షల డాలర్ల రివార్డు ప్రకటించింది. రష్యా సైన్యంలోని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ డిమిట్రి ఉత్కిన్ ఈ వాగ్నార్‌ను ప్రారంభించాడు. జర్మన్ నియంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంభించాడు. చెచెన్‌లో జరిగిన రెండుయుద్ధాల్లో వాగ్నార్ సైన్యం ప్రమేయం ఉంది. ఉత్కిన్‌ప్రిగోజిన్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు న్నాయి. వాగ్నార్ బృందంలో ఉత్కిన్ తర్వాత ప్రిగోజిన్‌కు సారథ్యం వచ్చిన తర్వాత ఇక ఎదురేలేకుండాపోయింది. వాగ్నార్లో మాజీ సైనికులే ఎక్కువ. సాధారణ సైనికుల కంటే ఎక్కువ చెల్లింపులు ఉంటాయి. మరణిస్తే కుటుంబానికి 50వేల డాలర్లు అందుతాయి. 2017లో ఈస్టర్‌లో ఆరువేలమంది మాత్రమే ఉన్నారు. రష్యామిలిటరీ, ఇంటెలిజెన్స్ నియంత్రణలో వీరుంటారు. కేవలం రష్యాకు మాత్రమే పరిమితం కాకుండా లిబియా అంతర్యుద్ధం, మొజాంబిక్, మాలి, సూడాన్, దిసెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, వెనిజులా దేశాల్లో కూడా కీలకంగాపని చేసింది. సిరియాలో రష్యా అనుకూల బషర్ అల్ అసద్ ప్రభుత్వానికి అండగా వాగ్నార్ రష్యా సైన్యంతో పని చేసింది. ఉక్రెయిన్‌లను ఇపుడు రష్యాకు అండగా పోరాడు తోంది. వాగ్నార్‌వల్ల రష్యా రక్షణశాఖకు ఎంతో లాభం. శిక్షణపొందిన కిరాయి సైనికులు ఉంటారు. విదేశాల్లో లక్ష్యాలుసాధించేందుకు రష్యా యూనిఫామ్‌లో మనుషులను పంపించాల్సిన పనిలేదు. తమకు సంబంధం లేదని తప్పించుకుని విదేశీ సంబంధాలు కాపాడుకోవచ్చు. ఎప్పుడైనా సరే వాగ్నార్‌గ్రూప్‌ను రష్యాదళాలు ఆజీటి వేయవచ్చు. ఈగ్రూప్‌నేతలను రష్యాపై రుద్దకుండా ముందు జాగ్రత్తగా ఒప్పందాలున్నాయి. ఆరోపణలున్నాయి. రష్యాసేనలు ఉక్రెయిన్ చేతిలో దారుణంగా దెబ్బతింటున్న తరుణంలో వాగ్నార్ కిరాయిసైన్యంరంగంలోకి దిగింది. రష్యాజైళ్లను చుట్టేస్తూ ఖైదీలతో ప్రభుత్వ ఒప్పందాలు ఖైదీలతో అవసరమైన సిబ్బందిని ప్రిగోజిన్‌రిక్రూట్‌చేసాడు. ఇలా 50వేలమందిని తయారుచేసాడు. బఖుమత్‌లో ఉక్రెయిన్ సేనల నుంచి ప్రతిఘటన ఎదురయిన తరుణంలో రష్యా రక్షణశాఖ తమకు ఆయుధాలు ఇతర వనరులు ఇవ్వలేదని ప్రిగోజిన్ ఆరోపించాడు. అప్పటినుంచి రక్షణమంత్రి సెర్గెయి షోయిగు, మిలిటరీచీఫ్‌పై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నాడు. ఒకదశలో తాము వెనక్కివచ్చేస్తామని కూడా ప్రకటించాడు. తాజాగా రష్యా సైనిక నాయకత్వంపైనే తిరుగుబాటు చేసాడు.

## భారత్‌లో చాలా మంది హుస్సేన్ ఒబామాలున్నారు

### అసోం సిఎం వ్యాఖ్యలపై రగడ



**గువాహటి, జూన్24:** అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాను ఉద్దేశించి అసోం సిఎం హిమంత బిశ్వశర్మ సంచల వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో అనేక మంది హుస్సేన్ ఒబామాలు ఉన్నారని వ్యంగ్యంగా ట్విటర్ వేదికగా అన్నారు. అలాంటి వారిని ఎదుర్కోవడమే మొదటి ప్రాధాన్యత అని చెప్పారు. భారత్‌లో మైనారిటీల దుస్థితిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన ఒబామాను అరెస్టు చేసేందుకు రాష్ట్ర పోలీసులు వాషింగ్టన్ వెళ్తారా అంటూ ట్విటర్‌లో వచ్చిన ఓ ప్రశ్నకు ఆయన ఈ మేరకు స్పందించారు. అసోం పోలీసులు స్వీయ ప్రాధామ్యాల ప్రకారం నడుచుకుంటారని బిశ్వశర్మ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విపక్షనేతపై పోలీసులు ఎఫ్ఐఆర్‌లు దాఖలు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఒక పాత్రికే యుడు ట్విటర్‌లో ప్రశ్న అడిగాడు. ఒబామాపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారా?అని ఆయన అడిగాడు. దీనిపై అసోం సిఎం వివాదాస్పదంగా బదులివ్వడం రాజకీయంగా రగడకు దారి తీసింది. సిఎం వ్యాఖ్యలపై నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధి కార ప్రతినిధి క్లైడ్ క్రాస్టో ఫైరయ్యారు. భారత్‌లో మతం ఆధారంగా వివక్ష లేదం టూ అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగానికి పూర్తి వ్యతి రేకంగా అసోం సిఎం వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. దీనిపై హిమంత బిశ్వశర్మ క్షమాపణ చెప్పాలన్నారు. సిఎం ఈ అంశంలో క్షమాపణలు చెప్పకపోతే మోడీని ప్రపంచం ఎలా విశ్వసిస్తుందని ప్రశ్నించారు.

## రష్యా తన నాశనం తనే కొనితెచ్చుకుంది

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్,(ఉక్రెయిన్),జూన్ 24:** చెడుమార్గాలను అనుసరించే ప్రతి ఒక్కరూ తమ నాశనాన్ని తామే కొనితెచ్చుకుంటారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. రష్యా మిలిటరీపై ఆదేశంపుప్రైవేటు సైనికసంస్థ వాగ్నార్ నిర్వహిస్తున్న తిరుగుబాటుపై జెలెన్‌స్కీ స్పందించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై మరోసారి ఆయన ధ్వజమెత్తారు. చాలాక ఆలంగా రష్యా తన బలహీనతను ప్రభుత్వ మూర్ఖత్వాన్ని కప్పిపుచ్చింది. ఇపుడు ఏమీ దాచిపెట్టలేనివిధంగా అల్లకల్లోలపరిస్థితులు ఏర్పడ్డాయి. దీనంతటికీ ఒకే ఒక్క వ్యక్తి కారణమని అన్నాడు. పూర్తిస్థాయిలో రష్యా బలహీనత స్పష్టంగా కనిపిస్తోందని, మాస్కో తన బలగాలను కిరాయి సైన్యాలను ఉక్రెయిన్‌లో ఎంత ఎక్కువ కాలం ఉంచుతుందో అంత ఎక్కువనష్టాలు సమస్యలు ఎదుర్కొంటుందని జెలెన్‌స్కీ ట్వీట్‌చేసారు. తాము పూర్తి సామర్థ్యంతో ఐక్యంగాముందుకు సాగుతామని మున్ముందు ఏంచేయాలో తమ బలగాలకు తెలుసన్నారు. రష్యా చాలా



బలమైన దేశం అంటూ చెప్పినవారు ఇపుడు ఏం జరిగిందో చూడాలని ఉక్రె యిన్ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా పేర్కొ న్నారు. రష్యా పరంగా తటస్థ వైఖరి భయాం దోళనలు వీడాల్సిన సమయం వచ్చిందని పేర్కొంటూ ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు అందచేయాలని ప్రపం చదేశాలకు ఈ సం దర్భంగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు మాస్కోవైపు దూసు కువస్తున్న వాగ్నార్ దళాలు వొరొనెజ్ నగరం దాటిపోయాయి. వారిని నిలువరించేం దుకు రష్యాదాడులకు దిగుతోంది. మార్గమధ్యంలో ఉన్న లిప్‌స్టెక్ ప్రాం తవాసులు ఇళ్లకే పరిమితం కావాలని ఆదేశాలు జారీచేసింది.

## దేశాన్ని రక్షించుకోవడానికి ఏమైనా చేస్తా

### వాగ్నర్ తిరుగుబాటు నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్య

**మాస్కో, జూన్ 24:** వ్యక్తిగత లబ్ధి కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి రష్యాకు ద్రోహం చేస్తున్నాడని అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమయంలో దేశ ప్రజలను రక్షించుకునేందుకు తాను ఏమైనా చేస్తానని హెచ్చరించారు. వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు నేపథ్యంలో దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. సొంతలాభం కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి ద్రోహం చేస్తున్నారు. ఇది రష్యాకు వెన్నుపోటు. ఇది దేశ ద్రోహచర్య. దీనికోసం ఆయుధాలు చేతపట్టినవారిపై కఠిన చర్యలు తప్పవు. దేశ ప్రజలు రక్షించుకునేందుకు ఎలాంటి చర్యలైనా తీసుకుంటాను' అని తీవ్ర హెచ్చరికలు పంపారు. పుతిన్ ప్రసంగానికి ముందు రక్షణ మంత్రి వాగ్నర్ సైన్యంతో మాట్లాడారు. మీరంతా మోసానికి గురయ్యారు. మిమ్మల్ని ఒక నేరంలోకి నెట్టేశారు అని అన్నారు. వారంతా స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. దానికి బదులుగా వారి భద్రతకు ఎలాంటి ప్రమాదం ఉండదని అన్నారు. వాగ్నర్ గ్రూప్ అధి



పతి ప్రిగోజిన్‌కు స్టోమ్ జెడ్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఒక విడియో సందేశం ఇచ్చింది. ఆయన వెంట రావడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. రష్యన్ జైళ్ల నుంచి బలవంతంగా నిర్బంధిం చిన ఖైదీల సమూహంఇది. రష్యా రక్షణ శాఖ దీనిని ఏర్పాటు చేసింది. మరోపక్క పుతిన్ నియమించిన క్రిమియా గవర్నర్,పుతిన్‌కు మద్దతు పలికారు. లుహాన్స్క్, డొనెట్స్క్, నేతలు కూడా అధ్యక్షుడి వెంటే ఉన్నారు. ఈ పరిణామంతో వాగ్నర్ గ్రూప్‌లో ఎలాంటినియామకాలు జరగవని తెలుస్తోంది. నియామకాలకు సంబంధించిన ప్రకటనలతో మాస్కోలో ఉన్న బిల్ బోర్డులను తీసివేసిన దృశ్యాలు చక్కర్లు కొడుతున్నాయి.

## ఇకపై పాస్‌పోర్ట్‌సేవా 2.0 వెర్షన్ షురూ

### విదేశాంగమంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, జూన్ 24:** పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక ప్రకటన చేశారు. త్వరలో రెండోదశ పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇందులో కొత్త పాస్‌పోర్టులకు దరఖాస్తు చేసుకో వడంతో పాటు ఈ పాస్‌పోర్టులను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు కూడా వీలు కల్పిస్తు న్నామన్నారు. ఈ మేరకు ప్రజలకు పాస్‌పోర్టు, సంబంధిత సేవలను సకాలంలో విశ్వసనీయంగా, పారదర్శకంగా, సమర్థంగా అందిస్తామని ప్రతిన బూనిన కేంద్రంతో కలిసి రావాలని భారత్‌తో పాటు,విదేశాల్లో పాస్‌పోర్టులు జారీ చేస్తున్న అధికారులకు జైశంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మనం త్వరలో పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ వెర్షన్ 2.0ను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఈజ్ ఆఫ్ లింగ్‌ను పెంపొందించాలన్న ప్రధాని మోడీ ఆలోచనకు అను గుణంగా మేం ఈ కార్యక్రమాన్ని తలపెడుతున్నాం. ఇ అంటే డిజటల్ విధానంలో పౌరులకు మెరుగైన పాస్‌పోర్టు సేవలు అందించడం. ఎ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సేవలను అందించడం. ఎస్ అంటే ఈ పాస్‌పోర్టులను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణాన్ని అందించడం. ఇ ంటే మెరుగైన డేటా భద్రత అని జైశంకర్ వివరించారు. జైశంకర్ ప్రకటనను కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి ట్విటర్‌లో పోస్టు చేశారు. జైశంకర్ మాటలను తూచ తప్పకుండా పాటిస్తామని, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని రాసుకొచ్చారు. కొవిడ్ వ్యాప్తి తరువాత భారత్‌లో పాస్ పోర్టులకు డిమాండ్ ఏర్పడిందని జైశంకర్ అన్నారు. రోజువారీ అపాయింట్‌మెంట్లు అమాంతం పెరిగిపోవడంతో వారాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. 2022లో దాదాపు 13.32 మిలియన్ల పాస్‌పోర్టులను జారీ చేసినట్లు చెప్పిన ఆయన 2021తో పోల్చుకుంటే వీటి సంఖ 63 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న డిజిటల్ ఇండియాను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం దోహదం చేసిందని జైశంకర్ తన సందేశంలో పేర్కొన్నారు. ఎంపాస్‌పోర్ట్ సేవా మొబైల్ యాప్. డిజిలాకర్‌తో పిఎస్‌పిని అనుసంధానం చేయడంతో పాటు ఎక్కడి నుంచైనా పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకోండి లాంటి పథకాలతో డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేయడంలో పిఎస్‌పి తన పాత్ర పోషించింది అని జైశంకర్ పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 2014 నాటికి దేశంలో 77 పాస్‌పోర్టు సేవా కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 523 ఉన్నట్లు ఆయన గుర్తుచేశారు.

## న్యూయార్క్ గగనతలంలో మోడీ, జో బైడెన్‌ల భారీ బ్యానర్



**న్యూయార్క్, జూన్ 24:** అమెరికాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా ఒక విమానం భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఫోటోలతో ఉన్న భారీ బ్యానర్‌తో న్యూయార్క్ గగనతలంలో విహరించింది. మోడీ అమెరికాలో పర్యటించినందుకు గుర్తుగా ఇరుదేశాల నేతల చిత్రాలు ఆకాశంలో మెరిశాయి. దీనికి సంబంధించిన విడియోను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ట్విట్టర్‌లో పోస్టు చేశారు. అయితే ఈ విడియోను ఎప్పుడు రికార్డు చేశారో తెలియలేదు. ఈ పర్యటనలో భాగంగా రెండుదేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. ఇదిలా ఉండగా అమెరికా పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ ఈజిప్టు పర్యటన కోసం కైరోకు బయలుదేరి వెళ్లారు. ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్‌సిసి ఆహ్వానం మేరకు రెండురోజుల పాటు మోడీ అక్కడ పర్యటించనున్నారు.


## ఎన్‌ఎస్జీలో సభ్యత్వంపై భారత్‌కు అమెరికా సంపూర్ణమద్దతు

**వాషింగ్టన్, జూన్ 24:** అణుసరఫరాదారుల సమూహం (న్యూక్లియర్ సప్లయిగ్రూప్)లో భారత్‌చేరేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అమెరికా స్పష్టంచేసింది. భావసారూప్యతకలిగిన భాగస్వాములతో కలిసి వెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ప్రధాని మోడీ అమెరిక ఆపర్యటన తర్వాత అమెరికా తన నిర్ణయాన్ని వెల్లడించడం గమనార్హం. ప్రధానిమోడీ అమెరికా అద్యక్షుడు జోబైడెన్ సమావేశాల అనంతరం ఇరుదేశాలు సంయుక్తంగా ప్రకటన విడుదలచేసాయి. భూవాతావరణాన్ని ప్రభావితంచేసే కర్బన ఉద్గారాలను తగ్గించేప్రయత్నాల్లో అణుశక్తిపోషించే ముఖ్యపాత్రను నొక్కిచెప్పారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇంధన అవసరాలుపరిష్కరించడం, అనువైన వాతావరణం పరిరక్షించేందుకు అణుశక్తిని ఒక వనరుగా ఇరువురునేతలు వెల్లడించారు. అణుప్రాజెక్టుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని టెక్నో కమర్షియల్ ఆఫర్ వృద్ధిచేసేందుకు అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్‌కంపెనీకి ఛాన్స్‌సులభంచేసేందుకు ఇరుదేశాలు ఆమోదం తెలిపాయి. ఈ విషయంలో భారత అణుశక్తి విభాగం, అమెరికా ఇంధన విభాగం మధ్య సంప్రదింపులను ఇరుదేశాలనేతలు అహభినందించారు. రానున్న కాలంలో దేశీయ వినియోగం, ఎగుమతికోసం సహకార పద్ధతిలో చిన్న తరహా అణురియాక్టర్ టెక్నాలజీ వృద్ధి అంశాన్ని కూడా గుర్తించినట్లు మోడీ బైడెన్ తమ సంయుక్తప్రకటనలో వివరించారు. ఈ నేపథ్యంలోనే అణుసరఫరాదారుల సమూహంలో భారత్‌కు తన మద్దతు ప్రకటించింది. అణుఇంధనాన్ని సరఫరాచేసే దేశాల సమూహాన్ని ఎన్నెస్‌జీగా పేర్కొంటారు. అణుసంబంధిత ఎగుమతులకోసం మార్గదర్శకాలు నిర్దేశిస్తుంది. అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించేందుకు దోహదంచేస్తుంది. 1974లో దీనిని ఏర్పాటుచేసారు. ఎన్ఎస్‌జి మార్గదర్శకాలు వివిధ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉంటాయి. ప్రస్తుతం ఎన్‌ఎస్జీలో అమెరికా, చైనా, రష్యా, ఉక్రె



యిన్,మెక్సికో, అర్జంటీనా,సైప్రస్, ఐర్లాండ్‌న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇటలీ, నార్వే తదితర 48 దేశాలు సభ్యత్వంతో ఉన్నాయి. గతంలో బరాక్ ఒబామా హయాంలో ఒకసారి భారత్‌చేసిన ప్రయత్నాలకు చైనా అడ్డుపడింది. మరోవైపు భారత్ సభ్యత్వాన్ని న్యూజిలాండ్, ఐర్లాండ్, ఆస్ట్రియా దేశాలుకూడా వ్యతిరేకిస్తున్నాయి.

## ఈ స్థాయికి వచ్చానంటే చిన్న తనంలో వారు నేర్పిన పాఠాలవల్లే: కమలా హారిస్



**వాషింగ్టన్, జూన్ 24:** భారత ప్రధాని నరేంద్ర మోడీ గౌరవార్థం అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్, విదేశాంగ కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ శుక్రవారం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కమలా హారిస్ భారతదేశం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అమెరికాలో భారత అమెరికన్లు చూపిస్తున్న ప్రభావాన్ని కొనియాడారు. 'నా చిన్నతనంలో నన్ను, సోదరిని మా అమ్మ యుఎస్ నుంచి భారత్‌కు తీసుకెళ్లేది. మద్రాస్‌లో మా అమ్మమ్మ, తాతయ్యలను చూడడానికి మేము వెళ్లేవాళ్లం. నా జీవితంలో నాకెంతో ఇష్టమైన వ్యక్తి మా అమ్మమ్మ. మేమిద్దరం మంచి స్నేహితులుగా ఉండేవాళ్లం.నాకు ఊహ తెలిసినప్పుడు మా తాతయ్య సివిల్ సర్వెంట్‌గా తన వృత్తి నుంచి రిటైర్ అయ్యారు. ఆయన ప్రతిరోజు ఉదయం తన స్నేహితులతో బీచ్‌లో నడిచేవారు. దేశంలో ఉన్న ఆనాటి సమస్యలపై చర్చించేవారు. నేను ఆయన చేయి పట్టుకుని నడుస్తూ వారి మాటలు ఆసక్తిగా వినేదాన్ని. ఒకరి విశ్వాసం, కులంతో సంబంధం లేకుండా అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం, సమానత్వం కోసం పాటుపడడం గురించి వారు మాట్లాడడం నాకింకా గుర్తుంది. ఆ సంభాషణలు నా ఆలోచనలను ప్రభావితం చేశారు. ఈ రోజు నేను ఈ స్థానంలో ఉండడానికి ప్రధాన కారణం మా తాత పి.వి.గోపాలన్, ఆయన కుమార్తె మా అమ్మ శ్యామల నుంచి నేర్చుకున్న పాఠాలే. మా తాత నాకు పాఠాలు బోధించడమే కాదు, ప్రజాస్వామ్యం అర్థం తెలిపి దానికి కట్టుబడి ఉండడం నేర్పారు. చిన్న వయసులో నేను నేర్చుకున్న పాఠాలే నన్ను ప్రజాసేవ వైపు నడిపించాయి. ఈ రోజు మీ ముందు అమెరికా ఉపాధ్యక్షురాలిగా నిలబడేలా చేశాయి అని ఆమె తెలిపారు. మన దేశంలో భారత అమెరికన్లు అసాధారణమైన ప్రభావాన్ని కనబరుస్తున్నారు. ఉదాహరణకు భారతీయ వారసత్వం కలిగిన యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ సభ్యుల చారిత్రక సంఖ్యను తీసుకోండి. భారత అమెరికన్ల ప్రభావం, అమెరికన్ కంపెనీల నుంచి పొరుగు వ్యాపారాల వరకు, హాలీవుడ్ స్టూడియోస్ నుంచి దేశవ్యాప్తంగా యూనివర్సిటీ రీసెర్చ్ ల్యాబ్‌ల వరకూ వ్యాపించింది. అమెరికా ఉపాధ్యక్షురాలిగా నేను ప్రపంచమంతటా తిరిగాను. భారతదేశ చరిత్ర, బోధనలు నన్ను మాత్రమే కాదు, మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. తత్వశాస్త్రం, వేదాంతశాస్త్రం, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత ద్వారా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రేరేపించింది అని కొనియాడారు.

## బీహార్‌లో పిల్లర్ కుంగిపోయి కూలిన మరో వంతెన

**పాట్నా,జూన్ 24:** బీహార్‌లోని ఖగారియా జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయిన దృశ్యం జరిగి మూడు వారాలు కాకముందే మరో బ్రిడ్జి కూలిపోయింది. కృష్ణగంజ్ జిల్లాలో నిర్మించిన ఈబ్రిడ్జి కూలిపోయిందని అధికారులు తెలిపారు. పాట్నాకు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణగంజ్‌జిల్లాలో మేచి నదిపై నిర్మాణంలో ఉన్న ఈ బ్రిడ్జికి చెందిన ఒక పిల్లర్ కృంగిపోవడంతో వంతెన ఒరిగిపో యిందని హైవే అథారిటీ డైరెక్టర్ అరవింద్‌కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జినిర్మాణం ఇప్పటికీ కొనసాగుతోంది. కృష్ణగంజ్ జిల్లాను కటిహార్‌తో ఈ వంతెన కలుపుతుందని హైవే అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఏఒక్కరికీ గాయాలు కూడా కాలేదని కూలిపోవడానికి కల కారణంపై ఐదుగురు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటుచేసి విచారణకు ఆదేశించినట్లు హైవే డైరెక్టర్ తెలిపారు. వంతెన పైలింగ్‌ప్రక్రియలో నెలకొన్న లోపం వల్లనే ఇలా పిల్లర్ కూలిందని చెపుతున్నారు. అయితే ఈ బ్రిడ్జి కేంద్ర ప్రాజెక్టు అని చర్యలు తీసుకోవడం అనేది



హైవే అథారిటీపైనే ఉంటుందని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. డిప్యూటి ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఈ మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్నారు. ఈ వంతెనను భారత్‌మాలాప్రాజెక్టు పరిధిలో నిర్మిస్తున్నారు. బీహార్‌ప్రభుత్వం నిధులు లేవని, ఎన్‌హెచ్ఎఐ బాధ్యత వహించాల్సి ఉంటుందని తేజస్వి చెప్పారు. బీహార్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఈ సంఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. అన్ని వంతెనలపైనా నిర్మాణప్రక్రియపరంగా ఆడిట్ నిర్వహించాలని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవాటిని కూడా ఆడిట్ చేయాలని కోరింది.

## మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం

### మంత్రి నివాసంవైపు వెళుతున్న దుండగులను అడ్డగించిన దళాలు



**ఇంఫాల్,జూన్ 24:** మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరం రానురాను తీవ్రస్థాయికి చేరుతోంది. మణిపూర్ మంత్రి ఎల్ సుసీంద్రోకు చెందిన ప్రైవేటు గోదామును ఆందోళన కారులు దగ్ధంచేసారు. అంతేకాకుండా మరో మంత్రి ఆహారభద్రత, వినియోగదారుల వ్యవహారాలశాఖమంత్రి నివాసాన్ని దగ్ధంచేసేందుకు విఫలయత్నం చేసారు. అయితే సకాలంలో భద్రతా బలగాలు రంగంలోకి దిగడంతో ఈ చర్యకు అడ్డుకట్ట వేయగలిగారు. అసోం రైఫిల్స్ దళాలు అనేకపర్యాయాలు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఖురాయిలో మంత్రికి చెందిన నివాసాన్ని దగ్ధంచేయకుండా బలగాలు అనేకపర్యాయాలు కాల్పులుజరిపాయి. అయితే ఈసంఘటనల్లో ఎలాంటిప్రాణహాని జరగలేదు. అంతకుముందు రాష్ట్ర మహిళా మంత్రి నెంచా కిప్‌జెన్‌కు లాంఫెల్ ప్రాంతంలో ఉన్న అధికార నివాసానికి ఆందోలన కారులు నిప్పుపెట్టారు. ఈ సంఘటన ఈనెల 14వ తేదీజరిగిందని, కేంద్ర మంత్రి ఆర్‌కె రంజన్‌సింగ్ నివాసాన్ని కూడా ఆ తర్వాతరోజునే మిలిటెంట్లు దగ్ధంచేసారు. ఇప్పటివరకూ ఈఘర్షణల్లో వందమందికిపైగా ప్రాణాలు కోల్పోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. మైటీ, కుకీ తెగలమధ్య నడుస్తున్న ఎస్టీ వివాదమే ఈ కల్లోలానికి కారణంగా మారింది. గతనెల 3వ తేదీ నుంచి ఈ అల్లర్లు నిరాఘాటంగా కొనసాగుతూనే ఉన్నాయి. మైటికులస్తుల ఎస్‌టి డిమాండ్‌కు వ్యతిరేకంగా గిరిజన జిల్లాల్లో గిరిజన సానుభూతి మార్చ్ నిర్వహించారు. మణిపూర్‌జనాభాలో 53శాతానికిపైగా మైటీ తెగ ప్రజలే ఉన్నారు. వీరంతా ఎక్కువశాతం ఇంఫాల్ లోయలోనే ఉంటున్నారు. గిరిజనుల పరంగా నాగాలు, కుకీలు మరో 40శాతం జనాభా కొండప్రాంత జిల్లాల్లో నివస్తున్నారు. మైటీలకు ఎస్టీహోదా కల్పిస్తే తమకు నష్టం వాటిల్లుతుందని ఎంతమాత్రం వీలుకాదని నిరసన తెలుపుతున్న ఈ కుకీ మిలిటెంట్లే దాడులకు తెగబడుతున్నట్లు మణిపూర్‌ప్రభుత్వం సైతం ఆరోపిస్తోంది. ఇప్పటివరకూ 40 మందికిపైగా మిలిటెంట్లను హతమార్చినట్లు కూడా వెల్లడించింది.

## మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చకు అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ, జూన్ 24:** జాతుల హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చించడానికి శనివారం ఇక్కడ కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. గత నెల 3న ఆ రాష్ట్రంలో జాతి హింస చెలరేగినప్పటి నుంచి దాదాపు 120 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, మూడువేల మందికిపైగా గాయపడ్డారు. ఈ సమావేశంలో బిజెపితోపాటు కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, వామపక్ష పార్టీలు తదితర పార్టీలకు చెందిన నేతలు భాగస్వాములయ్యారు. గత నెల మూడో తేదీన కొండ ప్రాంతాల జిల్లాలకు చెందిన కుకీలు నిర్వహించిన గిరిజన సంఘీభావ మార్చ్ సందర్భంగా మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. మైటీ జాతుల వారు తమకు ఎస్టీ హోదా కల్పించాలం



టూ చేస్తున్న డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ కుకీ జాతి వారు నిర్వ హించిన గిరిజన సంఘీభావ యాత్ర సందర్భంగా ఈ ఘర్షణలు జరిగాయి. ఇక అప్పటి నుంచి హింస, అల్లర్లు చెలరేగుతునే ఉన్నాయి. ఈ కల్లోలిత రాష్ట్రంలో గత నెలలో కేంద్ర హోమ్‌మంత్రి అమి త్‌షా నాలుగు రోజులు పర్యటించారు. కాగా శాంతి పునరుద్ధరించడానికి అన్నివర్గాల ప్రజలతో మమేక మయ్యారు. ఇదిలా ఉండగా ఈశాన్య రాష్ట్రంలో గత 50 రోజులుగా హింస కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాన్ని అదుపు చేయలేకపోయిందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి.

## దేశంలో కరోనా తాజా కేసులు -55, మృతి ఇద్దరు


**పభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,872కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,316 మంది కోలుకోగా 1653 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మంణాల రేటు 1.18శాతంగాఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,736కి చేరగా,80,21,081మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,933కి చేరింది.అందులో 68,33,909మంది కోలుకున్నారు.71,940మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,597కి చేరింది. అందులో 40,48,217 మంది కోలుకున్నారు. 40,357 మంది మరణించారు.

## కర్ణాటక బిజెపి అధ్యక్షుడి రాజీనామాపై పుకార్లు

### తన రాజీనామా అంశం హైకమాండ్‌చూస్తుందని నళినీకుమార్ కతీల్ వెల్లడి

**బెంగళూరు, జూన్ 24:** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బిజెపి ఎంపి నళినీకుమార్ కతీల్ రాజీనామా చేస్తున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేసారని బిజెపినేతలే వ్యాఖ్యలుచేసారు. అయితే బళ్లారిలో మీడియాతో మాట్లాడిని నలిన్ కతీల్ కర్ణాటక ఎన్నికల్లో బిజెపి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తున్నట్లు తెలిపారు. ఇపుడు పార్టీలో తన హోదా పదవిపై మా జాతీయస్థాయి టీమ్ ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబీన లెన్నికల్లో 66 స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. అయితే శాసనభ విపక్ష నేతను ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఇపుడు నళినీ కుమార్ రాజీనామాచేస్తే ఆయన స్థానం ఎవరితో భర్తీచేస్తారన్నది తేలాల్సి ఉంది. దక్షిణ



కన్నడ నియోజకవర్గం నుంచి ఎంపిగా ఎన్నికైన నళిన్ కతీల్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా 2019లో నియ మితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడి యూరప్ప స్థానంలో ఆయన్ను బిజెపి హైకమాండ్ నియమించింది. అయితే తన రాజీనామా వార్త కేవ లం ప్రచారం మాత్రమేనని, తాను తన రాష్ట్ర అధ్య క్షపదవికి రాజీనామా చేయలేదని శనివారం స్పష్టం చేసారు. తన అధ్యక్షపదవిపై నిర్ణయం అనేది హైక మాండ్ నిర్ణయిస్తుందని ఆయన మీడియా ప్రతిని ధులకు స్పష్టం చేసారు. రాజీనామా వార్తలు కేవలం కల్పితమేనని ఆయన అన్నారు.

# నాడు నేడు పథకంతో ప్రభుత్వ బడులకు మహర్దశ

## - జగనన్న విజన్‌కు ఇదే నిదర్శనం ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,జూన్ 24 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజన్ ఉండే నాయకుడు. ఆయన విన్నూత్న పథకం‘ నాడు నేడు’.ఈ పథకంలో ప్రభుత్వ బడుల రూపు రేఖలు మారిపోతున్నాయి.తెలుగుదేశం హయాంలో బడులను కూల్చితే నేడు జనన్న పథకంలో కొత్త పాఠశాలల ప్రారంభోత్సవానికి శ్రీకారం అని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి



శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో నూతన పాఠశాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అన్నారు.శ్రీకాళహస్తిమున్సిపల్ పరిధిలోని వాటర్ హౌస్ కాలనీలో రూ.65లక్షలతో నిర్మించిన మున్సిపల్ ప్రాధమికోన్నత పాఠశాల కొత్త భవనాలను ఆయన ప్రారంభించారు. 2017లో సన్నిధివీధిలో ఉన్న పాఠశాలను అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆలయ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా పాఠశాల భవనాలను తొలగించారు. దాని స్థానంలో కొత్తగా నిర్మించిన పాఠశాలను శనివారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రారంభించారు.మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎంఎల్‌ఏ ముఖ్యఅతిదిగా వచ్చారు. కొత్త నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి మాట్లాడుతూ తాను కానీ తన ముఖ్యమంత్రి మాటలు చెప్పి మాయ చేసే వాళ్ళం కాదన్నారు. చేయగల్గిందే చెబుతాము. చేసేదే చెబుతామని ఆయన అభివర్ణించారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైకాపా వచ్చిన తరువాత ప్రతి కుటుంబం ఆర్ధికంగా స్థిమితంగా ఉన్నాయన్నారు.ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. నిరుపేదల పిల్లల చదువులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన జగనన్న నాడు నేడు పథకంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని బడుల పరిస్తితి చూస్తే కార్పొరేట్ బడుల గుండెల్లో గుబులు పుడుతుందన్నారు.నిరుపేదలే మాకు దేవుళ్ళు. వారినినమ్ముకునే తాము రాజకీయం చేస్తున్నామని మధుసూధనరెడ్డి అన్నారు. జనం బలమే మా పార్టీకి శ్రీరామరక్ష అన్నారు.పాఠశాల రూపు రేఖలను మార్చటమే కాకుండా విద్యార్థులకు డెస్కులు, యూనిఫారాలు,పాఠ్యపుస్తకాలు ఇలా సకల సదుపాయాలు అందిస్తున్నామన్నారు.

ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతులు కూడా కార్పొరేట్ చదువులపై ఆధారపడకుండా ప్రభుత్వ బడుల్లోనే రాణించాలన్నది లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

నేడు రూ.5కోట్ల విలువ కల్గిన భూమిలో సకల సదుపాయాలతో పాఠశాలను ఏర్పాటు చేయటం నిరుపేదల చదువు పట్ల జగనన్నకు గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.గత పాలకులు చేయలేనిది తాము చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, శెట్టిపల్లి సురేష్,వయ్యాల కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు కంఠా ఉదయ్,సుమతి కమిషనర్ బాలాజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల అడవిలో పట్టుబడిన చిరుత

## రెండు బోన్లు, సిసికెమెరాలతో పర్యవేక్షణ



పట్టుబడిన చిరుతను పరిశీలిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅడవిలో అలిపిరి కాలినడకమార్గంలో గురువారం రాత్రి మూడేళ్ళ బాలుడు కౌశిక్‌ను నోటకరచుకుని ఆపై గాయపరిచి వదలివెళ్ళిన ఏడాదివయస్సున్న పిల్లచిరుతను టిటిడి అటవీశాఖ బోనులో బందిచేసింది. కాలినడకమార్గంలో 7వ మైలు సమీపంలోని అటవీప్రాంతం నుంచి వచ్చి బాలుడిపై దాడిచేసిన చిరుతను పట్టుకోవడానికి యుద్దప్రాతిపదికన సంచరించే మార్గంలో కొన్ని గంటల్లోపే రెండు బోన్లు ఏర్పాటు , కదలికలు గమనించేందుకు సిసి కెమెరాలు అమర్చి స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పర్యవేక్షణలో టిటిడి డిఎఫ్ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చిరుతకోసం సెర్చ్ఆపరేషన్ చేశారు.శుక్రవారం సాయంత్రానికి ఇవన్నీ సిద్ధం చేయడంతో అదేమార్గంలో మళ్ళీ రాత్రికి పిల్లచిరుత వచ్చే అవకాశం వుందని గ్రహించారు. అధికారుల అంచనాలు ఫలించాయి.....స్వయంగా చేపట్టిన పర్యవేక్షణ విజయవంతం కావడంతో శుక్రవారం రాత్రి 10.45గంటల ప్రాంతంలో బాలుడిపై దాడిచేసిన చిరుత బోనులో జిక్కుకుంది. శనివారం ఉదయం 6గంటలకు ఆ ప్రాంతానికి చేరుకున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ అధికారులు బోనులో బందీ అయిన చిరుతను గమనించారు. దాడిచేసిన 12గంటల్లోపే చిరుతను పట్టుకోవడంతో అటు టిటిడి అధికారులు ఇటు భక్తులు రిలాక్స్అయ్యారు. బోనులో జిక్కిన పిల్లచిరుతకు దాడి చేయడం రాదని, తల్లిచిరుత నుంచి విడిపోయి అలిపిరి గాలిగోపురం సమీపంలో పిల్లిని వేటాడి బాలుడి మెడను పట్టుకుందని ,ఇటుగా రావడంతో ఈ సంఘటన జరిగిందని అటవీశాఖ వర్గాలు ధృవీకరించాయి. ఈ నేపధ్యంలో కాలిబాట మార్గంలో భక్తులు రాత్రివేళ నడకకు భయ పడే పరిస్థితులు వచ్చాయి. పట్టుబడటంతో కొంత ఊపిరిపీల్చుకున్నారు. పట్టుబడిన పిల్లచిరుత ఆరోగ్యంగానే ఉందని తెలిపారు. కాగా దాడిచేసి మనిషిరక్తం రుచిమరగడంతో మళ్ళీ ఈ తరహా దాడిచేసే ప్రమాదం ఉండటంతో చిరుతను బోనుతో సహ తీసుకెళ్ళి ఆహారం లభించే దట్టమైన అడవిలో వదిలేస్తామని అటవీఅధికారులు చెప్పారు. తల్లినుంచి విడిపోయి ఇటుగా రావడంతో ఆహారం లేక అలమటిస్తోందన్నారు. శేషాచలం అటవీప్రాంతంలో తిరుమలను ఆనుకుని విస్తరించిన అడవుల్లో చంద్రగిరి, తిరుపతి,మంగళం, అవ్వాచారికోన,మోకాళ్ళపర్వతం ప్రాంతాల్లోని అడవిలో చిరుతలు సుమారు యాభైవరకు సంచరిస్తున్నాయి. వీటిల్లో పట్టుబడిన చిరుతపిల్ల తల్లి కోసం సెర్చింగ్ కొనసాగుతుందని అటవీవర్గాలు శనివారం మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఈ తల్లిచిరుత ఖచ్చితంగా 7వమైలు అటవీప్రాంతం పరిసరాల్లోనే సంచరిస్తూ ఉండవచ్చని, ఇటుగా వచ్చే అవకాశం ఉండటంతో సిసికెమెరాలు ఏర్పాటుతో కదలికలు గమనిస్తూ ఉంటామన్నారు. ఎక్కడైనా తల్లిచిరుత ఆనవాళ్ళు తెలిసినా దాన్ని భక్తుల కాలినడక మార్గాల్లో రానీయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేగాక మొదటిఘాట్‌లో తిరుపతికి వెళ్ళే మార్గంలో తల్లిచిరుత సంచరించే అవకాశం ఉందని ఊహిస్తున్నారు. ఇందుకు మొదటిఘాట్‌రోడ్డుపై కూడా సెర్చింగ్ ఉంటుందన్నారు. ద్విచక్రవాహనదారులు, కాలినడక భక్తులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. మొత్తంమీద బాలుడిపై రాత్రివేళ దాడిచేసిన పిల్లచిరుత బందీకావడంతో అంతా ప్రశాంత వాతావరణం నెలకొంటోంది.

# తిరుమల ఆర్టీసి బస్సుల్లోనూ ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరణ

## స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు -టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛతిరుమల-పరిశుభ్ర తిరుమలలో భాగంగా పలు ప్రాంతాల నుంచి తిరుపతి మీదుగా తిరుమలకు వస్తున్న ఆర్టీసిబస్సుల్లోనూ ప్రయాణీకులు పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం తిరుమలకు నడిచే ప్రతి ఆర్టీసి బస్సుల్లోనూ స్టెయిన్‌లెస్‌స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటుచేయాలని ఆర్టీసి అధికారులకు ఆదేశాలందాయి. తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇప్పటికే పూర్తిగా మూడేళ్ళుగా ప్లాస్టిక్ వస్తువులు, సంచులు, తాగునీటి సీసాలు పూర్తిగా నిషేదించిన విషయం విదితమే. ఇటీవల స్వచ్ఛతిరుమలలో భాగంగా ఘాట్‌రోడ్లు పరిసరాల్లో, కాలినడక మార్గాలు పరిసరాల్లో నిరుపయోగంగా పడిఉన్న, కుళ్ళిన ప్లాస్టిక్ వస్తువులు, పదార్థాలు, సీసాలను శ్రమదానం పేరుతో 2వేలమంది అధికారులు, సిబ్బంది తొలగించారు. తాజాగా తిరుమలకు వచ్చే బస్సుల్లో యాత్రికులు పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఆర్టీసి బస్సుల్లోనే చెత్తబుట్టలు ఏర్పాటుచేయాలని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి ఆదేశించారు. శనివారం పద్మావతివిశ్రాంతి భవనంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, స్విమ్స్ ఉపకులపతి డాక్టర్ వెంగమ్మ, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర, పిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ధర్మారెడ్డి సమీక్షించారు. తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సుల్లోనూ గార్బేజ్ సంచులు, స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటుచేసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్‌రోడ్లు, నడకదారుల్లో రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు చర్యలుచేపట్టాలన్నారు. తిరుపతిలోరైల్వేఓవర్‌బ్రిడ్జి వద్ద ఆగివున్న శ్రీనివాస సేతు పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో విద్యుత్ మీటర్లు ఏర్పాటుపనులను జులైనెలాఖరుకు పూర్తిచేయాలన్నారు. ఎస్వీబిసిలో ప్రసారం చేసేందుకు వీలుగా“ వేదవిజ్ఞాన తరంగిణి”పేరుతో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో రూపొందిస్తున్న ఎపిసోడ్లను త్వరగా పూర్తిచేయాలన్నారు.

# సిఎం జగన్ అవగాహన లేకుండా సిపిఎస్ హామీ

## - మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ విధానంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అవగాహన లేకుండా సిపిఎస్ పై హామీ ఇచ్చారని సజ్జల చేసిన వ్యాఖ్యలు వాస్తవంగా ఉండవచ్చని మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే నాయకుడు హామీ ఇచ్చిన తరువాత మాటమీద నిలబడాలని, సిపిఎస్ రద్దుపై కేంద్రం కూడా ఆలోచనచేస్తోందని అన్నారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు జిపిఎస్ విధానాన్ని అంగీకరించలేదని, ఉద్యోగనాయకులు ప్రభుత్వం పెట్టిన భయంతో ఒప్పుకున్నట్లు ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ హక్కు అని, వారి కోరిక మేరకు ఓపిఎస్ అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న అశోక్‌బాబు వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



శ్రీకాంత్ షిండేను సత్కరించిన ఎమ్మెల్యే

# శివయ్య సేవలో మహారాష్ట్ర సిఎం తనయుడుశ్రీకాంత్ షిండే

**శ్రీకాళహస్తి,జూన్ 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. ఈ నేపధ్యంలో శనివారం శ్రీకాళ హస్తీశ్వరాలయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్‌షిండే తనయుడు ఎం.పి శ్రీకాంత్ షిండే కుటుంబసభ్యులతో విచ్చేసారు. ఆయనకు పరిపాలనా భవనాల వద్ద స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి స్వాగతం చెప్పారు.ఆయనతో పాటు టిటిడిబోర్డు సభ్యుడు సౌరవ్,సిఎం రమేష్ తమ్ముడు రాజేష్ దంపతులు విచ్చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారికి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. షిండే శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన చరిత్రను, అలాగే ఇక్కడ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత తాను శాసనసభ్యుడుగా బాధ్యతలు చేపట్టిన తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కానుకలను వివరించారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అతిధులకు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు.ఏర్పాట్లును ఆలయ ఇఓ సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, పిఆర్ఓ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సుదర్శనం నాయుడులు నిర్వహించారు.దర్శనానంతరం వారికి శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి దుశ్శాలువతోనూ, దారు శిల్పాన్ని ఇచ్చి సత్కరించారు.



# చంద్రబాబు ఇకపై తిరుమలకు రాలేడు

## - శ్రీవాణిట్రస్ట్‌పై నిరాధార ఆరోపణలు

## - మాజీమంత్రి వెల్లంపల్లి

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి బాంబు దాడి ఘటనతరువాత పదవికోల్పోయిన చంద్రబాబు ఇకపై తిరుమలకు కూడా రాలేడని మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాసులు సంచలన వ్యాఖ్యలు చేశాడు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకి టిటిడిలో నిధులు పక్కదారి పట్టదు అని తెలియదా?అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సిగ్గులేకుండా టిటిడిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బినామీలతో దర్శనాలు చేయించిన టిడిపి అధికారులు శ్రీవాణి ట్రస్ట్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. టిటిడి ధార్మికసంస్థపై, వేంకటేశ్వరస్వామిపై చేస్తున్న ఆరోపణలు వారి మానసిక స్థితిని తెలియజేస్తుందన్నారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. స్వామివారితీర్థప్రసాదాలు అందుకున్నారు.

# నెల్లూరులో అట్టహాసంగా లలితా జ్యుయెలరీ 50వ షోరూం ప్రారంభం

## - ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఒకే రోజు మూడు షోరూంలు ప్రారంభం
## - పుట్టిన ఊరులో ప్రజలకు అత్యల్పధరల్లో బంగారం ఇవ్వటమే ధ్యేయం
## - లలితా జ్యుయెలరీ ఛైర్మన్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి కాకాణి, ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు,జూన్24 ప్రభాతవార్త-విద్య** వజ్రాభరణాలు,బంగారు,వెండి విక్రయాల్లో అగ్రగామిగా దూసుకుపోతున్న లలితా జూవెలరీ సంస్థ వారి నూతన 50వ షోరూంను శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రంలోని మినిబైపాస్‌రోడ్డులో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రా ష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ నెల్లూరు నగరానికి చెందిన పేద కుటుంబంలో జన్మించిన కిరణ్ నేడు లలితా జ్యువెలరీ సంస్థ ఛైర్మన్‌గా ఎదగటం సంతోషంగా ఉందన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అనే సామెతకు ప్రత్యక్ష నిదర్శనం కిరణ్ జీవితమేనని కొనియాడారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లురుపేట, గూడూరు, నెల్లూరుల్లో ఒకే రోజు మూడు షోరూంలో ప్రారంభించటం గర్వకారణమని, రానున్న రోజుల్లో ఆయన మరో 150 షోరూంలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఎంపీలు మేమిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహా నగరాలకు దీటుగా బంగారు నగలదుకాణాల్లో పేరుగాంచిన లలితా జ్యువెలరీ షోరూం నగరంలో ప్రారంభం కావటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్‌లో లలితా గ్రూప్స్ మరిన్ని విజయాలుసాధించాలని కోరారు. లలితా జ్యూవెలరీ ఛైర్మన్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ మాట్లాడుతు గత 39 సంవత్సరాలుగా దక్షిణ బారతదేశంలో తమ సంస్థ బంగారు విక్రయాల్లో అగ్రగామిగా పేరుగాంచిందని, ప్రస్తుతం ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో 48వ షోరూం, గూడూరు లో 49వ షోరూం, నెల్లూరు నగంలో 50వ షోరూంను ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నగరంలోని షోరూంను తమ కుమార్తెలు భక్తికిరణ్, భవ్య కిరణ్‌లను ప్రారంబించటం మిక్కిలి సంతోషాన్ని కలిగిందిదన్నారు. పుట్టిన ఊరులో నేడు 50వ షోరూంను ప్రారంభించి స్థానికులకు తకు ్కవ ధరల్లో బంగారాన్ని అందిచటమే తమ ధ్యేయమన్నారు. వైజాగ్, విజయవాడ, తిరుపతి,రాజమహే ంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబాద్, హైదరాబాద్, కూకట్‌పల్లి, సోమాజీగుడ, దిల్‌షుఖ్‌నగర్, చందానగర్, షోరూంలలో వినియోగదారుల ఆదరణ మరువలేనిదని, తనను నమ్మి ఆదరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. తమను ఆదరించిన వినియోగదారులకు ధన వందనం పేరుతో సరికొత్త నగల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకంలో వినియోగదారులు వారు చెల్లించే నగదును డబ్బు రూపంలోనూ, లేదా బంగారం లాగానూ ఆదా చేసుకోవచ్చన్నారు. తమ షోరూంలలో ధరలను ఇతర దుకాణాల్లో బేరీజువేసుకుని కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించటం జరిగిందన్నారు. తనకు ధనార్జనమీద వ్యామోహం లేదని, గూడూరు, సూళ్లూరుపేట వంటి చిన్న ప్రాంతాల్లో తమ షోరూంలు ప్రారంభింస్తే వాటిని చూసి మరికొన్ని సంస్థలు ఆప్రాంతాల్లో వారి వ్యాపారాలను ప్రారంభిస్తాయని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశం లబిస్తుందన్నారు. అత్యాధునికమైన పద్ధతుల్లో తయారుచేసిన సరికొత్త మోడల్స్‌ను అత్యుత్తమ క్వాలిటీతో అత ్యల్పధరలకు విక్రయించటమే తమ విజయరహస్యమని, తాము విక్రయించిన నగలను ఏ క్షణంలోనైనా తామే బైబ్యాక్ చేసే సౌకర్యాన్ని అందిస్తున్నామని ఆయన స్పష్టంచేశారు. పేదరికం, మద్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తనకు డబ్బు, బంగారం విలువ బాగా తెలుసని, అందువల్లే సామాన్యుని బంగారు కొనుగోలు కలను నిజం చేసేందుకే తమ సంస్థలు నిత్యం తపిస్తుంటాయన్నారు. తమ నూతన షోరూంలను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకానాద్, వైకాపా నాయులు రూప్‌కుమార్ యాదవ్, పుర ప్రముఖులు, షోరూం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హాథీరాంజీ మఠంలో అక్రమాలపై దృష్టి

## - అద్దెచెల్లించని దుకాణాలకు నోటీసులు

**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల,తిరుపతి ప్రాంతాల్లో హాథీరాంజీమఠంకు సంబంధించిన స్థలాలు, దుకాణాలు, ఇతరత్రా కార్యకలాపాలపై ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ రమేష్‌నాయుడు దృష్టి సారించారు. హాథీరాంజీ మఠంకు సంబంధించి దుకాణాలు కేటాయించిన దుకాణాదారులు అద్దెసక్రమంగా చెల్లించడం లేదని గుర్తించారు. స్వామీ అర్జున్‌దాస్‌మహాంతును తొలగించి ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించడంతో మఠం అక్రమాలపై కూపీ లాగుతున్నారు.

తిరుమల,తిరుపతిలో 33 దుకాణాలకు అద్దె చెల్లించడంలేదని గుర్తించి ,లైసెన్స్‌దారులకు నోటీసులు జారీ చేశారు.దీంతో ఈ నోటీసులు సంచలనంగా మారింది. తిరుమలలో జపాలి ప్రాంతంలో మూడు దుకాణాలు, వేణుగోపాలస్వామి ఆలయం వద్ద 30 దుకాణాలు పొందిన దుకాణాల యజమానులకు నోటీసులు ఇవ్వడంతో ఏం జరుగుతుందనే ఆందోళన మొదలైంది. ఈనెల 30వతేదీ లోపు బకాయిలు చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అంతేగాక దుకాణాలు కేటాయించిన స్థలం కంటే ఎక్కువగా ఆక్రమించుకుని వున్న స్థలాలకు అద్దె చెల్లించాలని నోటీసుల్లో ఇవ్వడంతో దాదాపు 10లక్షల రూపాయలకు పైగా మఠంకు అద్దె వసూలుకావాలని తెలుస్తోంది. గత పది సంవత్సరాలుగా దుకాణాదారులు, లైసెన్స్‌దారులు అద్దె చెల్లించకుండా వ్యాపారాలు సాగించుకుంటున్నారని, ఇందులో మహంతు పాత్ర, కార్యాలయం అధికారులు పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలో కూడా విచారణ మొదలైంది. మొత్తంమీద ప్రత్యేక అధికారి పాలనలో అక్రమాలు వెలుగుచూస్తుండటంతో రానున్న రోజుల్లో ఏం జరుగుతుందనే బెంగ మొదలైంది.



# 2028లో కర్ణాటకలో అధికారం దిశగా అడుగులు

## -కల్యాణరాజ్యప్రగతిపార్టీ అధినేత గాలిజనార్ధన్


**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** 2028వ సంవత్సరంలో కర్నాటకలో జరిగే ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాల్లో పోటీచేసేందుకు బలోపేతమవుతుందని, ఆ దిశగా పార్టీని నడిపిస్తానని కల్యాణరాజ్యప్రగతిపార్టీ అధినేత గాలిజనార్థన్‌రెడ్డి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ పార్టీని కాంగ్రెస్‌లో కలపబోనన్నారు. ఇటీవల జరిగిన కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుచేయలేని హామీలిచ్చి విజయం సాధించిందని, అయితే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేరన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 12వ జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు

**తిరుపతి (క్రీడ), జూన్ 24, ప్రభాతవార్త** తిరుపతి పట్టణంలోని గిరిజన భవన్ నందు 12వ జాతీయ స్థాయి తోంగ్ ఇల్ మూ డో మార్షల్ ఆర్ట్స్ 2కే 23 ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు 13 రాష్ట్రాల నుంచి దాదాపు 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కై అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోలర్ స్కై అసోసియేషన్ అధ్యక్షులు సి. వెంకటప్రసాద్, రాష్ట్ర రోలర్ స్కై అసోసియేషన్ ఛైర్మన్ విశ్వం స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వ చందన్ రెడ్డి, రాష్ట్ర గ్రాపిలింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సురేంద్ర రెడ్డి తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ అథ్లెట్ ఆంజనేయులు నాయుడు, ఏపీటీడబ్ల్యూఆర్ స్కూల్ తిరుపతి ప్రిన్సిపల్ ఎస్. రత్నప్రభ, రాష్ట్ర తోంగ్ ఇల్ మూ డో అధ్యక్షులు ఇందు, ప్రధాన కార్యదర్శి ఉన్నారు.

# పవన్ సిఎం కావాలని నేనూ కోరుకుంటున్నా

## - తిరుమలలో మంత్రి విశ్వరూప్ సంచలనం



**తిరుమల,జూన్ 24ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రికావాలని ఆయన అభిమానులే కాదని,నేనూ కోరుకుంటున్నానని రాష్ట్రమంత్రి విశ్వరూప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి కావాలంటే రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో ఆ పార్టీ పోటీ చేయాలని ,కనీసం 80 స్థానాలు గెలవాలన్నారు.అంతేగాక పవన్ కూడా గెలవాలని, కనీసం వంద స్థానాల్లో పొత్తుతో పోటీ చేసినా 50సీట్లలో గెలిచి అయినా ముఖ్యమంత్రి కావడానికి ప్రయత్నం చేయాలన్నారు. గత ఎన్నికల్లో ఆయన కనీసం గెలవలేదని, ఇప్పుడు ముఖ్యమంత్రి కావాలని కోరిక కలిగిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. శనివారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి విశ్వరూప్ విఐపి బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# కాణిపాకంలో పెరిగిన భక్తుల రద్దీ

కాణిపాకం, జూన్ 24 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శనివారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో పోటెత్తింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

## యుద్ధ ప్రాతిపదికన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ రైలు మార్గం పనులు

## పలు రైళ్ల రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**అనంతపుంర రైల్వే, జూన్ 24 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు-గుంతకల్లుప్రధాన రైలు మార్గం, గుంటూరు డివిజన్, నల్లప్పాడు-నంద్యాల సెక్షన్‌లోని తర్లుపాడు-కంభం-జగ్గంబోట్ల కృష్ణాపురంల మధ్య కీలకమైన 18.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక, పనులు ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఇంజినీరింగ్, సిగ్నల్, టెలికాం, విద్యుత్ ట్రాక్షన్ విభాగాలకు సంబంధించిన పనులు పూర్తి చేసే నిమిత్తం ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను తొమ్మిది రోజులపాటు పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

రద్దు చేసిన రైళ్లు : గుంటూరు నుంచి ద్రోణాచలం వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు రద్దు చేయడంతోపాటు ద్రోణాచలం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి 06 వరకు మూడు రోజులపాటు, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 05 వరకు, విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17225 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 05 వరకు హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17226 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను జూలై 04 నుంచి 06 వరకు, విజయవాడ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 03 నుంచి 5 వరకు, ధర్మవరం నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17216 ఎక్స్‌ప్రెస్ జూలై 04 నుంచి 6 వరకు, గుంటూరు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 17261 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 5 వరకు, తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17262 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 6 వరకు, గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నె ంబర్ 17251ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27 నుంచి జూలై 05 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను ఈన ఎల 28 నుంచి జూలై 6 వరకు రద్దు చేశారు. కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్07068 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28, 30, జూలై 02, 05 తేదీల్లోను, మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్07067 ప్రత్యేక ట్రై వీక్లీఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27, 29 జూలై 01, 04 తేదీల్లో రద్దు చేశారు. అలాగే గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17253 అన్‌రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూలై 06వరకు, సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17254 అన్ రిజర్వ్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 నుంచి జూలై 05 వరకు గుంటూరు-ద్రోణాచలం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

## వైభవంగా శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులకు చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో డి బ్రమరాంభ

**ఇంద్రకీలాద్రి, జూన్ 24, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఉపాలయంలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ప్రతి నెల షష్టి రోజున నిర్వహించే కళ్యాణోత్సవం వేద పండితులు శనివారం వైభవంగా నిర్వహించారు. - ఆషాడం సారె : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు శనివారం ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతా సింహాచలం, విజయవాడ నుండి అపరాజిత సేవా బృందం 200 మంది మరియు వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి మొత్తం 400 మందికి పైగా భక్తులు ఆషాడం ఆడపడచు అమ్మవారికి సారె సమర్పణకు రాగా, ఆలయాధికారులు వారిని స్వాగతించి, అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి, 6వ అంతస్థులో అమ్మవారికి వేద పండితులు పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందచేయడం జరిగినది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు రాగా వారిని ఆలయ ఈవో దర్బముళ్ల బ్రమరాంభ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వీరికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ఉప ఈవో పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్టు బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.

## నల్లమల సిగలో గడపగడపకు మన ప్రభుత్వం

### - మంత్రి సురేష్ సాహసోపేత పర్యటన

**ఒంగోలు, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా నల్లమల అటవీ ప్రాంతం. కృష్ణానది నడిఒడ్డున తెలంగాణ, ఆంధ్రా సరిహద్దు ప్రాంతం.. , ఒకప్పుడు మావోయిస్టుల షెల్టర్ జోన్‌గా ఉండేది. పోలీసుల కూంబింగ్, తుపాకుల మోత, ఖాకీ బూట్ల చప్పుళ్లతో దద్దరిల్లిపోయేది.. ఈ ప్రాంతంవైపు అధికారులు,



ఇతరులుగానీ కన్నెత్తిచూసే పరిస్థితి లేదు.. 70 కిమీ మేరకు కాలినడకన వేళ్తేగానీ అక్కడున్న గూడెంకు చేరుకోలేరు.. ఎన్నికల సమయంలో కూడ అధికార యంత్రాంగం అక్కడున్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవటానికి అగచాటు పడేవారు. ఎన్నికల అధికారులు, సిబ్బందిని హెలికాప్టర్ల ద్వారా అక్కడకు పంపి ఎన్నికల తంతును నిర్వహించేవారు. అలాంటి ప్రదేశమది.. విషయంలోకి వస్తే.. ప్రభుత్వం చేపడుతున్నపలు సంక్షేమఫలాలు చెంచుగిరిజనులకు అందేలా వివిధ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మహాయజ ్ఞంలా చేపట్టారు. పలు సేవా కార్యక్రమాలతో గిరిజనులకు చేరువైన మంత్రిని అక్కడి ప్రజానీకం అక్కున చేర్చుకుంది..వివరాలిలా ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆదిమూలపు సురేష్ అటవీ ప్రాంతంలోని పాలుట్ల గిరిజనగూడెంలో విస్తృతంగా పర్యటించారు. కాగారవాణా సౌకర్యం ఇబ్బందిని దృష్టిలోఉంచుకుని ప్రత్యేకంగా 15 జీపు వాహనాలు ఏర్పాటు చేసుకుని ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతోకలిసి అక్కడకు చేరుకున్నారు. కాగామార్గమధ్యంలో నారుతడికల, పొన్నలబయలు గూడెంల్లో గిరిజనులతోఆయన సమావేశమయ్యారు.. అనంతరం పెద్దమ్మ తల్లి బేస్ క్యాంపు వద్ద మంత్రి పూజలు చేశారు. అనంతరం 8మందికి 150 రోజుల పనిదినాలు కల్పిస్తూ ఉపాధి హామీ జాబ్‌కార్డులను అందజేశారు.. గర్భిణీలు, బాలింతలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ చేశారు. కాగా పొన్నలబయలులో గూడెం చుట్టూ చిల్లచెట్లు తొలగించకపోతే పాములు ఇతర జంతువుల నుంచి ఇబ్బందులు ఉన్నాయని గిరిజనులు చెప్పటంతోతన సొంత ఖర్చులతో జెసిబి పంపి చెట్లు తొలిస్తామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం పాలుట్లకు చేరుకున్న మంత్రి సురేష్‌కు గిరిజనులు ఘనంగా స్వాగతం పలికారు. గూడెంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.. నల్లమల అటవీ ప్రాంతంలో తమ స్థితిగతుల మార్పునకు ఎంతో కృషిచేసిన వైఎస్ విగ్రహాన్ని గిరిజనులు ఏర్పాటు చేసుకోవటం, ఆవిష్కరించే అవకాశం తనకు దక్కినందుకు నా జన్మ ధన్యమైందని మంత్రి సురేష్ పేర్కొన్నారు. గూడెంలోని రైతులకు యంత్రసేవ పథకం ద్వారా మంజూరైన ట్రాక్టర్‌ను ఆయన ప్రారంభించారు. అంతేకాకుండా నూతనంగా రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.5లక్షలతోనిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. గూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజనుల నివాసాల్లో, ఇప్పటి వరకు విద్యుత్ సౌకర్యం కోసం మంత్రి చొరవ తీసుకుని దాదాపు రూ.8 లక్షల సొంత నిధులతో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించి వారి జీవితాలతోపాటు గిరిజన ప్రాంతాల్లో సోలార్ వీధిలైట్లతో వెలుగులు నింపారు.

## గురుకులంలో మైనర్ బాలికపై అత్యాచారం

### పోలీసులను ఆశ్రయించిన విద్యార్థిని కుటుంబం

### సమగ్ర విచారణ చేపట్టిన ఉరవకొండ పోలీసులు

**ఉరవకొండ, జూన్ 24 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రాంతంలోని ఒక బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుకొంటున్న 13 సంవత్సరాల వయసుగల మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని సమాచారం. పాఠశాలలో పనిచేసిన కిందిస్థాయి ఉద్యోగితోపాటు బయటి నుంచి తాను వెంట తీసుకొచ్చిన మరొక వ్యక్తి కలిసి బాలికపై అత్యాచారం చేసినట్లు శనివారం బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే... ఉరవకొండ ప్రాంతానికే చెందిన తండ్రిలేని దళిత బాలికకు కూలిపని చేసుకునే తల్లి మాత్రమే ఉంది. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరి అక్కడే చదువుకొంటూ ప్రస్తుతం 7వ తరగతి పాసై 8వ తరగతికి వచ్చింది. అయితే వేసవి సెలవులకు గురుకులం నుండి ఇంటికి వచ్చిన బాలిక గురుకులం తెరిచినా తిరిగి వెళ్లడానికి నిరాకరించడంతో తల్లి ఇతర కుటుంబ సభ్యులు గట్టిగా అడగ్గా తనపై జరిగిన లైంగిక దాడి గూర్చి వివరించింది. గురుకులంలో ఇదివరకు పనిచేసిన దిగువశ్రేణి ఉద్యోగి అక్కడే పనిచేస్తున్న దిగువశ్రేణి మహిళా ఉద్యోగి సహకారంతో వేసవి సెలవులకు ముందు ఉగాది పండుగ, మరుసటి రోజు రాత్రి సమయంలో గురుకులంలోని హాస్టల్‌కు మరొక వ్యక్తితో కలిసి వచ్చి తనకు మత్తుమందు ఇచ్చి నోటికి ప్లాస్టర్ వేసి కాళ్లు చేతులు కట్టి పై గదిలో కొట్టి పడేసి ఒకరి తరువాత మరొక బాలికపై అత్యాచారం చేశారని బాలిక కుటుంబం సభ్యులు చెబుతున్నారు. న్యాయం చేయాలంటూ శనివారం మధ్యాన్నం బాధిత బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించడంతో వారు వెంటనే రంగంలోకి దిగి గురుకుల పాఠశాల, అక్కడ పనిచేసే దిగువశ్రేణి మహిళా ఉద్యోగి ఇంటికి వెళ్లి విచారించినట్లు సమాచారం. ఇదిలావుండగా బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దిగువశ్రేణి ఉద్యోగి గత ఏడాది జూలైలో మరొక గురుకులానికి బదిలీ అయి ఉండటం విశేషం. కాగా ఈ విషయమై ఆదివారం స్పష్టత వచ్చే అవకాశం కనబడుతోంది. ఎస్ఐ ఏమన్నారంటే.. బాలిక కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ప్రభాతవార్తకు తెలిపారు. సమగ్ర విచారణ చేస్తున్నామని వాస్తవ విషయాలు వెలుగులోకి వస్తాయన్నారు.

## అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వెంకటేశ్వరరావు నియామకం



**అనంతపురం, జూన్ 24 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా.కెఎస్.వెంకటేశ్వరరావును నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు కడపలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేసి మంచి సేవలు అందించిన విషయం తెలిసిందే.

## డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం

### స్త్రీనిధి రుణాల్లో రూ.16.49 లక్షల స్వాహా - బ్యాంకు రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం

**అమలాపురం రూరల్, జూన్ 24, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం డ్వాక్రా సంఘాల్లో భారీ స్కాం బయటపడింది. ఇటీవల బండారు లంక గ్రామంలో జరిగిన స్కాం మరువక ముందే మరో అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. పేరూరు గ్రామంలో ఈ అవినీతి బాగోతం చోటుచేసుకుంది. ఆ గ్రామ విఓఏ కనకదుర్గ డ్వాక్రా సంఘాల సభ్యులను మోసం చేసి దొరికిన కాడికి దోచేసింది. స్త్రీ నిధి రుణాల్లో రూ.16,49,500 లక్షలు స్వాహా చేసింది. అంతటితో ఆగకుండా బ్యాంక్ రుణాల్లో సైతం కక్కుర్తి పడింది. డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన బ్యాంక్ రుణాల్లో రూ.50లక్షల పైబడి చేతివాటం ప్రదర్శించినట్లు అధికారులు గుర్తించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలోని 38 డ్వాక్రా సంఘాలకు సంబంధించి 21 సంఘాలకు స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా రూ. 27లక్షలు పైబడి రుణాలు ఇచ్చారు. మూడు సంవత్సరాల క్రితమే ఈ రుణాలను డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకున్నారు. సభ్యులు వాయిదాలు కట్టే సమయంలో పేరూరు క్లస్టర్ విఓఏ కనకదుర్గ భారీ అవినీతి బాగోతానికి రూపకల్పన చేసింది. కరోనా మహమ్మారిని ఆసరాగా తీసుకుంది. వాయిదాల సొమ్మును వాస్తవానికి డ్వాక్రా సంఘాల అకౌంట్లో జమ చేసి తద్వారా స్త్రీ నిధి అకౌంట్‌కు జమ చేయాలి. కానీ ఇక్కడ రూల్స్‌కు వ్యతిరేకంగా వాయిదాల సొమ్మును విఓఏ కట్టి ్ంచుకున్నారు. డ్వాక్రా సంఘాల సభ్యుల చేత వాయిదాల సొమ్ము కట్టి ్ంచుకుని వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. ఇలా సంవత్సరాలు గడిచిపోయాయి. తీసుకున్న రుణాలకు వాయిదాల గడువు కూడా ముగిసిపోయింది. అప్పు తీరిపోయిందన్న సమయానికి సభ్యులకు దిమ్మ తిరిగే షాక్ తగలింది. తీసుకున్న రుణాలకు ఇంకా బకాయిలు చెల్లించాలంటూ బ్యాంక్ అధికారుల నుండి డ్వాక్రా సంఘాల సభ్యులకు ఫోన్స్ రావడం మొదలయ్యాయి. కంగారు పడ్డ సభ్లుఉ దీనిపై ఆరా తీశారు. దాంతో



జరిగిన అవినీతి బాగోతం బట్ట బయలైంది. పేరూరు గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో రుణాలు మింగేసిన విఓఏను బాధితులు నిలదీశారు. స్త్రీ నిధి ఏజీఎం లక్ష్మీ ప్రసన్న, సర్పంచ్ దాసరి అరుణా దేవిడ్ సమక్షంలో డ్వాక్రా సంఘాల బాధితులు గగ్గో ్లు పెట్టారు. విఓఏ మింగేసిన తమ వాయిదాల సొమ్మును ఇప్పించాలంటూ డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఆ సొమ్ములను తిరిగి చెల్లిస్తానంటూ విఓఏ వ్రాత పూర్వకంగా హామీ ఇచ్చారు. తాను మింగేసిన రుణాల సొమ్ములో క్లస్టర్ సీసీ లక్ష్మి పాత్ర కూడా ఉందంటూ విఓఏ బల్ల ్లగుద్ది మరీ చెప్పింది. తమ కుటుంబ సభ్యుల ఖాతాల నుండి సీసీకి రెండు లక్షల వరకు ఇచ్చానని డ్వాక్రా సంఘాల సభ్యులు, అధికారుల ముందు లేవనెత్తింది.

## బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి

**నెల్లూరు, జూన్24 ప్రభాతవార్త-విద్య** బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించి చిన్నారులను పనులకు వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు హెచ్చరించారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆయన నగరంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కేసలి మాట్లాడుతూ జిల్లా టాస్ క్‌ఫోర్స్ కమిటి ఆధ్వర్యంలో ఈ నెలలోనే 23 కేసులు నమోదు చేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా కమిటీ సభ్యులు విధులు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థ రహిత రాష్ట్రంగా ఆ ంధ్రాను నిలపాలన్నారు. చాన్నారుల చేత పనులు చేయించుకుంటున్న పలు హోటళ్లు , దుకాణాలు, పరిశ్రమలను తనిఖీచేసి ఆయా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలకు వెళ్లని నిలిచిపోయిన పిల్లలను సచివాలయాలు, వాలంటీర్ల సహకారంతో గుర్తించి వారికి అవగాహన కల్పించి బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడికి రాని పిల్లలు ఏమేమి చేస్తున్నారు, సక్రమమైన మార్గంలో ఉన్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే ప్రధానంగా బస్టాండు, రైల్వే స్టేషన్స్‌లోఉంచే నిరాధార చిన్నారులను గుర్తించి వారిని వసతి గృహాలకు తరలించి తద్వారా చదువుకునే అవకాశాన్ని కల్పించాలన్నారు. బాలల అక్రమ రవాణా, చిన్నారుల మారకద్రవా ్యల వినియోగం వంటివాటిని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక అధికారులబృందాలన్ని ఏర్పాటుచెయ్యాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో పోస్టర్స్, హోర్డింగ్‌లు పెట్టి బాల కార్మిక వ్యవస్థపై అందరికి అవగాహన కల్పించానలి కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారని, ఆయన స్ఫూర్తితో అందరూ కష్టపడి పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. సమగ్రశిక్ష జిల్లా పిఓ సిహెచ్.ఉషారాణి, కార్మికశాఖ ఉప కమిషర్ వెంకటేశ్వరారు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ మాధవి, ఐసిడిఎస్ పిడీ సౌజన్య, జిల్లాటాస్క్‌ఫోర్స్ కమిటి సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## కావలి టిడిపి కార్యాలయాన్ని చుట్టుముట్టిన పోలీస్ బలగాలు

### టిడిపి నేత మాలేపాటి సహా 41 మంది నేతలు అరెస్ట్

### ఉద్రిక్త వాతావరణంలో టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**కావలి(నెల్లూరు), జూన్ 24 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయాన్ని శనివారం రాత్రి పోలీస్ బలగాలు చుట్టుముట్టాయి. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని అరెస్ట్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనే పరిస్థితులలో మాలేపాటి సర్దిచెప్పి టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు 50 మందితో పోలీస్ బలగాల మధ్య వెళ్లారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసులు, టు టౌన్ సిఐ సుధాకర్, రూరల్ సిఐ రాజేష్, ఉదయగిరి సిఐ గిరిబాబు, కలిగిరి సిఐ అహ్మద్‌బాషా, కావలి పోలీస్ సబ్‌డివిజన్‌లోని పోలీస్ సిబ్బంది టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో తిష్టవేశారు. కావలి తహశీల్దార్ మాధవరెడ్డి ఫిర్యాదును పురస్కరించుకొని టిడిపి నేత మాలేపాటితో పాటు 41 మంది టిడిపి నేతలను పోలీసులు అరెస్ట్ చేసి వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. మాలేపాటిని అరెస్ట్ చేశారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో టిడిపి నేతలు, కార్యకర్తలు టు టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి పోలీసుల నుండి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకున్నారు. స్టేషన్‌లో వున్న మాలేపాటితో, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రలతో మాట్లాడారు. మాలేపాటి ఈ సందర్భంగా మాట్లాడారు. కావలి ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తరలింపును అడ్డుకోవాలని తహశీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో లేరన్నారు. ఆయన వచ్చే దాకా శాంతియుత వాతావరణంలో కింద కూర్చోవడం జరిగిందన్నారు. ఏమి తప్పు చేస్తే అరెస్ట్ చేస్తారని మాలేపాటి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ చేస్తున్న అవినీతి దందా కార్యక్రమాల్ని ప్రశ్నించడం నేరంగా భావించి అధికార పార్టీ వత్తిడులకు తలొగ్గి మమ్మల్ని అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అరెస్టులకు వెనుకాడేది లేదని మాలేపాటి స్పష్టం చేశారు.

అరెస్ట్ అయిన వారు వీరే...

టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, బొట్లగుంట శ్రీహరినాయుడు, జ్యోతిబాబురావు, గుత్తికొండ కిషోర్, పోతుగంటి శ్రీకాంత్, మొగిలి కల్లయ్య, కమతం బలరాం, ఆత్మకూరి నాగరాజు,కోసూరు వెంకటేశ్వర్లు, చలంచర్ల రాజా, బుచ్చి రవి, అమరజ్యోతి, దావులూరి దేవకుమార్, ఉప్పాల శ్రీనివాసులు, స్వరూప్, షేక్ మస్తాన్, బిట్రగుంట నాగేశ్వరరావు, ప్రసాద్, సుకుమార్, ఆవుల రామకృష్ణ, పులి రమేష్, నాసిన జ్యోతిరావు, అక్కిలిగుంట సూర్యప్రకాష్, తుమ్మలపెంట వెంకటేశ్వర్లు, షేక్ రఫీ, ఉప్పాల మాలకొండయ్య, పులి సుధాకర్, తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో టిడిపి మహిళలు కూడా వున్నారు. టిడిపి నేతల అరెస్ట్ తీవ్ర సంచనం సృష్టించింది.

## రష్యాలో తిరుగుబాటు

≫ బలగాలను అందించడంలేదని, పైగా క్షిపణి దాడులకుపూనుకో వడంపై వాగ్నార్‌చీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసాడు. దీనితో ఒక్కసారిగా అనూహ్యరీతిలో రష్యాపై దండయాత్రను ప్రారంభించాడు. మిలిటరీ స్థావరాలు ఉన్న రోస్తోవ్ ఆన్‌డాన్ నగరంలోకి ప్రవేశించి మిలిటరీ స్థావరాలను తమ అధీనంలోకి తెచ్చుకున్న వాగ్నార్‌చీఫ్ 62 ఏళ్ల యెవెగెని ప్రిగోజిన్ తాము రష్యా ప్రజలకోసం ప్రాణత్యాగంచేస్తామని ప్రకటించారు. తమసేవలు వాడుకున్న రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తమపైనే దాడులకు పురిగొలిపిందని, తమసేనలు మాస్కోవైపునకు సైతం కదులుతున్నాయని ప్రకటించారు. తమను దేశద్రోహిగా అభివర్ణించడం రష్యా అధ్యక్షుడు చేసిన తప్పు అని పేర్కొంటూ సేనలను మాస్కోవైపు నడిపించడంతో ఇపుడు రష్యాకు సొంతనగరాలను పరిరక్షించుకోవాల్సి న అవసరం ఏర్పడింది. మిలిటరీస్థావరాలు, రోస్తోవ్‌లోని ఏరోడ్రోమ్ మా అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. మిలిటరీ నాయకత్వాన్ని గద్దెదించడమే తన లక్ష్యం అంటూ ప్రిగోజిన్ తెలిపాడు. రష్యా దక్షిణప్రాంత నగరం వోరోనెజ్‌లోని ఇంధన డిపో దగ్ధంచేసినట్లు మేయర్ వెల్లడించారు. వాగ్నార్ తిరుగుబాటుదారులే ఈ దుశ్చర్యకుపాల్పడినట్లు తెలిపాడు. రక్షణమంత్రిత్వశాఖ అలసత్వం వల్లనే తమకు సరైన సమయంలో ఆయుధాలు, ఇతర యుద్ధ సామగ్రి అందలేదని, అందువల్లనే వేల సంఖ్యలో సైనికులను కోల్పోయామని, మరింత నష్టం కలుగకుండా ఉండేందుకే తాము ఉక్రెయిన్‌నుంచి ఉపసంహరిస్తామని ఒకదశలో పుతిన్‌ను కూడా హెచ్చరించారు. తిరుగుబాటు నేతపై రష్యా ఎఫ్ఎస్‌బి సెక్యూరిటీ ప్రిగోజిన్‌ను పౌరయుద్ధాన్ని రెచ్చగొడుతున్నాడని, విద్రోహక చర్యలకింద కేసునమోదుచేసి వెంటనే ఆతడిని అరెస్టుచేయాలని ఆదేశాలు జారీచేసింది. మరోవైపు రష్యా రక్షణ దళాలు కూడాప్రిగోజిన్ మాటలు పట్టించుకోవద్దని, వాగ్నార్ విధులు కొనసాగించాలని ప్రోత్సహిస్తోంది. వారి భద్రతకు మాదే హామీ అని చెపుతోంది. గడచిన 16 నెలలుగా ఉక్రెయిన్‌పై నిర్వహించిన రష్యా దండయాత్రలో వాగ్నార్ కీలకపాత్రపోషించింది. అనేక నగరాలను స్వాధీనంచేసుకోవడంలో రష్యాసేనలకు సహకరించింది. మొత్తం 25వేలమంది ఉన్నామని, మరో 25 వేలమందివరకూ పోరాటంచేస్తారని, అందరూ కూడా అవసరమైతే రష్యాప్రజలకోసం చనిపోతామంటూ టెలిగ్రామ్ సందేశం ఇచ్చాడు. ఉక్రెయిన్‌లోని తమసేనలపై నిర్వహించిన క్షిపణి దాడులవల్ల వందలాదిమందిచనిపోయారన్నారు. పిఎంసి వాగ్నార్ కమాండర్ల మండలి వెంటనే రష్యా సైనికమండలిని రద్దుచేయాలని నిర్ణయించి వెంటనే తిరుగుబాటుకు దిగుతున్నట్లుప్రకటించింది. ఈ అరాచరకానికి ఒక ముగింపు పలకాలని చెపుతున్నారు. రోస్తోవ్‌నగరాన్ని స్వాధీనంచేసుకున్న వాగ్నార్‌సేనలు ఇపుడు మాస్కోవైపు దూకుడుగా పోతున్నాయి. పరిస్థితిని గమనించిన రష్యాసేనలు రంగంలోకి దిగాయి. వీధుల్లో సైనిక వాహనాలు గస్తీతిరుగుతున్నాయి. అవసరమైతే బాంబులువేసి అయినా వాగ్నార్‌ను దారికితీసుకురావాలని రష్యా చూస్తోంది. సాయుదతిరుగుబాటుకు కుట్రపన్నారన్న అభియోగంపై ప్రిగోజిన్‌పై కేసునమోదుచేసి అరెస్టుకు ఆదేశాలు జారీచేసారు. ప్రస్తుతం రష్యాలోజరుగుతున్న పరిస్థితులపై నాటో దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాలు నిశితంగాపరిశీలిస్తున్నాయి.




## డాక్టర్ చలపతిరావుకు జాతీయ అవార్డు

**అంబాజీపేట,జూన్ 24, ప్రభాతవార్త** కొబ్బరి పంటనాశించిన తెల్లదోమ (రూగోస్ వైట్ ఫ్లై) నియంత్రణపై సమర్పించిన జీవ నియంత్రణ పరిశోధనా వ్యాసానికి కీటక విభాగ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావుకు జాతీయ అవార్డు లభించింది.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధనా కేంద్రంలో కీటక విభాగ సీనియర్ శాస్త్రవేత్తగా ఎన్నో పరిశోధనలు చేసారని కేంద్రం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు తెలిపారు.ఈ నెల 22,23,24 తేదీలలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ ఆద్వర్యంలో బెంగుళూరులోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్‌స్‌లో జరిగిన జాతీయ సమావేశంలో డాక్టర్ చలపతిరావు పాల్గొన్నారని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.ఈ అవార్డును ఐఎస్ఎస్ఈ అధ్యక్షులు డాక్టర్ ఇ.ఎస్.గౌతమ్,యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.సురేషాల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారని శ్రీనివాసులు తెలిపారు.

## న్యూఢిల్లీలో జాతీయస్థాయిలో విజయఘంకా మోగించిన జగ్గయ్యపేట స్విమ్మర్లకు ఘన సన్మానం



**జగ్గయ్యపేట, జూన్ 24, ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు విజయఢంకా మోగించి జగ్గయ్యపేట ఖ్యాతిని విస్తరింపజేయటం అద్భుతమని, ఈక్రీడాకారుల స్ఫూర్తి విశ్వవ్యాప్తం అవుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో శనివారం జరిగిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా విప్ ఉదయభాను, ఆత్మీయ అతిథిగా చైర్మన్ రాఘవేంద్ర పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో స్విమ్మర్లు 8 మంది పురుషులు, 7గురు మహిళలు, 5గురు బాలురు, ఇరువురు బాలికలు మొత్తం 22 మంది పాల్గొని మొత్తం 59 పతకాలు సాధించారు. 36 స్వర్ణపతకాలు, 19 రజిత పతకాలు, 4 కాంశ్య పతకాలతో అత్యధిక పతకాలు సాధించిన బృందంగా రికార్డు సృష్టించారు. ఈసందర్భంగా విజేతలను ఉదయభాను, రాఘవేంద్ర పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీలను ప్రత్యేకంగా అభినందించారు. ఉదయభాను మాట్లాడుతూ జాతీయ స్థాయిలోనే కాకుండా గత ఏడాది నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఈతల పోటీల్లో కూడా పాల్గొని పతకాలు సాధించటం జగ్గయ్యపేట ప్రాంతవాసులకు గర్వకారణమన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో అతి త్వరలో స్విమ్మింగ్‌పూల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు విప్ ఉదయభాను ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర వెల్లడించారు. స్విమ్మింగ్‌పూల్‌కు నీటిని అందించే బోరు పంపును ఏర్పాటు చేస్తున్నామన్నారు. నీటి సౌలభ్యంలోని లోపం వలననే ప్రారంభించిన అనంతరం వినియోగంలో జాప్యం వాటిల్లిందని, ఈసమస్య కూడా అతి శీఘ్నంగా పరిష్కరిస్తున్నామని అన్నారు.

# డి.యన్.ఆర్ కళాశాల విద్యార్ధులకు ప్రాంగణ ఎంపికలు




భీమవరం జూన్ 24 ప్రభాతవార్త :డి.యన్.ఆర్ కళాశాలలో జరిగన ప్రాంగణ ఎంపకలలో డి.యన్.ఆర్ కళాశాల విద్యార్ధులు 20 మందికి జస్ట్ డయల్ , క్యాప్ జెమిని అనే సంస్ధలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయి అని కళాశాల వైస్ ప్రెసిడెంట్ శ్రీ గోకరాజు పాండురంగరాజు తెలియజేసారు. కళాశాలలో ప్రతీ సంత్సరం క్రమ పద్దతిలో అనేక పర్యాయాలు ప్రాంగణ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తు డి.యన్.ఆర్ కళాశాలో చదివిన విద్యార్ధులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) మాట్లాడుతూ డి.యన్.ఆర్ కళాశాలలో విద్యార్ధులకు కేవలం నాణ్యమైన విద్యను అందించుటే కాకుండు తగు రీతిన ప్రత్యేక తర్ఫీదు, శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.యస్.శాంత కుమారి మాట్లాడుతూ విద్యార్ధులకు ఉద్యోగ అవకాశాలు కల్పించంలో యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. పాలకవర్గ సభ్యులు శ్రీ పి.రామకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగాలకు ఎంపిక కాబడిన విద్యార్ధులకు ఆయా సంస్ధలలో ఫైన్సాన్సియల్ అకౌంటింగ్, కష్టమర్ రిలేషన్, మార్కెటింగ్ మొదలగు విభాగాలలో సంవత్సరానికి రూ.2.80 లక్షలు పైబడి ప్యాకేజ్ తో నియమించబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.జి. కోర్సెస్ డైరెక్టర్ డా.ఎ..కృష్ణమోహన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్.జె.సోమరాజు, కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ యమ్.డి.శిరాజ్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శ్రీ పి.శిరీష్ కుమార్, యమ్.బి.ఎ విభాగాధిపతి డా.శ్రీదర్, అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## శాశ్విత లో అదాలత్ ద్వారా పలు సేవలు



ఏలూరు కలెక్టరేట్ ప్రభాతవార్త : న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజిత న్యాయ సేవలు శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ శ్రీమతి ఏ మేరీ గ్రేస్ కుమారి వివిధ ప్రభుత్వ అధికారులతో శనివారం న్యాయ సేవాధికారి సంస్థ భవనంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శాశ్వత లోక్ అదాలత్ నందు రవాణా, పోస్టల్, ఇన్సూరెన్స్, వైద్య, విద్య, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ ఎన్ఆర్ఈజీఎస్, హౌసింగ్ రియల్ ఎస్టేట్, మరియు పారిశుద్ధ్యం మొదలైన సేవలలో లోపం జరిగినప్పుడు ఈ శాశ్వత లోక్ అదాలత్ నందు దరఖాస్తు చేసుకోవచ్చని అలాగే ఈ శాశ్వత లోక్ అదాలత్ నందు అన్ని సేవలు ఉచితంగా అందించబడునని, కావున సంబంధిత అధికారులు ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్ఆర్ఈజీఎస్, టెలికం, డి ఎం అండ్ హెచ్ ఓ, ఎలక్ట్రిసిటీ, ఏపీఎస్ఆర్టీసీ మరియు కెనరా బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## యధావిధి స్పందన కార్యక్రమం

ఏలూరు, కలెక్టరేట్ ప్రభాతవార్త : ఏలూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని గోదావరి సమావేశ మందిరంలో జూన్ 26వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 'స్పందన' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం జూన్ 26వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా నిర్వహించబడుతుందన్నారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు తప్పనిసరిగా ధరించి సామాజిక దూరం పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జల జీవన్ మిషన్ పనులు లక్ష్యం మేరకు పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

ఏలూరు/జూన్ 24 :జల జీవన మిషన్ కార్యక్రమం కింద మంజూరైన పనులను లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు .శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జలజీవన్ మిషన్, సత్యసాయి త్రాగునీరు ప్రాజెక్టు 2023-24 సంవత్సరములకు సంబంధించిన పనులు పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని కొల్లేరు ప్రాంత వాసులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి, ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందుబాటులో తెచ్చే లక్ష్యంతో అమలవుతున్న జలజీవన్ మిషన్ పనుల లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. సత్యసాయి వాటర్ సప్లై బోర్డు ద్వారా జిల్లాలో 11 మండలాల్లో గోదావరి నీటిని అందజేయడానికి చేపట్టిన పైపులైన్ మరమ్మతుల పనుల పురోగతిపై చర్చించడం జరిగింది . జిల్లాలో ఇంటి కుళాయి కలెక్షన్ కింద 4 లక్షల 79 వేల889 కలెక్షన్స్ ఉన్నాయని వీటిలో 3 లక్షల 98 వేల405 కలెక్షన్లు మార్చి 23 నాటికి పూర్తి చేసినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ వివరించారు. జలజీవన్ మిషన్ కింద 2526 పనులు కు గాను 597.14 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో వివిధ క్యాటగిరిలో మొత్తం 2070 పనులకు గాను 571 పనులు పూర్తి చేసినట్లు 522 పనులు ప్రగతిలో ఉన్నట్లు 977 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో విలేజ్ వాటర్ శానిటేషన్ కమిటీ ఇంకా ఉత్తేజంగా



పని చేయాలని సంబంధిత డ్వాక్రా , అంగన్వాడీ, మెడికల్ సిబ్బంది పాల్గొని గ్రామ స్థాయిలో నీటి సరఫరా మరియు శానిటేషన్ కు సంబంధించిన వి, డబ్ల్యూ ఎస్, సి కమిటీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. సంబంధిత శాఖాధికారులు పర్యవేక్షించాలి అన్నారు. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా ఉద్యానవన శాఖ , వ్యవసాయ శాఖ , సోషల్ ఫారెస్ట్, డిపిఓ,లు మొక్కలు నాటే కార్యక్రమం ప్రణాళికను రూపొందించి నివేదికని పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రవీంద్రనాథ్ థామస్ , ఆర్ డి బి ఎస్ ఎస్ సి సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి విజయరాజు, డ్రామా పిడి రాము, ఏపీ ట్రాన్స్కో ఎస్సీ సాల్మన్ రాజు, ఐసిడిఎస్ పిడి పద్మావతి ఆశ పంచాయతీరాజ్ ఎస్సీ చంద్రభాస్కర్ రెడ్డి, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పవన్ 25న జిల్లాకు 26న నర్సాపురంలో బహిరంగ సభ

### నరసాపురంలో పోటెత్తిన ఫ్లెక్సీలు - ఎటు చూసినా పవన్ బొమ్మలే షెడ్యూల్ విడుదల చేసిన నాయకర్



ప్రభాతవార్త నరసాపురం : ఈ నెల 25, 26 తేదీలలో జరగబోయే వారాహి విజయ యాత్రలో భాగంగా నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ ఇంచార్జి సభ్యులు మరియు రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ ఛైర్మెన్ బొమ్మిడి నాయకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు చించినాడ వద్దకు వారాహిలో రాబోయే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులకు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికి బైక్ ర్యాలీలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గానికి ఆహ్వానించాలని పిలుపునిచ్చారు. 26వ తేదీ ఉదయం నియోజకవర్గంలో పలు వర్గాల నేతలతో పవన్ కళ్యాణ భేటీ అవుతారని తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు నరసాపురం స్టీమర్ రోడ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు మరియు నియోజకవర్గ సమస్యలపై జనసేన పార్టీ తరపున గళం వినిపించనున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులకు, వీర మహిళలు, నరసాపురం నియోజకవర్గ ప్రజలు అందరూ భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులకు, వీర మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు భాగస్వామ్యం కావాలి.

## మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యులు ఆళ్ల నాని.

ఏలూరు/ కలెక్టరేట్ ప్రభాతవార్త : జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంలో నగర కార్పొరేటర్లు భాగస్వామ్యులు కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు ఆళ్ల నాని తెలిపారు. శనివారం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏలూరు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం మాజీ ఉప ముఖ్యమంత్రి, శాసనసభ్యులు ఆళ్ళ నాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుండి ప్రతి కార్పొరేషన్ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనిలో స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, వార్డు సచివాలయాల సిబ్బంది, పాల్గొంటారని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా అత్యంత పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలనే ప్రధాన ఉద్దేశంతో ప్రజలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరో చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇంకనూ ఎవరైనా అర్హత





కలిగిన వారికి సంక్షేమ పథకాలు అందక పోయినట్లయితే , జగనన్న సురక్ష పథకం ద్వారా గుర్తించి వారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం అమలులో భాగంగా ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకు నగర కార్పొరేటర్ పరిధిలోని వాలంటరీలు, సచివాలయాలు సిబ్బంది, ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి పథకాలు అందించేలాగా నివేదికలు తయారు చేస్తారని తెలిపారు. దీనితో పాటు 11 సేవలకు సంబంధించి నసర్టిఫికెట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు . ఈ పథకానికి సంబంధించి కార్పొరేటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండటానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని శాసనసభ్యులు తెలిపారు. జగన్ సురక్ష కార్యక్రమానికి వాలంటరీలు, సచివాలయాలు అధికారులతో, పాటు కార్పొరేటర్లు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసనసభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుదీర్ బాబు గుడిదేశీ శ్రీనివాసరావు, ఏం సి చైర్మన్ ఎన్ చిరంజీవులు, కార్పొరేషన్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, సాయి అకాడమీ చైర్మన్ బి ., ఎమ్మార్పీ బలరాం, బద్దాని శ్రీనివాస్, ఏలూరు నగర కార్పోరేషన్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## 11 సర్వీసులకు ఫీజు లేకుండా సేవలు ప్రజలకు ఇది మంచి తరుణం

## ముదునూరి ప్రసాదరాజు

ప్రభాత వార్త నరసాపురం : జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలి...రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం స్థానిక శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష విధివిధానాలపై రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్స్ జారీ చేసే విషయంలో అధికారులు అలసత్వం



వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు అందించాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే 11 సర్వీస్ లకు ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా సర్టిఫికెట్స్ జారీ చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. నరసాపురం మొగల్తూరు మండలాల స్మశాన వాటిక లకు సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగా ఇళ్ళ స్థలాలను దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజుల కాలవ్యవధి లోపు ఇళ్ళ పట్టాలను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు జి అనితా కుమారి, సయ్యద్ మౌలానా ఫజిల్, డిప్యూటీ తహసిల్దార్ దేవి . తదితరులు పాల్గొన్నారు

## జగనన్న సురక్ష పథకాన్ని విజయవంతం చేయాలి

## - పోలవరం ఎమ్మెల్యే బాలరాజు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. శనివారం బుట్టాయగూడెం మండలం కేఆర్.పురం ఐటీడీఏ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధ/లతో జగనన్న సురక్ష పథకం అమలుపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ పీవో జీవీవీ.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో అర్హులైన ఎవరికైనా అందకపోతే వారిని గుర్తించి నూరు శాతం అందించాలన్నారు. సురక్ష కార్యక్రమంలో ప్రధానంగా గుర్తించి పూర్తి చేయవలసిన అంశాలను వివరించారు. త్వరలోనే ఐటీడీఏ పాలకవర్గ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరగనుందన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలకు తరలివెళ్ళిన ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కొందరికి కుల ధృవీకరణ పత్రాలు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నారని, వారికి కుల ధృవీకరణ పత్రాలు అందించడంలో సహకరించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సెల్ టవర్లు సక్రమంగా లేదన్న విషయాన్ని గుర్తించామని, ఆ ప్రాంతాలన్నింటికి సెల్ టవర్లు వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. గృహసారథులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొనవలసి ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా



పద్మశ్రీ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి వెళ్ళి వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణి మాట్లాడుతూ సురక్ష కార్యక్రమం విజయవంతం చేయడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఓటర్ల జాబితా పరిశీలన సమగ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ఐటీడీఏ పీవో సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో జగనన్న సురక్ష పథకం విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీవోలు వేణుగోపాలరెడ్డి, పలువురు తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ ఏడీఏ బుజ్జిబాబు, జంగారెడ్డిగూడెం ఎలక్ట్రికల్ ఈఈ పి.రాధాకృష్ణ , ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు....



భీమవరం జూన్ 24 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కచ్చితంగా కష్టపడి పని చేయాల్సిందేనని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం భీమవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఆర్ అండ్ బి శాఖ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ అధికారుల పనితీరు సక్రమంగా లేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం శాఖా పరంగా జరుగుతున్న పనులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందులో భాగంగానే ఆర్ అండ్ బి శాఖ నుండి కూడా పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరిగిందని, ఆ నిధులతో రోడ్లపనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కొన్నిచోట్ల మరమ్మతులు చేయడంతో పాటుగా మరికొన్ని చోట్ల కొత్త రోడ్లు వేయడం కూడా జరిగిందని, జరుగుతుందని కూడా అన్నారు. అయితే అధికారులు పనులను వేగవంతం చేయడంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఒక ప్రక్క ఆర్ అండ్ బి శాఖ నిధులతో, మరోపక్క పంచాయతీరాజ్ శాఖ నిధులతో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు రోడ్లను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల పాటు కరోనా తీవ్ర ప్రభావం చూపడంతో సకాలంలో పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అయితే కరోనా తర్వాత రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేశామని స్పష్టం చేశారు. అభివృద్ధి అంటే వైసీపీ ప్రభుత్వమేనని, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని, ఈ హామీలలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో, పట్టణంలో సిసి రోడ్లను నిర్మించామని, ప్రస్తుతం మరిన్ని రోడ్లను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వెల్లడించారు. అభివృద్ధి పనులు పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి అటు ప్రజల్లోనూ, ఇటు ప్రభుత్వంలోనూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ లోకేశ్వరరావు, డిఇ రమణ,జేఇ మూర్తి లు పాల్గొన్నారు.

## ముద్రగడతో చర్చకు సిద్ధం



**నిడమర్రు, జూన్ 24, ప్రభాతవార్త** : కాపు ఉద్యమ నాయకుడని చెప్పుకుని తిరిగే ముద్రగడ పద్మనాభంతో చర్చకు తమ నాయకుడే అవసరం లేదని, తాను చర్చకు సిద్ధమని వీరమహిళ అంబటి మాధవి సవాల్ విసిరారు. శనివారం ఉంగుటూరులో ఆమె విలేఖర్లతో మాట్లాడారు. ఏమీ ఆశించకుండా తమ నాయకుడి కోసం ప్రాణాలిచ్చే వారు జనసైనికులని పేర్కొన్నారు. నీలాగా ఉప్మాకు అమ్ముడుపోయు వ్యక్తులు కాదన్నారు. కాపు ఉద్యమం ద్వారా రాజకీయంగా లాభపడి నేడు రెడ్ల కోసం పాటుపడుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాపులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లోనూ రాణించాలి...

### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్.




భీమవరం జూన్ 24 ప్రభాతవార్త :ప్రతి విద్యార్థి అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని డాక్టర్ సి ఎస్ ఎన్ కాలేజీలో ఫార్మసీ మూడో ఏడాది చదువుతున్న విద్యార్థులు టి శ్యాముల్,ఎన్ రాములు ఈనెల 22వ తేదీన గుంటూరులో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నిర్వహించిన క్విజ్ పోటీలలో తృతీయ బహుమతిని, 50 వేలు నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఈ విద్యార్థులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా నాలెడ్జ్ పెంచుకునేందుకు ఇటువంటి క్విజ్ పోటీలలో పాల్గొనాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్మెంట్ కూడా ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ భాష పై కూడా పట్టు సాధించాలని, ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబర్చడానికి విద్యార్థులకు ఇంగ్లీష్ చాలా అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ పెమ్మాడి రఘువీర వర్మ, వైస్ ప్రిన్సిపల్ కే దుర్గాప్రసాద్, గెద్దం భాస్కరరావు లు పాల్గొన్నారు.

## రాష్ట్ర హెూమ్ శాఖామాత్యులు తానేటి వనితకు జన్మదిన శుభాకాంక్షలు
## తెలిపిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీడ్ క్యాంప్ డైరెక్టర్ సొంగా సందీప్



లింగ పాలెం ప్రభాతవార్త జూన్ 24... రాష్ట్ర హెూమ్ శాఖా మాత్యులు శ్రీమతి తానేటి వనితా కొవ్వూరు క్యాంపు కార్యాలయం లో తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ . ఈ సందర్భంగా అగ్గిపుల్ల పై సీఎం జగన్ చిత్రపటాన్ని చెక్కిన ప్రతిబింబాన్ని బహుకరించిన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు మేతర సురేష్ . వీరితో పాటు లింగపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముళ్ళపూడి సుమన్ , సీనియర్ వైసీపీ నాయకులు ఏసురత్నం కనకరాజు ఉన్నారు.

## తిరిగి జగనే సీఎంగా కొనసాగుతారు
### - జెడ్పీ చైర్పర్సన్ పద్మశ్రీ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, మరో 30 ఏళ్ళ పాటు ఆయన రాజ్యం ఉండాలని, ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగాలని మద్ది ఆంజనేయస్వామివారిని వేడుకున్నానని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. శనివారం మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారిని ఆమె కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆమె విలేఖర్లతో మాట్లాడారు. గత నాలుగేళ్ళలో రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి చెంది, ప్రజలకు పలు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఏలూరు జిల్లా వైసీపీ బీసీ సెల్ కన్వీనర్ ఘంటా ప్రసాదరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం రివ్యూ సమావేశం కోసం కేఆర్.పురం ఐటీడీఏకు వెళ్తున్నామన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ వైసీపీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్గా ఘంటా పద్మశ్రీ నియామకం ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గుర్వాయిగూడెం సర్పంచ్ గుబ్బల సత్యవేణి, ఎమ్పీటీసీ కొయ్య రమా, వైసీపీ నాయకులు గోలి ప్రసాదరెడ్డి, గురజాల పార్థసారధి, ఇన్ఛార్జ్ ఎంపీడీవో చుక్కా గోపాలకృష్ణ, కార్యదర్శి జివి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిని దర్శించిన జెడ్పీ చైర్పర్సన్ శ్రీదేవి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారిని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా శ్రీదేవి శనివారం దర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు జరిపించారు. ఆమె వెంట రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్పర్సన్ వందనపు సాయిబాలపద్మ, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, గుర్వాయిగూడెం సర్పంచ్ గుబ్బల సత్యవేని, ఎమ్పీటీసీ కొయ్య రమారెడ్డి తదితరులు ఉన్నారు. కాగా, ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ ఏర్పాట్లనుపర్యవేక్షించారని ఆలయ ధరన్మకర్తల మండలి చైర్పర్సన్ కీసరి సరితా విజయభాస్కర్రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## పోలవరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి




లింగపాలెం( చింతలపూడి) ప్రభాతవార్త జూన్ 24 లవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం పోలవరం ప్రాజెక్ట్ సత్వర నిర్మాణం కొరకు ఈనెల 26వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో పోలవరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య పిలుపునిచ్చారు ఈరోజు సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 12 నుంచి 20వ తేదీ వరకు పోలవరం నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాలలో జీపు జాత జరిగిందని ప్రధానంగా మండలం నీటిగా తీసుకొని అందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందజేసి కాలనీకు తరలించాలని కోరారు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి హామీ మేరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ 10 లక్షల ఇవ్వాలని నిర్వాసిత కుటుంబాలలో అర్హతను బట్టి కుటుంబానికి ఉద్యోగం ఇచ్చి ఉపాధి కల్పించాలన్నారు సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45. 72 మీటర్లుగా నిర్మించాలని కానీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం 41.15 మీటర్లకే నిర్మించడానికి చూస్తున్నాయని దీనివలన నిర్వాసితులు తగ్గుతారని ఇది మొదటి పేజ్ మాత్రమే అని ఈ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని 41.15 మీటర్లు నిర్మించడం వల్ల కరెంటు ఉత్పత్తి అలాగే విశాఖ జిల్లాకి నీటి సౌకర్యం లేకుండా పోతుందని అందుకే 45 .72 మీటర్ల కె పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని ఈనెల 26వ తేదీన పోలవరంలో జరిగే బహిరంగ సభకు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించామని దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## దొంగతనాలు విడనాడండి...గౌరవంగా బతకండి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పాత నేరస్తులు దొంగతనాలు విడనాడి కుటుంబ పోషణకు కష్టపడి పనిచేసి, గౌరవంగా బతకాలని జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ హితవు పలికారు. శనివారం జంగారెడ్డిగూడెం సర్కిల్ పోలీస్ స్టేషన్లో పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో బతకడానికి దొంగతనం ఒక్కటే కాదని, చాలా మార్గాలు ఉన్నాయన్నారు. మారిన తర్వాత ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. క్రైమ్ ఏఎస్సై నందూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో విశేష పూజలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. అన్నప్రసాద దాతలుగా ఒంగోలుకు చెందిన మండవ రవి, రాజరాజేశ్వరి దంపతులు వ్యవహరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## పంచాయతీ నిధులను తిరిగి జమ చేయాలి




**నిడమర్రు, జూన్ 24, ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న 14, 15వ ఆర్థిక సంఘం నిధులను తిరిగి పంచాయతీలకు జమ చేసి, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ నారపల్లి రమణారావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని బువ్వనపల్లి సీపీఎం పార్టీ కార్యాలయంలో కోనా శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళ కాలంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. అంతర్గత రోడ్లు, మురుగు వెళ్లే డ్రెయినేజీలు, మంచినీరు, కుళాయిలు, చెత్త డంపింగ్ సమస్యలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వం వాడుకున్న గ్రామ ప్రణాళిక నిధులను గ్రామ పంచాయతీలకు జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన్, కంచం వరప్రసాద్, లావేటి చంద్రరావు, ప్రగడ మణికంఠ, మింది బాబు, రాజు, పిల్లా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్జీనియా పొగాకు అ'ధర'హెూ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు వేలం ప్రక్రియలో శనివారం అత్యధిక ధర నమోదైంది. ఈ ఏడది మార్చి 22వ తేదిన జిల్లాలోని జంగారెడ్డిగూడెం 1,2, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి పొగాకు వేలం కేంద్రాల్లో మార్చి 23న పొగాకు వేలాన్ని టుబాకో బోర్డు ప్రారంభించింది. నేటికి వేలం ప్రారంభమై 69వ రోజు శనివారం జరిగిన వేలంలో కిలోకు జంగారెడ్డిగూడెంలోని రెండవ వేలం కేంద్రంలో రూ. 288లు ధర వచ్చి రికార్డు సృష్టించింది. ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు ప్రారంభించిన గత ఐదు దశాబ్దాలలో ఇంతటి గరిష్ట ధర రావడంతో రైతాంగం ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతున్నారు. గత ఏడాది అత్యధిక ధర రూ. 245లు పలుకగా, ఈ నెల 15న రూ. 250లు దాటింది. ఆ రోజు నుంచి రోజు రోజుకు ధర పెరుగుతూ కిలో రూ. 288లకు చేరుకుంది. ఇదే విధంగా పొగాకు కొనుగోళ్లు జరిగితే ఈ నెలాఖరుకు కిలో రూ. 300లు దాటినా ఆశ్చర్యపోనవసరం లేదని రైతులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, సగటు ధర కూడా ఎన్నడూ లేని విధంగా వేగంగా పెరుగుతూ ఉండటంతో ఈ ఏడాది రైతులు నష్టాలు నుంచి గట్టెక్కి కోలుకోగలరని జంగారెడ్డిగూడెం వర్జీనియా పొగాకు రైతుసంఘం అధ్యక్షుడు పరిమి రాంబాబు ప్రభాతవార్తకు తెలిపారు.

## మాగంటి బాబును పరామర్శించిన టీడీపీ నాయకులు



**నిడమర్రు, జూన్ 24, ప్రభాతవార్త** : ఏలూరు మాజీ ఎం.పీ మాగంటి బాబును నిడమర్రు మ ండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లోనూ, ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నిడమర్రు మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి, తెలుగు రైతు అధ్యక్షుడు సత్తినీడి నాని, ఏలూరు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంబంగి రంగారావు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి మహ్మద్, గఫర్ ఖాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి రూ.200కోట్లు మంజూరు - ఎమ్మెల్యే ఎలీజా



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రూ. 200 కోట్లు మంజూరు చేశారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చింతలపూడి నియోజకవర్గ స్థాయిలో పదవ తరగతి, ఇంటర్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులను అంజదేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ త్వరలోనే డిజిటల్ క్లాసులు ప్రారంభించనున్నామని తెలిపారు. గత 25 ఏళ్లలో చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ వాల్ లేకపోతే తాను నిధులు మంజూరు చేయించి, కాంపౌండ్ వాల్ కల్పించామన్నారు. ఆరు నెలల్లో చింతలపూడిలో ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణాలు పూర్తయి, త్వరలోనే సీఎం జగన్తో ప్రారంభింపజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో జగన్ సీఎం అయ్యాక అభివృద్ధి పథంలో వ్యవసాయ రంగంలో ఎంతగానో అభివృద్ధి చెందిందో వివరించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జంగారెడ్డిగూడెంకు పదవ తరగతిలో బహుమతులు రాకపోవడం విచారకరమన్నారు. విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ రీజియన్ చైర్పర్సన్ వందనపు సాయిబాలపద్మ మాట్లాడుతూ గతంలో ఏ ఎమ్మెల్యే ఇన్నిసార్లు హైస్కూలుకు రాలేదన్నారు. సభలో మున్సిపల్ వైస్చైర్మన్లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి వీరాంజనేయులు, ఎంఈవో బుద్దుల రాముడు, సీఎస్డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వరరావు,ఈ మని శశికుమార్ ప్రసంగించారు. సమావేశంలో తహసీల్దార్ స్లీవ జోజి, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షుల పీపీఎన్.చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, తిరుమలాపురం ఎమ్పీటీసీ వేముల రత్నకుమారి, పడమటి గిరిబాబు, కౌన్సిలర్లు దొంతు మాధవ్, ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, గురజాల పార్థసారధి, బత్తిన చిన్న, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఎంఈవోలు పాల్గొన్నారు.

## జానాంపేటలో జగనన్న సురక్ష ప్రారంభం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త** : పెదవేగి మండలం జానాంపేట, విజయరాయి-2 సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమైంది. విజయరాయి-2 సచివాలయానికి ఎంపీడీవో జి.ఆర్.మనోజ్, జానాంపేటకు తహసీల్దార్ ఎన్.నాగరాజు టీమ్ లీడర్లుగా వ్యవహరించారు. ఇంటింటికి తిరిగి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

## నిడదవోలులో బంగారు కొండ కిట్లు పంపిణీ



నిడదవోలు జూన్ 24 ప్రభాతవార్త :నిడదవోలు పట్టణం ఒకటో వార్డు బాలాజీ నగర్ల లో నందు పోషకాహార లేమితో ఉన్న చిన్నారులకు బంగారు కొండ కిట్ లను కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాలకు చిరునామాగా మారారని చిన్నారులు ఆరోగ్యాన్ని సైతం ఆయన పరిశీలించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు చిన్నారులు ఈ గిట్లను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డ్ కౌన్సిలర్ ఆకులు ముకుందం ఆర్.ఐ వెంకటేశ్వరరావు సచివాలయం అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీ లక్ష్మణరావు, వెల్ఫేర్ సెక్రెటరీ వి శంకరం, మహిళా పోలీస్ పి ఉదయ అనుష, అంగన్వాడి టీచర్ షేక్ జరీనా బేగం, మరియు వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండల సోషల్ మీడియా కవురు సత్యనారాయణ ను అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్



మొగల్తూరు జూన్ 24 ప్రభాతవార్త : మొగల్తూరు మండల వైయస్సార్ సోషల్ మీడియా ఇన్ఛార్జిగా కాళీపట్నం గ్రామానికి చెందిన కౌరు సత్యనారాయణ ను రాష్ట్ర పార్టీ అధిష్టాన వర్గం నియమించింది సత్యనారాయణను శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు శాలువా కప్పి పూల బొకే అందించి అభినందించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రీ ఏసుబాబు, మొగల్తూరు జడ్పిటిసి తిరుమ నీ బాబ్జి, ఎంపీపీ అందే సూర్యావతి భుజంగరావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, కవురు సీతామాలక్ష్మి సుబ్రహ్మణ్యం, కాళీపట్నం పడమర గ్రామ సర్పంచ్ కవురు సావిత్రి ఆదినారాయణ, కాళీపట్నం బ్యాంక్ అధ్యక్షులు దొంగ నాగ ముని, కాళీపట్నం పడమర గ్రామ వైకాపా అధ్యక్షులు జక్కం శెట్టి ఏడుకొండలు, తదితరులు అభినందించారు.

## నేడు విజయదుర్గమ్మ ఆలయంలో పంచామృతాలతో అభిషేకం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త** : జంగారెడ్డిగూడెంలోని విజయదుర్గమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటలకు పంచామృతాలు, జలాలతో అభిషేకం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటి చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. అలాగే, 29న విజయదుర్గమ్మ వారు శాకాంబరిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. కాగా, ఆలయానికి కంచర్ల బాలకృష్ణ - శైలజ దంపతులు రూ. 65వేలు విలువైన స్టీలు గేటును బహూకరించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటి సభ్యులు సత్కరించారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసం హరించి సర్దుబాటుచేయాలి



భీమవరం జూన్ 24 భీమవరం.: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించాలని, సర్దుబాటు చార్జీలు విధానం రద్దు కావాలని, ట్రూ ఆఫ్ చార్జీలు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదని వామపక్షాల సదస్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది శనివారం నాడు భీమవరం ప్యాడ్ అండ్ రైస్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో సిపిఎం పట్టణ కార్యదర్శి బి వాసుదేవరావు ,సిపిఐ పట్టణ కార్యదర్శి సిహెచ్ రంగారావు ఫార్వర్డ్ బ్లాక్ పట్న కార్యదర్శి డి శ్రీనివాసరాజు అధ్యక్షతన సదస్సు జరిగింది ఈ సదస్సులో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జేఎన్వి గోపాలన్ సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంకా కృష్ణమూర్తి మాట్లాడారు కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు దొడ్డుదారిని పెంచడానికి తీవ్రంగా ఖండించారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అప్పుల కోసం కేంద్ర ప్రభుత్వ విధానాల అమలకు దాసోహం అంటుందని అన్నారు జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చి ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ప్రజలపై తీవ్రమైన భారాలు వేశారని అన్నారు విద్యుత్ చార్జీలు పెంపుతో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి దానికి అనుగుణంగా రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు ,చెత్త పన్నులు, ఇంటి పన్నులు పెంచి సామాన్య ప్రజానీకానికి నడ్డి విరిచారని ఆందోళన వ్యక్తం చేశారు జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టో లోవిద్యుత్ చార్జీలు పెంచనని చెప్పి మడం తిప్పిన జగన్ విద్యుత్ చార్జీలు పెంచడం దారుణం అన్నారు.

## బాల్య వివాహాల నివారించండి



కుక్కునూరు, జూన్-24, ప్రభాతవార్త: బాల్య వివాహాల నివారించాలని శనివారం మండలంలోని సీతారమనగరం లో అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిరవహించారు. ఈ సందర్భంగా సూపరవైజర్ రుక్మిణీ, సర్పంచ్ శ్రీదేవి మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహాలు చేయరాదని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు చిన్నా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో అంగవన్వడి కార్యకర్తలు, మంగతాయారు, భవానీ, సరిత, ఆదిలక్ష్మి, వెంకటరమణ, సలోమి, నగస్వరుప గ్రామస్తులు పాల్గొన్నారు.



నరసాపురం చీఫ్ విప్ వారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రగతి సంక్షేమం,గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ లో వివరించిన ఐ ప్యాక్ టీమ్ ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ,నరసాపురం పట్టణ బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. ప్రభాతవార్త నర్సాపురం

## మండల సర్వసభ్య సమావేశం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి

మొగల్తూరు జూన్ 24ప్రభాతవార్త : ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు మొగల్తూరు మండల సర్వసభ్య సమావేశం స్థానిక లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు నిర్వహించారు ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళారీ వ్యవస్థను అరికట్టి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసి ఒక నూతన విధానాన్ని తీసుకొచ్చి ప్రతి రైతుకు వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు అలాగే మంచినీటికి జల జీవన్ మిషన్ పథకం ద్వారా మొగల్తూరు మండలానికి 20 కోట్లు నిధులు ఖర్చు పెడుతున్నామన్నారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లకు అవసరమైన సర్టిఫికెట్స్ జారీ చేసే విషయంలో అధికారులు అలసత్వం వహించకుండా బాధ్యతగా పనిచేయాలన్నారు అలాగే ఆడు నేడు పనులపై ప్రత్యక్షదృష్టి సారించి త్వరిత గతిని పూర్తి చేయాలన్నారు ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉంద్రురు బాబ్జి రాజు, మండల పరిషత్ అధ్యక్షురాలు అందే సూర్యావతి భుజంగరావు, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ జడ్పిటిసి తిరుమని బాపూజీ వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రీ ఏసుబాబు మండల పార్టీ వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామ సర్పంచులు వివిధ ఎంపీటీసీలు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాపాక లో జనసేన కార్యక్రమం

ఇరగవరం , అత్తిలి – ప్రభాత వార్త :ఇరగవరం మండలం రాపాక గ్రామంలో జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. మీడియాతో విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ ఇరగవరం మండలం రాపాక గ్రామంలో సుమారు 2000 మంది జనాభా కలిగిన ఊరు అని ఎన్నో ఏళ్లుగా నరసాపురం కాలువ వంతెన నడకదారి వచ్చే వంతెన తప్ప ఆటోలు కార్లు వెళ్లే విధంగా లేకపోవడం కనీసం ఏదైనా ప్రమాదం జరిగితే అంబులెన్సు, ఫైర్ ఇంజన్ వచ్చే అవకాశం లేని వంతెనని అన్నారు. వైసీపీ ప్రభుత్వం స్పందించి వంతెనను నూతన నిర్మాణం చేయాలని విడివాడ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండలం పార్టీ అధ్యక్షులు ఆకెట్ కాశి రాపాక జనసేన పార్టీ నాయకులు గ్రంధి చరణ్ నందూరి పవన్ కోటిపల్లి నాగేంద్రబాబు సలాది అనిల్ ముత్యాల రాజేష్ బృందావనం పవన్ కళ్యాణ్ తణుకు మండలం అధ్యక్షులు చిక్కాల వేణు, తూర్పు విప్పర్ జనసేన పార్టీ ఉపసర్పంచ్ ఆకుల చిన్న నాగేశ్వరరావు, కే కుములవల్లి పిండి గోవింద్, తణుకు టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంబైన్డ్ సీనియారిటీ జాబితా ప్రకారం డీవైఈవో పోస్టులను భర్తీ చేయాలి

.తణుకు , అత్తిలి – ప్రభాత వార్త : 74 రెవిన్యూ డివిజన్స్ ల్లో ఉ ప విద్యా శాఖాధికారి పోస్టులను కంబైన్డ్ సీనియారిటీ జాబితా ప్రకారం భర్తీ చెయ్యాలని ఫ్యాప్టో కోరుతోందని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ .రాజగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు .ప్రభుత్వ , పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల సంయుక్త జాబితా కు పలు ఆటంకాలు సృష్టించటం తగదని అన్నారు .ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ఒకే మేనేజిమెంట్ వారికీ పోస్టులు కట్టబెడితే అడ్డుకుంటామని తెలిపారు .

## ఈడూరులో 29 న విశేష అభిషేకం

అత్తిలి – ప్రభాత వార్త :బుల్లితిరుపతి గా పేరు పొందిన ఈడూరు గ్రామంలో ఉన్న వరాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 29 వ తేదీ గురువారం రోజు ఉదయం7గం.ల నుంచితొలిఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకుని విశేష అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు తెలిపారు . రెండు వందల లీటర్ల ఆవుపాలతో సంపూర్ణ గోక్షీరాభిషేకం, 7లీటర్ల పెరుగు, 7కేజీల నెయ్యి, 7 కేజీల తేనె, 7 కేజీల పంచదార, 7కేజీల పసుపు, 7కేజీల కుంకుమ, 7కేజీల అష్టగంధం, 7 కేజీల వట్టివేళ్ళు, 7రకాల పళ్ళ రసాలు ,7 రకాల చూర్ణాలు, వివిధ రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో విశేష అభిషేకం మహద్భుతంగా నిర్వహించబడుతుందని చెప్పారు. భక్తులెల్లరు విచ్చేసి స్వామివారికి జరిగేటటువంటి మహాభిషేక కార్యక్రమాన్ని తిలకించి స్వామి వారి పరిపూర్ణమైన ఆశీస్సులు పొందాలని కోరారు.

## బాల్య వివాహాలను అరికట్టండి

.అత్తిలి – ప్రభాత వార్త : బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు పి .మహాలక్ష్మి అన్నారు .ఆరవల్లి ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాలపై అంగన్వాడీ కార్యకర్తలచే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు .18 ఏళ్ళు నిండకుండా బాలికలకు వివాహాలు చేయరాదని అన్నారు .ప్రధానోపాధ్యాయురాలు వి .అనంత లక్ష్మి మహిళా సంరక్షణ అధికారి లక్ష్మి కుమారి , అంగన్వాడీ కార్యకర్త ఉంద్రాజవరపు రాణి , ఎల్ .ఎన్ .కుమారి సంధి విజయ తదితరులు పాల్గొన్నారు

## శాకంబరిగా యల్లారమ్మ

తణుకు , అత్తిలి – ప్రభాత వార్త : మండపాక గ్రామంలో గల యల్లారమ్మ అమ్మవారిని ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాఖంబరిగా అలంకరించారు .భక్తులు దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో మండల వైసీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు ట్రస్ట్ బోర్డు చైర్మన్ పెండ్యాల మణికంఠ సభ్యులు పరిమి శివ సాయి ప్రసాద్ , బలుసు వెంకట లక్ష్మి ,, కార్యనిర్వహణాధికారి ఎంవి .రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నను ఆదుకునేందుకు చంద్రన్న రావాలి
### ఇన్చార్జి రామరాజు



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : నర్సాపురం మండలం ఎల్బీచర్ల గ్రామంలో పంట మునిగింది పరిహారం ఇవ్వండి కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపురం పండించిన ధాన్యాన్ని కి తగ్గ పరిహారం ఇవ్వటం లేదని ఈ పరిహారం తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నష్టాన్ని భర్తీ చేస్తామని చంద్రన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ నష్టాన్ని మన ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని తెలిపారు . ఈ సందర్భంగా రైతుల నుండి పలు అప్లికేషన్ స్వీకరించారు .ఈ అప్లికేషన్ స్వీకరించి వారికి మన ప్రభుత్వం వచ్చాక నష్టాన్ని భర్తీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నరసాపురం మండల అధ్యక్షుడు వాతాడ ఉమామహేశ్వరరావు ఎల్బీచర్ల గ్రామ అధ్యక్షులు బైన పాలెం శివశంకర్ జక్కం శ్రీమన్నారాయణ తిరుమల శెట్టి శంకరపు వెంకటేశ్వరరావు నాగేశ్వరరావు వాతాడి నారాయణమూర్తి కటకం శెట్టి పెద్దిరాజు మాగంటి ప్రహ్లాదు తిరుమల శెట్టి సత్యనారాయణ మొగంటి వెంకట సత్యనారాయణ కోనప రెడ్డి నారాయణ రావు కటకం శెట్టి గురవయ్య నాయుడు వాతాడి రాంబాబు కొప్పర్తి రాజు తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి



పోడూరు, జూన్ 24, ప్రభాత వార్త : రైతులు నష్టపోయిన పంటకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని పాలకొల్లు నియోజకవర్గ శాసనసభ్యులు డా. నిమ్మల రామనాయుడు అన్నారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు శనివారం మండలంలోని 8 గ్రామాలలో పంట మునిగింది పరిహారం ఇవ్వండి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టం నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి నష్టపోయిన రైతుల వివరాలను తెలుగుదేశం పార్టీ నాయకులు నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ వేళ ఏ రైతును అడిగిన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక రైతు చెపుతుంటే, నేను కట్టకి 4 కేజీలని అదనంగా, అంటే బస్తాకి 8 నుంచి 10 కేజీలు అదనంగా తుసాను అంటే బస్తాకి 200 రూ.లు, 100 బస్తాలకి సుమారు 20 వేల రూపాయలు కడితే నేను ఎలా బతకాలి, అని రైతు చరిత్రలో ధాన్యం అమ్ముకోవాలంటే మిల్లు ద్వారా ప్రభుత్వానికి ఎదురు డబ్బులు కట్టడం గాని , ఇలా ప్రభుత్వం ఏదైతే దోపిడీ చేస్తూ ఉందన్నారు . నమోదు చేసిన వీటన్నిటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి పరిహారం రైతుకు అందించే వరకు తెలుగుదేశం పార్టీ ఆ రైతుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపి అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గెడ్డం సునీల్ సేవలకు ప్రశంసలు

పోడూరు, జూన్ 24, ప్రభాత వార్త : మండలం లోని వద్దిపర్రు గ్రామం లో సోమవారం డా. బి. ఆర్. అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి గెడ్డం సంజీవరావు వారి సతీమణి దైవకృపా జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు డా.గెడ్డం సునీల్ కుమార్, జాతీయ %హజ% కమిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఏలురు చైతన్య గోదావరి గ్రామిన బ్యాంక్ వారి ఆర్థిక సహకారంతో కంప్యూటర్, ప్రింటర్ స్కానర్ ఇన్వెటెర్, స్టాండ్, 8 బెటరీస్, 15 కుర్చీలు బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలు గ్రామనికి అందించి దళితవాడల యువకులను అభివృద్ధి పథంలో నడిపించాలని అని అన్నారు. నెటికి దళిత వాడల్లో మౌళిక వసతులు కల్పించటం లో మన ఉద్యోగస్తులు పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. ఇలాగే దాతల సహాయసహకారాలు ఉండాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపిటిసి విప్పర్తి శారద చిట్టిబాబు, వైఎస్ఆర్సిపి గ్రామ ఇంచార్జి వడ్లపాటి సురేష్, పార్టీటీ అధ్యక్షులు వడ్లపాటి ఆనంద్ రాజు, సచివాలయ కన్వీనర్ వడ్లపాటి సుధాకర్ , కోరికొండ ప్రసాద్ రావు, వద్దిపర్రు కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు నాయకులు ట్యూషన్ టీచర్లు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తానా అమెరికా , గ్రెస్ ఫౌండేషన్ చే మండపాక లో ఉచిత మెడికల్ , క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు .

తణుకు, అత్తిలి –ప్రభాత వార్త: తణుకునియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తణుకు మండలం మండపాక గ్రామంలో తానా అమెరికా , గ్రేస్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో ఉచితంగా మెడికల్ , క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను నిర్వహించారు. క్యాంపును తణుకు మండల పార్టీ అధ్యక్షులు పీతాని మోహన్ ప్రారంభించారు. మెడికల్ క్యాంప్ లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు,వినికిడి పరీక్షలు,కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీతాని మోహన్ మాట్లాడుతూ తానా అమెరికా, గ్రేస్ ఫౌండేషన్ వారు భాగస్వామ్యంలో తణుకు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. అందులో భాగంగా మండపాక గ్రామంలో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.దాదాపుగా 200 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు రామకృష్ణ, చుండ్రు రామ్మోహనరావు, కాకర్ల చిట్టిబాబు, ఆలపాటి శివరావు, పెండ్యాల ఎల్లపరాజు, పెండ్యాల భాస్కరరావు, పెండ్యాల రామకృష్ణ, పెదబాబు, మారం కోటేశ్వరరావు, మారం దొరయ్య, తెలుగుదేశం పార్టీ మండపాక గ్రామ నాయకులుహాపాల్గొన్నారు.

## ప్రజలకు11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా పొందవచ్చు
### మండల ప్రత్యేకంగా శ్రీనివాస్



గణపవరం జూన్ 24ప్రభాతవార్త: రాష్ట్రంలో జగనన్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని గణపవరం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం గణపవరం మండలం ముప్పర్తిపాడు గ్రామంలో మొదలైన జగనన్న సురక్షిత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా 11 రకాల సర్టిఫికెట్లు ప్రజలు ఉచితంగా పొందే విధంగా తెలిపారు. జూలై 1 తేదీ నుండి 30 రోజులపాటు సచివాలయంలో తహసిల్దార్ ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు టీములుగా ఏర్పడి క్యాంపులు నిర్వహిస్తారని ఆయన అన్నారు. క్యాంపు తేదీ నుండి ఏడు రోజులు ముందు వాలంటీర్లు ఆ గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి వారికి కావలసిన సర్టిఫికెట్లు వివరాలను సేకరించి సమస్య తెలుసుకొని టోకెన్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రీ రాధాలక్ష్మి, తహసిల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, సచివాలయం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల వ్యాపారం చేస్తున్న నారాయణ స్కూలుపై చర్యలు తీసుకోవాలి



భీమవరం జూన్ 25 ప్రభాతవార్త :జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధ నలకు విరుద్ధంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాల అమ్మకాన్ని నిరసిస్తూ భీమవరం నారాయణ స్కూల్ లో బుక్స్ అమ్మకాన్ని ఎస్.ఎఫ్.ఐ నాయకులు శనివారం అడ్డు కుని, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ పట్టణ కార్యదర్శి టి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా బహిరంగంగా పుస్తకాలు అమ్మకం చేస్తున్నారు. వీటిని అడ్డుకుని నిరసన తెలిపి వీటిపై చర్యలు తీసుకోవాలి అన్నారు.ప్రయివేటు విద్యాసంస్థలు ఇష్ట రాజ్యం గా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘింఇస్తున్నాయి అని అన్నారు .ఇప్పటికి అయిన మొద్దు నిద్ర విడి పాఠశాల తనిఖీలు నిర్వహించి.విద్యని వ్యాపారం చేసే ఆగడాలు అరికట్టాలి అని కోరారు.విద్యాహక్కు చట్టాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. సామాన్య విద్యార్థులకు న్యాయం జరిగేలా జిల్లా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులని ఐక్యం చేసి పోరాటం చేస్తామని, దీనికి జిల్లా యంత్రాంగమే భాధ్యత వహించాలని హెచ్చరించారు. జిల్లా ఉప విద్య శాఖ అధికారికి తెలియజేయగా వచ్చి పుస్తకాలు అమ్ముతున్న గదిని పరిశీలించారూ. అనంతరం ఆ గదిని సీజ్ చేసి యాజమాన్యం కి శాఖ పరమైన నోటీస్ లు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు యూ. వినోద్,బి. గణేష్,ఎం.శివ,జి. శ్రీను,టి. చిరంజీవి,కె. నాని తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు పురుగు మందులు బిల్లుల్లేకుండా విక్రయించరాదు.



ఆగిరిపల్లి జూన్ 24ప్రభాతవార్త ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున

ఆగిరిపల్లి మండలంలో ఎరువులు పురుగు మందులు విత్తనములు డీలర్లు కు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ విద్యాసాగర్ మండల వ్యవసాయ అధికారి చెన్నారావు డీలర్లు అందరూ ఈ పాస్ మిషన్ ద్వారా బయోమెట్రిక్ విధానంలోనే ఎరువులు విక్రయించాలని తెలిపారు. డీలర్లు అందరూ అజీకృత డిస్ట్రిబ్యూటర్ల ద్వారా మాత్రమే స్టాకుని పొంది రైతులకు విక్రయించాలని తెలిపారు. ఎరువులు పురుగు మందులు కన్న ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని డీలర్లు స్టాక్ రిజిస్టర్లు నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకేంచాలని రైతులందరూ తాము కొనుగోలు చేసిన ఎరువులను పురుగుమందులను విత్తనములకు డీలర్ వద్ద నుంచి పిల్లలు పొందాలని తెలిపారు పై నిబంధనలు అనుసరించి డీలర్లు అందరూ విక్రయాలు జరపాలని కోరారు.

## ఎన్నారై కాలేజీలో గ్రీన్ టెక్



ఆగిరిపల్లి జూన్ 24 ప్రభాతవార్త :ఆగిరిపల్లి మండలం పోతవరప్పాడు ఎన్ఆర్ఐ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హెల్పింగ్ హాండ్స్ క్లబ్ ఐటీ పార్క్ ఆధ్వర్యంలో విద్యార్థులందరూ కలిసి శనివారం గ్రీన్ టెక్ అనే కార్యక్రమాలు ద్వారా మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ డాక్టర్ వెంకట్రావు మున్సిపల్ నాగ భాస్కర్ మాట్లాడుతూ డిపార్ట్మెంట్ కాలేజీ బాధ్యత అనే పనులతో సత్యమతం అయ్యే సగటు మనిషిని ఉత్తేజపరిచేది ప్రకృతి అని అతని చెట్లు ప్రగతికి మెట్లు అని మొక్కల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ఈ సాంబశివరావు డైరెక్టర్ రోశయ్య లేచి మెంట్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగావతి డాక్టర్ రాజన్న ప్రసాద్ అక్కడ మీకు కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ బాషా హెల్పింగ్ హాండ్స్ క్లబ్ మరియు ఐటీ పార్లర్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ల గోపాల కృష్ణ, అధ్యాపకులుతదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి ఇరువురు పోటీ
### జనరల్ సెక్రెటరీగా ఆర్కే బాబ్జి


నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికలు అధ్యక్ష పదవి మినహా మిగతా పదవులన్నీ కూడా ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్ష పదవికి ఈనెల 30వ తేదీన ఎన్నికలు జరుగుతారు. చల్లా దానయ్య నాయుడు తాను కొండ సంతోషి కుమారి పోటీలో ఉన్నారు .జనరల్ సెక్రటరీకి ఆర్కే బాబ్జి ఉపాధ్యక్ష పదవికి గోపిరెడ్డి మణి జాయింట్ సెక్రటరీ కే చిట్టి పద్మజ లైబ్రరీ సెక్రటరీ నారిన శ్రీనివాసరావు ట్రెజరర్ గా బల్ల శ్రీహరి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా చోడదాసు శ్రీధర్ లేడీ రిప్రజెంటేటివ్ గా కుంచే దుర్గా భవాని ఏకగ్రీవమయ్యా రు. ఎగ్జిక్యూటివ్ సభ్యులు కూడా ఏడుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పి శ్రీనివాస్ ఎన్నికల నిర్వహించారు అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికల విషయం ప్రకటన విడుదల చేశారు.

## కంటి చూపు విషయంలో వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి



గణపవరం జూన్ 24 ప్రభాతవార్త: వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరు కంటి విషయంలో జాగ్రత్తలు పాటించి డాక్టర్ సలహాలు పాటించాలని గణపవరం మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు (సర్పంచ్ సరిపల్లె) చనుమూరి లక్ష్మీ భవాని అన్నారు. శనివారం గణపవరం మండలం సరిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు ప్రోగ్రాం లో భాగంగా వృద్ధులకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించిన వృద్ధులకు 25 మందికి కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యాధికారి ఐ శ్రీనివాస్, సిహెచ్ఓ జె విల్సన్ బాబు ,చనుమూరి శివ ప్రసాద్, బి మౌనిక, ఆశా కార్యకర్తలు ,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకోండి : ఎస్పీ ప్రశాంతి
### – అత్యధిక నేరాలకు పాల్పడిన వారిపై పిడి యాక్ట్ నమోదు



ప్రభాతవార్త–ఏలూరు :జిల్లాలో మాదకద్రవ్యాలు నిరోధానికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు వాటిని సరఫరా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత 6 నెలలుగా (ఎన్డిపియస్) మాదక ద్రవ్యాలు అక్రమ రవాణాపై నమోదు చేసిన కేసులలో ముద్దాయిలపై ప్రత్యేక నిఘా ఉంచి మళ్ళీ ఎవరైనా నేరానికి పాల్పడితే అటువంటి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో రౌడీ షీటర్ ల కదలికలపై గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. శనివారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ డిఎస్పీ, ఇన్స్పెక్టర్ లు, సీఐలు, ఎస్ఐలతో నిర్వహించిన మీడియా కాన్ఫరెన్స్ లో ఎస్పీ ప్రశాంతి మాట్లాడారు. జిల్లాలో (ఎన్డిపియస్) మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా కేసులలో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న కేసులలో ముద్దాయిలను త్వరితగతిన అరెస్టు చేసి చార్జి షీట్ ను కోర్టులో హాజరపరిచి ముద్దాయిలకు శిక్షపడేలాగా కృషి చేయాలన్నారు. పెండింగ్ ట్రయల్ లో ఉన్నటువంటి కేసులలో ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఎన్బిడబ్ల్యులను అమలు చేయాలని, సాక్షులను సకాలంలో కోర్టు ఎదుట హాజరపరిచి సంబంధిత కేసులలో సాక్షులతో సాక్ష్యం చెప్పించి భాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. అదే విధంగా ప్రాధాన్యత కలిగినటువంటి కేసులలో సంబంధిత అధికారులు స్వయంగా కోర్టుకు హాజరై కేసు వివరాలను తెలియజేసి ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయస్థానాల్లో ముద్దాయిలకు శిక్ష పడటం వల్ల నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి రావాలన్నారు. ఉద్యోగ నిర్వహణలో అధికారులు అలసత్వం ప్రదర్శించరాదని, దర్యాప్తులను వెంటనే పూర్తి చేసే విధంగా సిఐలు, డిఎస్పీలు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే మాదక ద్రవ్యాలు



వలన కలిగే అనర్థాలను గురించి కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు వివరించాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం గాని, విక్రయాలు సమాచారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 14500 ను గురించి విస్తృత స్థాయిలో అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం 14500కు అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి.భాస్కర రావు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్ర రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఎస్ఐ సాదిక్, తదితరులు పాల్గోన్నారు.